






నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
అనంతపురం
శ్రీ సత్యసాయి
గురువారం, 11 డిసెంబర్ 2025
పేజీలు 16




## పట్టణాభివృద్ధికి రూ.23 కోట్ల మంజూరుకు
# మంత్రి హామీ
### -- రాష్ట్ర పురపాలక శాఖ మంత్రిని కలిసిన ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** రాయదుర్గం పట్టణంలో మురికినీటి కాలువల ఏర్పాటుకు రూ.23 కోట్ల మంజూరుకు మున్సిపల్ శాఖ మంత్రి హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ప్రకటించారు. అమరావతిలోని సి ఆర్ డి ఏ కార్యాలయంలో బుధవారం సాయంత్రం ఆయన మంత్రిని కలిసి రాయదుర్గం పట్టణ అభివృద్ధికి నిర్దేశించిన ప్రణాళిక గురించి చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో ఇచ్చిన హామీ విషయాన్ని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. 2024 నవంబర్ 30వ తేదీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేమకల్లు గ్రామంలో సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి వచ్చిన సందర్భంగా ముఖ్యమంత్రి దృష్టికి వివిధ అంశాలను ఎమ్మెల్యే తీసుకెళ్లారు. అందులో భాగంగా రాయదుర్గం పట్టణాభివృద్ధికి రూ.50 కోట్లు మంజూరు చేయాలని కోరగా ఆర్థిక ఇబ్బందుల నేపథ్యంలో ఒకే ఏడాది కాకుండా దశల వారీగా కొంత మొత్తం చొప్పున మంజూరు చేయడానికి ముఖ్యమంత్రి సానుకూలత వ్యక్తపరిచినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి హామీ మేరకు సంబంధిత ఇంజనీర్లు మురికి కాలవల ఏర్పాటుకు రూ.53కోట్లతో సిద్ధం చేసిన ప్రతిపాదనల అంశాన్ని మంత్రి నారాయణను బుధవారం సాయంత్రం కలిసి ఎమ్మెల్యే ప్రస్తావించి , ముఖ్యమంత్రి హామీ మేరకు నిధులు మంజూరు చేయాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ రూ.23 కోట్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే ఓ ప్రకటనలో వివరించారు.



# వావ్!
### టార్గెట్ "మున్సిపల్ ఎలక్షన్ ఫండ్"!?
### ఒకటి రెండు పడగొట్టు.. అందరినీ లైన్ లో పెట్టు
### స్వామి హయాంలో మూర్తి ప్లాన్ అమలు

అక్రమ కట్టడాల తొలగింపులో నగరపాలక ద్వంద వైఖరి

# వాట్ ఎ ప్లానింగ్..

**అనంతపురం, డిసెంబర్ 10 మేజర్ న్యూస్:** అనంతపురం నగరపాలక సంస్థలో వావ్ వాటే ప్లానింగ్. ఒకటి రెండు పడగొట్టు తక్కిన వాటన్నింటినీ లైన్లో పెట్టు. మన టార్గెట్ మున్సిపల్ ఎలక్షన్ ఫండ్. గతంలో ఇలాగే మూర్తి ఒకటి రెండు పడగొట్టి దాదాపు 50 మంది భవన యాజమానులను తన లైన్లో పెట్టుకున్నాడు అన్న విమర్శలు మరువక ముందే ఇప్పటి స్వామి కూడా కొందరు పాలకుల కోసం ప్లానింగ్ లో అదే వ్యూహాన్ని అమలు చేస్తున్నాడని తెలిసింది. ఆ ప్రణాళికలో భాగంగానే ఓ వారం వ్యవధిలోనే దిగ్విజయంగా పలు బిల్డింగ్ యాజమానులతో స"ఫలాలు పొందారని సమాచారం.

4లో

మరో రెండు నెలల్లో రూ,10కోట్ల వసూళ్లకు ప్రణాళికలు?

వారం వ్యవధిలోనే దిగ్విజయంగా పలు బిల్డింగ్ యాజమానులతో స"ఫలాలు

## జిల్లాలో
# స్క్రబ్ టైఫస్ భయం



### నమోదైన రెండు కేసులు అప్రమత్తంగా ఉండాలని వైద్యుల సూచన
### ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామని స్పష్టం చేసిన వైద్యులు
### ప్రతిరోజు నివేదికలను ప్రభుత్వానికి పంపుతున్నట్లు వెల్లడి

**అనంతపురం మేజర్ న్యూస్:** డిసెంబర్ 10జిల్లాలో స్క్రబ్ టైఫస్ కేసులు నమోదు కావడంతో జిల్లాలో ప్రస్తుతం భయాందోళన పరిస్థితి నెలకొంది. ప్రధానంగా జిల్లా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రస్తుతం రెండు కేసులు నమోదయ్యాయి. దీంతో పరిస్థితి అత్యంత విషమంగా ఉందని పెద్ద ఎత్తున ప్రజలలో భయం మొదలైంది. అయితే రాష్ట్ర ప్రభుత్వం దీనిని ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రజలలో ఉన్న భయాందోళనలను తొలగించే చర్యలను చేపట్టింది. ఇప్పటికే జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సరోజన ఆసుపత్రిలో ప్రత్యేకమైన విభాగాన్ని ఏర్పాటు చేశారు. అత్యంత అప్రమత్తంగా సంబంధిత వైద్యులకు సూచనలు చేసే ఎప్పటికప్పుడు వారికి సూచనలను అందిస్తున్నారు. ప్రస్తుతం గైనిక్ మరియు పీడియాట్రిక్ కు సంబంధించిన కేసులు నమోదైన నేపథ్యంలో మెడిసిన్ విభాగానికి సంబంధించిన



03

డాక్టర్ భీమసేన ఆచారి, డాక్టర్ శంషాద్ బేగం డాక్టర్ ప్రవీణ్ దీన్ కుమార్ ల నేతృత్వంలో ప్రత్యేక విభాగం కొనసాగుతోంది. స్క్రబ్ టైఫాస్ కు సంబంధించి చిన్న పురుగు లాంటి ఆకారం కలిగిన పురుగు కాటు వేయడం ద్వారా ఈ వ్యాధి సోకుతుందని తెలిపారు. పొదలలో ఉన్న నల్లి రకం పురుగు కరవడం వల్ల ఈ వ్యాధి సోకుతుందని తెలిపారు. లక్షణాలు ఇవే.........జిల్లాలో స్క్రబ్ టైఫస్ కేసులు నమోదైన నేపథ్యంలో భయాందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు సూచిస్తున్నారు. వీటికి సంబంధించి ప్రధానంగా దగ్గు, జ్వరం తోపాటు శరీరంలో నొప్పులు మలైజ్ లక్షణాలు ఉంటాయని తెలిపారు. దీంతో పై లక్షణాలు ఉన్న వారు నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి

### రైతులను ముంచిన
# పప్పుశనగల వ్యాపారి
### రూ.2 కోట్ల 68 లక్షలు రైతులకు కుచ్చుటోపి పరారీలో ఉన్న వ్యాపారి అరెస్ట్

03




# జాతిపిత మహాత్మా గాంధీ స్ఫూర్తిని కొనసాగిద్దాం

**మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి**



ఉరవకొండ, మేజర్ న్యూస్: జాతిపిత మహాత్మా గాంధీ ఆశ స్ఫూర్తిని, మహనీయుడు అనుసరించిన సత్యం, అహింసా విధానాలను మనందరం కొనసాగిద్దామని ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని షేక్షాన్సిపల్లి గ్రామంలో బుధవారం ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. గ్రామ సర్పంచ్ బోయ పల్లి లింగన్న తన సొంత నిధులు వెచ్చించి గ్రామంలో మహాత్మా గాంధీ విగ్రహాన్ని ప్రతిష్టించడం గొప్ప విషయం అని ఆయనను అభినందించారు. అంతకుముందు ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డిని గ్రామస్తులు మేళ తాళాలు డప్పు వాయిద్యాలతో స్వాగతం పలికారు. గ్రామ పెద్దలు, విద్యార్థులు సమక్షంలో ఎమ్మెల్సీ గ్రామ సర్పంచ్ పల్లి లింగన్నతో కలిసి మహత్ముని విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహనీయులు, భారతరత్న జాతిపిత మహాత్మ గాంధీ విగ్రహావిష్కరణ నా చేతులు మీదుగా జరగడం తన పూర్వజన్మ సుకృతమని, ఇలాంటి మహానుభావుని విగ్రహావిష్కరణకు అవకాశం కల్పించిన గ్రామ పెద్దలు, ప్రజలకు, సర్పంచు లింగన్నకు అన్నివేళలా రుణపడి ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ ఎంపీపీ వెలిగొండ నరసింహులు, ఎం. అశోక్ కుమార్, స్థానిక ఎంపీటీసీ రామలింగ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ రమణ యాదవ్, రేణుమాకులపల్లి, లత్తవరం, జరుట్ల రాంపురం సర్పంచులు బోయ రామాంజనేయులు, వంశీకృష్ణ, తిరుపాల్ యాదవ్, మాజీ ఎంపీపీలు రామచంద్ర, తిప్పయ్య, ఎంపీటీసీ వెంకటేశులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరమెట్ల తిప్పారెడ్డి, మాజీ ఎంపీటీసీ విజయ్ కుమార్, ముష్టూరు ఎర్రి స్వామి, కోనాపురం హనుమంత, ఆకుకూర నాగరాజు, సత్యప్ప, ఎం బసవరాజ్, వెలిగొండ భూషప్ప, ఉండబండ భాస్కర్, సిలార్ మక్బూల్, రామచంద్రనాయక్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## విలేజ్ హెల్త్ క్లినిక్

# భవన నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్**



వజ్రకరూర్, మేజర్ న్యూస్: విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణ పనులను వేగవంతంగా, త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ అధికారులను ఆదేశించారు. బుధవారం మండలంలోని రాగులపాడు, కొనకొండ్ల గ్రామాల విలేజ్ హెల్త్ క్లినిక్ లను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణ పనులు పూర్తయ్యే దశలో ఉన్నాయని, నిర్మాణ పనులను 15 నుంచి 20 రోజుల్లోపు పూర్తి చేసి సంబంధిత శాఖ అధికారులకు అప్పగించాలన్నారు. రాగులపాడు విలేజ్ హెల్త్ క్లినిక్ భవనం పూర్తయ్య దశలో ఉందని, కొనకొండ్ల విలేజ్ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణం 20 రోజుల్లో పూర్తి చేస్తామని అధికారులు జిల్లా కలెక్టర్ కు తెలిపారు. విలేజ్ హెల్త్ క్లినిక్ భవనాలకు అవసరమైన గ్రాండ్ మంజూరు ఉందని, బిల్లుల చెల్లింపులో ఎలాంటి ఇబ్బందులు లేవని కలెక్టర్ ఓ ఆనంద్ గుర్తు చేశారు. భవన నిర్మాణాలను పూర్తిచేసి సంబంధిత బిల్లులు అప్లోడ్ చేయాలని, సకాలంలో బిల్లుల చెల్లింపులు జరుగుతాయని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ ఆర్డీవో ఎస్.బి, డి ఎల్ డి ఓ విజయలక్ష్మి, తాసిల్దార్ నరేష్ కుమార్, ఎంపీడీవో శివాజీ రెడ్డి,పంచాయతీరాజ్ డి ఈ మొహమ్మద్ రసూల్, ఏఈ మణి భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ కిట్లు అందజేత

**రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు కూతురు ఔదార్యం**



బొమ్మనహాల్, మేజర్ న్యూస్ : రాయదుర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉద్దేహాల్ నందు నిర్వహించిన మెగా పిటిఎం 3.0 కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని సామాజిక ఆర్థిక, రాజకీయ, ఎదుగుదలకు విద్య ఎంతో అవసరమని అతి సామాన్య స్థాయి నుంచి అత్యున్నత స్థాయికి చేర్చగల శక్తి ఒక విద్యకు మాత్రమే ఉందని పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులు అభ్యర్థన మేరకు పిల్లలు ఆడుకోవడం కోసం పాఠశాలకు క్రికెట్ కిట్లు ఇస్తానని మాట ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం బుధవారం అనంతపురం పట్టణంలోని వారి నివాసములో ఎమ్మెల్యే కూతురు గౌతమి చేతులు మీదుగా 32వేలు విలువగల క్రికెట్టు కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆదిశేషయ్య గణిత శాస్త్ర ఉపాధ్యాయులు సుధీర్ కుమార్ ఏపీ పి ఈ టి, పిఇ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు అక్కులప్ప పాల్గొనడం జరిగింది. ఇచ్చిన మాట నిలుపుకున్న శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు కి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు యు వీరన్న, వి మల్లికార్జున కృతజ్ఞతలు తెలియజేశారు.

## టిడిపిలోకి ఇండిపెండెంట్

# కౌన్సిలర్ గౌతమి సోమశేఖర్

**దుర్గం అభివృద్ధి కొరకు టిడిపిలో చేరాం - గౌతమి సోమశేఖర్**



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : పట్టణంలోని 15 వార్డు కౌన్సిలర్ గౌతమి సోమశేఖర్, బుధవారం ఎమ్మెల్యే సురేంద్రబాబు సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా గౌతమి సోమశేఖర్ మాట్లాడుతూ పట్టణం అభివృద్ధి కొరకు తెలుగుదేశం పార్టీలోకి చేరామని, ఎమ్మెల్యే సురేంద్రబాబుకి ఆకర్షణతులై పట్టణం అభివృద్ధి చెందాలని, తెలుగుదేశం పార్టీలో చేరామని స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, కళ్యాణదుర్గం పట్టణం అభివృద్ధిని చూసి ప్రజలు నా వెంట నడుస్తున్నారని ధీమా వ్యక్తం చేశారు. కులాలకు రాజకీయాలకు అతీతంగా పదవులను కాపాడుకోవడానికి నేను పనిచేయడం లేదన్నారు. గత రెండు రోజుల నుండి మా కౌన్సిలర్లను సైతం కులం పేరుతో రాజకీయ లబ్ధి కోసం వాడుకోవాలని చూస్తున్నారని, మా పార్టీ నాయకులను వైసీపీ మండల పార్టీ కన్వీనర్లు బెదిరింపులు చేస్తుండడం సోషల్ మీడియాలో చూసామన్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం ఎక్కడైనా ఉందా అంటూ ఎమ్మెల్యే మండిపడ్డారు. అభివృద్ధి చేయడం చూసి ఓర్వలేక, వైసీపీ వారు ఉనికిని చాటుకోవడానికి, నాపై నిందలు వేయడం మానుకోవాలన్నారు. కళ్యాణదుర్గం అభివృద్ధి చేస్తుండడం చూసి ప్రతి ఒక్కరూ నా వెంట నడుస్తున్నారని, నియోజకవర్గంలో ఏ ఒక్కరు కూడా నాపై దుష్ప్రచారం చేస్తే ప్రజలు సహించరని, ఇప్పటికైనా వైసీపీ నాయకులు మానుకోవాలని ఎమ్మెల్యే సురేంద్రబాబు హెచ్చరించారు.

## వ్యవసాయ పథకాలపై

# రైతులకు అవగాహన

**డొనేకల్లు, కడదర బెంచి గ్రామాల్లో పొలం పిలుస్తోంది**




విడపనకల్లు, మేజర్ న్యూస్ : మండలంలోని దోనేకల్లు, కడగర బెంచి గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి హెచ్ పెన్నయ్య పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏవో హెచ్. పెన్నయ్య రైతులకు పీఎం కిసాన్ అన్నదాత సుఖీభవ, 50 శాతం సబ్సిడీతో వ్యవసాయ యాంత్రీకరణ పరికరాలపై అవగాహన కల్పించారు. 90 శాతం సబ్సిడీతో డ్రిప్పు, 50 శాతం సబ్సిడీతో స్ప్రింక్లర్ ను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. డ్రిప్పు 90 శాతం సబ్సిడీతో ఎస్సీ, ఎస్టి అయితే 100 శాతం సబ్సిడీతో పంపిణీ చేస్తున్నారని, అవసరమైన రైతులు స్థానిక రైతు సేవా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. ఏవో రైతులు సాగుచేసిన కంది పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పంట ప్రస్తుతం కోత దశలో ఉన్నట్లు, పంటకు ఎలాంటి మందులు పిచికారి అవసరం లేదని సూచించారు. పప్పు శనగలో ఎండు తెగులు ఉన్నట్లయితే టెబుకొనజోల్ 30 ఎంఎల్ 100 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేస్తే మేలన్నారు .ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సోమశేఖర్, రైతులు పాల్గొన్నారు

# వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎంపీ



శెట్టూరు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బొమ్మ పల్లి గ్రామంలో వైసీపీ సీనియర్ నాయకులు గంగాధర్ కుమారుడు వివాహ వేడుకల్లో మాజీ ఎంపీ తలారి రంగయ్య పాల్గొన్నారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించి సుఖసంతోషాలతో ఉండాలని ఆయన భగవంతుని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ నారాయణ, లీగల్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమంతరెడ్డి, మండల కన్వీనర్ ఎమ్మెస్ హనుమంతరాయుడు, వైసీపీ సీనియర్ నాయకులు ఖాసీం, దొడ్డ తిప్పేస్వామి, మల్లి, పాండు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీటీపీ పనుల కోసం

# యంత్రాలను తీసుకొచ్చిన ఎమ్మెల్యే

**బిటిపి ప్రాజెక్టు వైస్ చైర్మన్ సుభాన్**

**కన్వీనర్ పాల బండ్ల శ్రీరాములు బీటీపీ ప్రాజెక్టు వైస్ చైర్మన్**

బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బుడిమేపల్లి గ్రామంలో కాలువ విస్తీర్ణం జంగిల్ సీట్ క్లియర్ చేపిస్తున్న అమిలినేని సురేంద్రబాబుకి బుడిమేపల్లి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిటిపి ప్రాజెక్ట్ వైస్ చైర్మన్ సుభాన్, బీటీపీ కుడి కాలువ ఉపాధ్యక్షుడు యు తిప్పేస్వామి, వార్డ్ మెంబర్ గాజుల ఆంజనేయులు, యువ నాయకుడు మారుతి, నాయకులు నాగరాజు, సన్న ఆంజనేయులు, తదితర టిడిపి నాయకులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.



# ఏ.సీ.బీ పేరు చెప్పి దందా!!!

**అధికారిని బెదిరించిన వ్యక్తిపై కేసు!!**

**అనంతపురం 2 టౌన్ సీఐ,**

**శ్రీకాంత్ కేసు నమోదు విచారణ!!**



అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.అనంతపురం పట్టణంలో ఏ.సీ.బీ పేరును ముసుగుగా ఉపయోగించి దందా నడిపిన వ్యక్తి పై 2 టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకుని "నీకోసం ఏసీబీ విచారణలో ఉంది%# తప్పించుకోవాలంటే డబ్బులు ఇవ్వాలి" అంటూ బెదిరించిన ఘటన భారీ చర్చనీయాంశంగా మారింది.
అనంతపురం టౌన్ ఆదిమూర్తి నగర్‌లోని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ ఏడిఏ, ఆఫీస్‌లో పనిచేస్తున్న %ాజాూ% మెహబూబ్ అల్తాఫ్ అలీఖాన్ కు గత నాలుగు రోజులుగా ఓ వ్యక్తి మార్మోగే బెదిరింపులు ఇచ్చినట్లు సమాచారం.

**ఏసీబీ,ఇన్స్పెక్టర్ అని చెబుతూ బెదిరింపులు**

గార్లదిన్నె మండలం, కోటంక గ్రామానికి చెందిన గాండ్ల సురేష్ అనే వ్యక్తి ఫోన్ చేసి"నేను ఏసీబీ, ఇన్స్పెక్టర్ సురేష్ మాట్లాడుతున్నాను%#% కళ్యాణదుర్గం రోడ్ మీద నిత్యావసర వస్తువులతో వెళ్లిన మూడు ఆటోలను సరిగా చెక్ చేయలేదు. లంచం తీసుకుని వదిలేశావు. నీ మీద ఏసీబీ, నిఘా పెట్టింది. పట్టుబడకుండా ఉండాలంటే నాకు డబ్బు ఇవ్వాలి. లేదంటే వెంటనే అధికారులకు చెబుతాను" అని నిరంతరం ఒత్తిడి తెచ్చాడని ఏడిఏ, ఫిర్యాదు చేశారు.కేవలం ఫోన్ బెదిరింపులతో ఆగకుండా ఈరోజు ఉదయం ఆఫీస్ దగ్గరకు వచ్చి కూడా అదే తరహా మాటలతో బెదిరించాడని ఏడిఏ, అల్తాఫ్ అలీఖాన్ పోలీసులకు వివరించారు.

**పోలీసుల వేగవంతమైన స్పందన!!**

ఫిర్యాదు అందుకున్న అనంతపురం 2 టౌన్ పోలీస్ స్టేషన్ అధికారులు వెంటనే కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రభుత్వ ఉద్యోగుల పేరుతో, ఏసిబి, ముసుగులో డబ్బులు వసూలు చేయడానికి ప్రయత్నించే ప్రయత్నాలను పోలీసులు తీవ్రంగా పరిగణిస్తున్నట్లు తెలిపారు.
"బెదిరింపులు చేస్తే ఏ ఒక్కరినీ విడిచిపెట్టం" ఇన్స్పెక్టర్ హెచ్చరిక
ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు కఠిన చర్యలు తప్పవని అనంతపురం 2 టౌన్ ఇన్స్పెక్టర్ స్పష్టం చేశారు.
ఏ.సీ.బీ పేరు చెప్పి దందాలు సాగించే వారిపై కేసులు కఠినంగా నమోదు చేసుకుంటూ, అనుమానాస్పద ఫోన్ కాల్స్ వస్తే వెంటనే పోలీసులను సమాచారమివ్వాలని అధికారులు ప్రజలకు సూచిస్తున్నారు.

# నీలాగా మేము తప్పుడు బిల్లులు చేసుకోలేం..

## మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి



**పుట్టపర్తి. మేజర్ న్యూస్: –** అక్రమంగా, తప్పుడు మార్గంలో నీలాగా మేము బిల్లు చేసుకోలేమని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పుట్టపర్తి వైకాపా సమన్వయకర్త దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పై ధ్వజమెత్తారు. బుధవారం సాయంత్రం ఆయన తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ శ్రీ సత్య సాయిబాబా శతజయంతి వేడుకల సందర్భంగా తాత్కాలికంగా ఏర్పాటు చేసిన మరుగుదొడ్లకు సంబంధించి నవంబర్ 17వ తేదీ టెండర్లు పిలిచామని, జాయింట్ కలెక్టర్ సూచన మేరకు టెండర్లను పిలవడం జరిగిందన్నారు. విషయ పరిజ్ఞానం లేకుండా, ఎటువంటి వివరాలు తెలుసుకోకుండా మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబులపతిని బిల్లుల కోసం బెదిరిస్తున్నామని ఆరోపించడం సరైనది కాదన్నారు. నీవు చేసిన ఆరోపణలపై విజిలెన్స్ విచారణ జరిపించడానికి సిద్ధంగా ఉన్నానని, నీ వద్ద ఉన్న ఆధారాలను పంపించాలని శ్రీధర్ రెడ్డికి మాజీ మంత్రి సవాల్ చేశారు. వచ్చే ఎన్నికల అనంతరం మీరు అధికారంలోకి వచ్చేది జరగదని, పుట్టపర్తి లో ఏదైనా అభివృద్ధి చేయాలంటే తాము మాత్రమే చేస్తామన్నారు. పుట్టపర్తి అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబులపతిని కోరామని, మా సమన్వయకర్త శ్రీధర్ రెడ్డి సహకరించవద్దని బెదిరిస్తున్నాడని మీ చైర్మెన్ మాకు చెప్పాడన్నారు. పుట్టపర్తి లోని కలెక్టర్ కార్యాలయం తో పాటు మున్సిపల్, ఆర్టీసీ డిపో, విద్యుత్ కార్యాలయం తో పాటు హాస్టల్స్ ఇరిగేషన్ భూములలో నిర్మితమయ్యాయని, నీటి ప్రవాహానికి ఇబ్బంది లేకుండా నిర్మాణాలు చేసుకోవచ్చునన్న విషయం నీకు తెలియదా అని ప్రశ్నించారు. సిఎస్ఆర్ నిధులతో చిత్రావతి నది ఒడ్డున పార్కు నిర్మాణం జరిగిందని, వాటికి ఎలా బిల్లులు పెడతారని ప్రశ్నించారు. పుట్టపర్తి అభివృద్ధిని అడ్డుకుంటున్న నిన్ను ఇక్కడి ప్రజలు క్షమించరన్నారు. పుట్టపర్తి, కొత్తచెరువు, బుక్కపట్నం మండలాలను కలుపుతూ ఈ ప్రాంతాన్ని టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. పుట్టపర్తి పట్టణంలోని సత్యమ్మ దేవాలయం నుంచి గణేష్ కూడలి వరకు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఎటువంటి ఆందోళనలు, ర్యాలీలు, ధర్నాలు చేయకుండా నిర్ణయం తీసుకోవడం జరిగిందని అన్ని పార్టీలు సహకరించాలని కోరారు.

# జిల్లాలో స్క్రబ్ టైఫస్ భయం

▸▸ మొదటి పేజీ తరువాయి



వస్తే వారికి ఉచితంగా టెస్టులను చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రతిరోజు మైక్రోబయాలజీ విభాగానికి సంబంధించిన ప్రత్యేక బృందం టెస్టులను నిర్వహించి ప్రతిరోజు ఉదయం 9 గంటల సమయానికి రాష్ట్ర డి ఎం ఈ కి నివేదికను పంపిస్తున్నారు. మంగళవారం మొత్తం 7 మందికి టెస్టులు నిర్వహించగా వారిలో ఇద్దరికీ పాజిటివ్గా ఫలితం దక్కిందన్నారు. జాగ్రత్తలను పాటించాలి. వ్యాధి సోకినవారు వ్యాధి బారీనా పడకుండా పూర్తి అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ఇందులో భాగంగా పొలాల్లో పనిచేసేవారు ఇన్ఫెక్షన్ కు గురై అయ్యే ప్రమాదం ఉందన్నారు. రాత్రి సమయాలలో పొలాలకు వెళ్లేవారు తగిన జాగ్రత్తలను తప్పక పాటించాలన్నారు. ప్రధానంగా డిక్ అనే వ్యాధి వల్ల రక్తం గడ్డ కట్టక పోవడం ద్వారా అనేక ఇబ్బందులు ఎదురవుతాయి అన్నారు. దీంతో పూర్తి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ వ్యాధికి సంబంధించి ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురైన ఊపిరితిత్తులలో ఇన్ఫెక్షన్ ఉన్న, లివర్ లో ఇబ్బందులు తలెత్తిన నేపథ్యంలో వ్యాధిలో ప్రధాన లక్షణాలుగా చెప్పవచ్చున్నారు. అదేవిధంగా మూత్రపిండాలలో కూడా ఇబ్బంది కలుగుతుందన్నారు. సరైన వైద్య సేవలు అందించుకోకపోతే మృత్యువాత పడే ప్రమాదం ఉందని పూర్తి అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. వ్యాధి సోకిన తరువాత అవయవాల క్షీణత పెద్ద సంఖ్యలో ఉంటుందని ఈ నేపథ్యంలో పూర్తి అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. చికిత్సలు……వ్యాధి సోకిన వారి కి ప్రత్యేకంగా వార్డును ఏర్పాటు చేసి యాంటీబయోటిక్స్ కు సంబంధించిన ట్రీట్మెంట్ను అందిస్తున్నారు. వ్యాధి సోకిన వారిని అత్యంత జాగ్రత్తగా చూసుకుంటూ వారి శరీర భాగాలలో వస్తున్న మార్పులను ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నట్లు వైద్యులు వెల్లడించారు. ప్రతిరోజు వారిని చికిత్సలు చేసి వారి శరీర ఉష్ణోగ్రతల వివరాలను నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ వ్యాధి సోకిన వారికి ఎలీజా కన్ఫర్మేషన్ టెస్ట్ ద్వారా వారిని పరీక్షిస్తున్నట్లు వెల్లడించారు. ప్రత్యేక వార్డును ఏర్పాటు చేసాం….డాక్టర్ కే ఎల్ సుబ్రహ్మణ్యం ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అనంతపురంనగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ప్రత్యేకమైన వార్డును ఏర్పాటు చేసాం. ప్రతిరోజు 30 వరకు టెస్టులను నిర్వహిస్తున్నాము. ఎప్పటికప్పుడు నివేదికలను రాష్ట్రస్థాయి అధికారులకు తెలియజేస్తున్నాము. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోకుండా చర్యలు చేపడుతున్నాం. రోగులను ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహించి వారి పూర్తి హెల్త్ బులిటిన్ ను ఉన్నతాధికారులకు నివేదిస్తున్నాం. ప్రస్తుతం రెండు విభాగాలకు సంబంధించిన కేసులు నమోదవడంతో సంబంధిత ప్రత్యేక విభాగ వైద్యులను వార్డుకు కేటాయించి వారి ద్వారా ప్రత్యేకమైన వైద్యాన్ని అందిస్తున్నాం. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచనలను చేస్తున్నం. వ్యాధి లక్షణాలు కనబడితే ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సంప్రదించాలి. మరింత సమాచారం కోసం సంబంధిత అధికారుల వద్ద తెలుసుకోవాలని సూచనలు చేస్తున్నాం.

## ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు ఆటో డ్రైవర్లు క్రమశిక్షణగా వ్యవహరించాలి..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:–** శ్రీ సత్య సాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను తగ్గించేందుకు పట్టణ పరిధిలోని ఆటో డ్రైవర్లు క్రమశిక్షణగా వ్యవహరించాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు సూచించారు. బుధవారం పట్టణంలోని సాయి ఆరామం లో ఎమ్మెల్యే పల్లె సింధూర అధ్యక్షతన ఆటో డ్రైవర్లతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర మాట్లాడుతూ ఆధ్యాత్మిక కేంద్రంగా పేరుగాంచిన పుట్టపర్తికి దేశ విదేశాలతో పాటు పలు రాష్ట్రాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో వస్తున్నారని, పుట్టపర్తి కి వచ్చే ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలిగించకుండా వ్యవహరించాలని సూచించారు. సుదూర ప్రాంతాల నుంచి వస్తున్న భక్తుల వద్ద మర్యాదగా ప్రవర్తిస్తూ, పరిమితికి మించి డబ్బులు వసూలు చేయరాదని సూచించారు. పట్టణ పరిధిలో ద్విచక్ర వాహనాలతో పాటు కార్లు, పాదాచారులకు ఇబ్బంది కలిగించకుండా ఆటో డ్రైవర్ల వ్యవహరించాలని, ట్రాఫిక్ సమస్యను నివారించే క్రమంలో భాగంగా పోలీస్ అధికారులకు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణతోపాటు డీఎస్పీ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసినడి ఎం అండ్ హెచ్ ఓ : ఫైరోజ్ బేగం



**గుడిబండ మేజర్ న్యూస్ :** గుడిబండ మండలం ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ నిర్వహించిన ఫైరోజ్ బేగం ప్రభుత్వా ఆసుపత్రి స్టాప్ తో రోగులకు చికిత్స వ్యవస్థ,రోగులకు మందులను,రికార్డును, ఫైరోజ్ బేగం తనిఖీ చేశారు.

## మండల కేంద్రంలో ఆర్డిఓ వసంత బాబు పర్యటన



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** జాతీయ రహదారి కి మండల పోలీస్ స్టేషన్ వెళ్లిన నేపథ్యంలో హీరేహాళ్ మండల కేంద్రంలోని బుధవారం ఆర్డీవో వసంత బాబు పోలీస్ స్టేషన్ను చూసి ఎంత మేరా స్టేషన్ జాతీయ రహదారికి వెళు తుందని విషయంపై తాసిల్దార్ శ్రీనివాసులు తో కలసి పోలీసులను అడిగి తెలుసుకున్నారు.. ఈ మేరకు పోలీస్ స్టేషను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.. కార్యక్రమంలో ఆర్ఐ కృష్ణవంశీ, వీఆర్వో వినయ్ కుమార్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ధనుంజయ, కే. శ్రీనివాసులు , వై.గంగన్న, పోలీసులు కృష్ణారెడ్డి, రంగారెడ్డి, మల్లికార్జున, రమేష్, తదితరులు పాల్గొన్నారు..

## 6 మంది పేకాట రాయుళ్లు అరెస్ట్

**36,020 నగదు, పది ద్విచక్ర వాహనాలు**
**11 సెల్ ఫోన్లు స్వాధీనం... ఎస్సైలు**



**బ్రహ్మసముద్రం మేజర్ న్యూస్:** జిల్లా ఎస్పీ జగదీష్ డిఎస్పి రవిబాబు, రూరల్ సీఐ నీలకంటేశ్వర ఆదేశాల మేరకు పేకాటరాయులపై ఎస్సైలు, నరేంద్ర కుమార్, లోకేష్, పి ఎస్ ఐ, చైతన్య స్వరూపిణి బుధవారం మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ముప్పలకుంట ఫారెస్ట్ నందు, ఆరు మంది పేకాట రాయలు అరెస్ట్ చేసి, వారి వద్ద నుండి 36 వేల ఇరవై రూపాయలు, 10 ద్విచక్ర వాహనాలు, 11 సెల్ఫోన్లను స్వాధీనం ఎస్ఐలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండలంలోని అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలతో పాటు చట్టపరమైన శిక్షలకు అర్హులవుతారని వారు హెచ్చరించారు. మండలంలో మట్కా, పేకాట, మద్యం తదితర అసాంఘిక వ్యవహారాలకు ఎవరైనా పాల్పడితే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు సమాచారం అందించిన వ్యక్తులను గోప్యంగా ఉంచుకుంటామని ఎస్సైలు తెలిపారు.

## రైతులను ముంచిన పప్పుశనగల వ్యాపారి




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప గ్రామానికి చెందిన విక్రమ్ గత కొన్ని సంవత్సరాలుగా పప్పు శనగలు, ధనియాలు వ్యాపారం చేసేవాడు. కొంతమంది రైతులు నమ్మి పప్పు శనగలు, ధనియాలు వ్యాపారికి అనామతు లో పప్పు సెనగలను పట్టించినారు. అయితే గత మూడు సంవత్సరాలుగా రైతులు అమ్మిన పప్పు సెనగ, ధనియాలు దాదాపు రెండు కోట్ల 68 లక్షలు రైతులకు చెల్లించకుండా పరారయ్యాడు. 2025 సంవత్సరం మార్చి నెలలో శనగల వ్యాపారి విక్రయంపై బెలుగుప్ప పోలీస్ స్టేషన్లో రైతులు ఫిర్యాదు చేశారనీ, రైతులు ఫిర్యాదు మేరకు అనంతపురం ఎస్పీ, గుంతకల్ డిఎస్పి పర్యవేక్షణలో ఎస్ఐ శివ సిబ్బందితో గాలింపు చేపట్టగా గుండ్లపల్లి క్రాసు దగ్గర శనగల వ్యాపారి విక్రమ్ ను గురువారం అరెస్ట్ చేసి రిమాండ్ తరలించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ శివ పోలీసులు మహమ్మద్ భాష, నాగభూషణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

**I, VANAM SRAVANI (Old Name) W/o Gudditi Madhu Mohan,** 6/9-1, Kesava Nagar, Dharmavaram- 515671, Sri Sathya Sai (Dist), Andhra Pradesh, I want to change my name **VANAM SRAVANI (Old Name) to Gudditi Sravani (New Name)** Henceforth, I will be known as **GUDDITI SRAVANI**

**CHANGE OF NAME**

**I..ARRE RAMESH BABU (OLD NAME), S/O A.SANJEEVA RAYUDU.** DO-NO-11-748 UPSTAIRS, Thogata Street Dharmavaram-515671, Sri Sathya Sai (Dist) Andhra Pradesh. CHANGED MY NAME TO AERERAMESH BABU. Henceforth, I will be known as AERE RAMESH BABU

## ఈనెల 12న ఉచిత మెగా వైద్య శిబిరం

**స్వర్గీయ కొత్త శ్రీనివాసులు జ్ఞాపకార్థం ఉచిత వైద్య సేవలు**
**ఉరగాద్రి చౌడేశ్వరి దేవి ఆలయ చైర్మన్ కొత్త శరత్**


స్వర్గీయ చేనేత నాయకులు కొత్త శ్రీనివాసులు

**ఉరవకొండ .** చేనేత నాయకులు స్వర్గీయ కొత్త శ్రీనివాసులు రెండో వర్ధంతిని పురస్కరించుకొని ఆయన జ్ఞాపకార్థం ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తనయుడు ఉరగాద్రి చౌడేశ్వరి ఆలయ చైర్మన్ కొత్త శరత్ తెలిపారు. ఉచిత మెగా వైద్య శిబిరం వివరాలను కొత్త శరత్ బుధవారం విలేకరులకు తెలిపారు. ఈనెల 12న ( డిసెంబర్ ) స్థానిక ఉరగాద్రి చౌడేశ్వరి కళ్యాణ మండపం వేదికగా సమైరా పాలీ క్లినిక్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం పేరుతో వైద్య సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. అనంతపురానికి చెందిన భార్గవి అర్జున్ ప్లాస్టిక్ సర్జరీ, ఇ ఎన్ టి కిమ్స్ ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత వైద్య సేవలు అందించేందుకు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. గుండె నొప్పి, చాతి నొప్పి, గుండె దడ, ఆయాసం, కళ్ళు తిరగడం, గుండెలో మంట కలగడం, ఛాతి బరువుగా ఉండడం, నిద్రలో ఆయాసం వచ్చి లేచి కూర్చోవడం, కాళ్లు వాపు రావడం, చెమటలు పట్టడం లాంటి సమస్యలతో బాధపడేవారు ఉచిత మెగా వైద్య శిబిరానికి హాజరై వైద్య సేవలు పొందాలని ఉరగాద్రి చౌడేశ్వరి దేవి ఆలయ చైర్మన్ కొత్త శరత్ యావన్మందికి పిలుపునిచ్చారు.

## వ్యవసాయ, ఉద్యాన అనుబంధ రంగాల వృద్ధి కోసం ప్రణాళిక రూపొందించండి

**- కలెక్టర్ శ్యాంప్రసాద్**



**పుట్టపర్తి. మేజర్ న్యూస్: -** ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజన (గ్రావీణణఖ్) పరిధిలో జిల్లాలో అమలు చేయాల్సిన దీర్ఘకాలిక లక్ష్యాలు, లబ్ధిదారులకు కలిగే ప్రయోజనాలు, కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ అధ్యక్షతన వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధకం, డిఆర్డిఏ, డిడబ్ల్యూఎంఏ, ఇతర అనుబంధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయా అంశాలలో అమలవుతున్న పథకాలు, లక్ష్యాలు, సాధించిన ప్రగతి, చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళిక అంశాలపై అధికారులతో చర్చించి తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు.ప్రతి నియోజకవర్గంలో భౌగోళిక, పంటపద్ధతులు, నీటి వనరులు, నేల స్వభావం వంటి క్షేత్రస్థాయి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని స్పష్టమైన అవుట్‌కమ్ వ్యూహంతో జిల్లా కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. లక్ష్యాలు స్పష్టంగా, సాధ్యసాధ్యతలపై దృష్టి పెట్టాలని అధికారులను ఆదేశించారు.ఉద్యాన శాఖ పరిధిలో జరుగుతున్న కార్యక్రమాలపై సమీక్షిస్తూ సూక్ష్మసేద్యం పథకం (వీఐఎతీశీ-×తీతీఐస్త్రష్ఇశీఅ) పురోగతిని వేగవంతంగా పూర్తి చేయాలని, పెండింగ్ పనులు వెంటనే ముగించాలన్నారు. డిఆర్డిఏ, డ్వామా లలో జరుగుతున్న కార్యక్రమాల పురోగతిని పరిశీలించి, అవసరమైన సూచనలు చేశారు.

## హిందూపురంలో మానవ హక్కులపై అవగాహన కార్యక్రమం

**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్** హిందూపురం పట్టణంలోని పరిగి బస్టాండ్ లో హిందూపురం న్యాయ సేవా సమితి జాగృతి ఆధ్వర్యంలో బుధవారం ప్రజలకు మానవ హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో సమితి ఛైర్మన్ కంపెల్ల శైలజా ఆదేశాల మేరకు లోక్ అదాలత్ పి ఎల్ వి మార్గదర్శి మాళప్ప,చిరు వ్యాపారులకు ముఖ్య సూచనలు ఇచ్చారు.కంపెల్ల శైలజా మానవ హక్కుల చట్టం మనకు పుట్టుకతో లభించే ప్రాథమిక హక్కులనుజీవించే హక్కు, స్వేచ్ఛ, విద్య, పని వంటి హక్కులను రక్షించడమే దీని ముఖ్య ఉద్దేశం అని వివరించారు. భారతదేశంలో 1993లో మానవ హక్కుల పరిరక్షణ చట్టం ప్రవేశపెట్టబడినట్లు, ఇది జాతీయ, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్‌ల ఏర్పాటుకు చట్టబద్ధమైన ఆధారం అందిస్తుందని చెప్పారు. ఈ అవగాహన సమావేశంలో పి ఎల్ వి మాళప్ప, గణేష్ కుమార్, లోక్ అదాలత్ కార్యాలయ సిబ్బంది, చిరు వ్యాపారస్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం మానవ హక్కుల విషయంపై ప్రజల్లో అవగాహన సృష్టించడం ద్వారా హక్కుల పరిరక్షణకు దోహదపడుతుందన్నారు.




# నేడు ధర్మవరంలో అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహావిష్కరణ

- **ముఖ్యఅతిథిగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, కేంద్ర మంత్రి శ్రీనివాస్ వర్మ**
- **ఏర్పాట్లను పర్యవేక్షించిన బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్**
- **ముఖ్యమంత్రి చేతుల మీదుగా విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ**



**శ్రీసత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలో గురువారం ఉదయం 11 గంటలకు కాలేజీ సర్కిల్ నందు మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్పాయ్ విగ్రహావిష్కరణ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాస వర్మ, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్, రాష్ట్ర మంత్రులు సత్య కుమార్ యాదవ్, సవితమ్మ లు హాజరవుతున్నారు. ఈ సందర్భంగా ధర్మవరంలో ప్రారంభం కానున్న అటల్‌మోడీ సుపరిపాలన యాత్ర ఏర్పాట్లను బుధవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ తో కలసి రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఏర్పాట్లను పరిశీలించారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి రాకను పురస్కరించుకుని సదస్సు ప్రాంగణం, భద్రతా ఏర్పాట్లు, ప్రజల రాకపోకలకు సంబంధించిన విభాగాలు, వేదిక నిర్వహణ, పార్కింగ్, నీటివైద్య సేవలు తదితర అన్ని అంశాలను సమగ్రంగా సమీక్షించిన మంత్రి, ఎటువంటి లోపాలు లేకుండా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సంబంధిత అధికారులకు మరియు సమన్వయ బృందాలకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.అదే రోజు ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పదో తరగతి విద్యార్థులకు సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత సైకిళ్ల పంపిణీకి జరుగుతున్న ఏర్పాట్లు కూడా మంత్రి పరిశీలించారు. అనంతరం మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.... ధర్మవరం పట్టణం గురువారం చారిత్రాత్మక రోజును చూస్తోందని పేర్కొన్నారు. దేశానికి దిశానిర్దేశం చేసిన, విలువల రాజకీయాన్ని నిలబెట్టిన మహానేత అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహాన్ని ప్రజల మధ్య ప్రతిష్ఠించడం గర్వకారణమని తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ యువతలో విద్యా ప్రోత్సాహం పెంచే దిశగా ఒక గొప్ప అడుగు అని పేర్కొన్నారు. ఈ రెండు కార్యక్రమాలను విజయవంతం చేయడానికి అన్ని శాఖలు, బీజేపీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సత్య కుమార్ యాదవ్ సూచించారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ... ధర్మవరం పట్టణంలో జరగనున్న ఈ కార్యక్రమాలు ప్రజల సంక్షేమానికి అంకితమైన కార్యక్రమాలు ప్రజల భాగస్వామ్యం, శ్రద్ధ, సంఘీభావానికి అద్దం పడుతాయని అన్నారు. ధర్మవరంలో అభివృద్ధి శరవేగంగా కొనసాగుతోందని, సత్య కుమార్ యాదవ్ గారి నాయకత్వంలో ప్రాంతంలో ప్రజా అవసరాలకు అనుగుణంగా పలు కార్యక్రమాలు అమలవుతున్నాయని పేర్కొన్నారు.

# వావ్! వాట్ ఎ ప్లానింగ్..



హౌసింగ్ బోర్డ్ నుండి ఆర్టీవో కార్యాలయం రోడ్డులో రెసిడెన్షియల్ అనుమతి తీసుకొని కమర్షియల్ గా ఇలా స్పష్టంగా

మరో రెండు నెలల్లో మున్సిపల్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఓ పాత ప్లానింగ్ అధికారి ద్వారానే రూ, 10కోట్లు వసూళ్లే లక్ష్యంగా అనంతనగరంలో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారని తెలిసింది. అయితే అనంతనగరంలో కుప్పలు తెప్పలుగా అక్రమ కట్టడాలు ఉన్నప్పటికీ ఓ రెండింటిని మాత్రమే అది కూడా షెడ్డు నిర్మాణాలను తొలగించి తక్కిన వాటన్నింటిలోని పలు భవన యాజమానులను ఓ ప్లానింగ్ అధికారి ద్వారానే భయపెట్టినట్లు తెలుస్తోంది. అత్యంత విశ్వసనీయ వర్గాలు అందించిన సమాచారం మేరకు మేజర్ న్యూస్ పరిశీలనలో ఇలా కొన్ని... హౌసింగ్ బోర్డులోని ప్రధాన రోడ్డులో గల ఓ భారీ షెడ్ నిర్మాణాన్ని నగరపాలక నుండి ఎలాంటి అనుమతులు తీసుకోలేదని నిర్దాక్షిణ్యంగా కూల్చివేశారు. అయితే అదే దారిలోనే ఉన్న ఓ భారీ ఆసుపత్రి నిర్మాణం కాలువ, రోడ్డు, ఫుట్పాత్ స్థలాన్ని ఆక్రమించి ముందుకు తాజాగా నిర్మాణాలు సాగుతున్న అధికారులు చూసి చూడనట్లు వదిలేయడంలో ఆంతర్యం ఏమిటో. అదేవిధంగా అదే హౌసింగ్ బోర్డ్ ప్రధాన రోడ్డు నుండి ఆర్టీవో కార్యాలయానికి టర్నింగ్ లో రెసిడెన్షియల్ నిర్మాణాలకు అనుమతులు పొంది అక్కడ అంతా కమర్షియల్ గా జరుగుతున్న చూస్తూ ఉండడం. ఈ రెండే కాదు సూర్య నగర్ రోడ్డు లోని ఓ ప్రముఖ జువెలరీ షాప్ పక్కన ప్రధాన రోడ్డులోకి వచ్చి మరీ రోడ్ ఎన్క్రోచ్ మెంట్, ఫుల్ డివియేషన్ తో నిర్మాణాలు సాగుతున్నాయి, అదేవిధంగా నగరపాలక సంస్థకు అనుకొని సప్తగిరి సర్కిల్లో మాజీ ఎమ్మెల్యే వరదాపురం సూరి బిల్డింగ్ కూ అనుకొని ఫుట్పాత్ స్థలం, కాలువ స్థలం, ప్రధాన జాతీయ రహదారి స్థలం ఆక్రమించి మరీ ముందుకు నిర్మాణాలు సాగుతున్న ఎలాంటి చర్యలు తీసుకోకుండా ప్రోత్సహించడం, ఇలా ఇవే కాదు మారుతి నగర్ మొదటి క్రాస్ లో దాదాపు 15 సెంట్ల లో కాలం చెల్లిన అనుమతులు పట్టుకొని భారీ నిర్మాణం సాగుతున్న అధికారులు అటువైపుకు వెళ్లకపోవడం, అశోక్ నగర్ లో ఓ బ్యాంక్ ఎదురుగా స్వయాన ఒక కార్పొరేటర్ ఇది అనధికారిక షెడ్డు నిర్మాణం అంటూ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన తొలగింపు దిశగా ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై కూడా అనంత ప్రజల నుండి భిన్నవాదాలను వ్యక్తం అవుతున్నాయి. ఇలా అనంతనగరంలోని 50 డివిజన్లో ఎక్కడ చూసినా విచ్చలవిడిగా అనధికారిక కట్టడాలు నిర్మాణం అవుతూనే ఉన్నాయి. మరి ఆ నేతలు ఊహించిన ప్లానింగ్ టార్గెట్ ను ఎలా చేదిస్తారూ, స్వామి హయాంలో మూర్తి గత ప్లాన్ సక్సెస్ అవుతుందా, మరో రెండు నెలల్లో రూ, 10 కోట్ల వ్యక్తి వసూళ్లకు ప్రణాళికలు సఫలం అవుతాయా, పడగొట్టిన వాటిని చూసి భయపడి ఆ నేతల వద్దకు పరుగు పెట్టిన ఆ భవన యాజమాన్యాలు ఎవరు? అన్నది మేజర్ న్యూస్ మరో కథనంలో అందరికీ తెలిసేలా వివరించే ప్రయత్నం చేస్తుంది.



సూర్య నగర్ రోడ్డులో కళ్యాణ్ జువెలరీస్ పక్కనే రోడ్డును ఆక్రమించి నిర్మాణం ఇలా


హౌసింగ్ బోర్డ్ ప్రధాన రహదారిలో నగరపాలక అనుమతులు లేవని పడగొట్టిన భారీ షెడ్డు ఇదే


ఆ పడగొట్టిన షెడ్డు కు పక్కనే రోడ్డును, ఫుట్ పాత్, కాలువ స్థలాన్ని ఆక్రమించి ఓ భవంతి ముందుకు వచ్చిన ఎలాంటి చర్యలు లేవ్

## 19మధ్యాహ్న భోజన పథకం అమలు పరిశీలించిన ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు గంజిమల దేవి

శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్: ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యులు గంజిమల దేవి కొత్తచెరువు మండలంలోని పలు పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అమలు బుధవారం ప్రత్యక్షంగా పరిశీలిం చారు. మొదట గా కొత్తచెరువు మండలం లోని ఎంపీపీ పాఠశాలను సందర్శించారు. అక్కడ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. భోజనం నాణ్యత, రుచి, శు భ్రతను పరిశీలించి "భోజనం చాలా బాగుంది" అని ప్రశంసించారు. మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్న ఏజెన్సీ ప్రతినిధులను సన్మానించారు. పాఠశాల హెడ్ మాస్టర్, సిబ్బంది ఆమెను అభినందించారు.తదుపరి, జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాలను సంద ర్శించి విద్యార్థులతో మట్లాడారు. మెనూ మేరకు భోజనం అందుతుందా? నాణ్యత ఎలా ఉంది? అనే విషయాలపై విద్యార్థుల నుంచి సమాచారాన్ని సేకరించారు. అలాగే కొత్తచెరువు బాలుర



ఉన్నత పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం రుచి, నాణ్యత, పరిమాణం పరిశీలించగా చాలా బాగుంది అని గంజిమల దేవి ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. పిల్లల ఆరోగ్యం, పోషకాహారం మాప్రాధాన్యత, పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యంగా అందించాలనే ప్రభుత్వ సంకల్పా నికి కట్టుదిట్టంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది, భోజన ఏజెన్సీ ప్రతినిధులు మరియు స్థానిక అధికారులు పాల్గొన్నారు.

## ప్రతి కార్యకర్తకు అండగా తెలుగుదేశం పార్టీ.. పరిటాల శ్రీరామ్.

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ ఆశయ సాధనకు క్రమశిక్షణ కలిగిన సైనికుల్లా అన్నివేళలా అండగా నిలుస్తున్న కార్యకర్తలు, వారి కుటుంబాలకు పార్టీ అండగా నిలుస్తుందని,



ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్యకర్తల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడానికి జీవిత బీమా సౌకర్యాన్ని పార్టీ కల్పించడం జరిగిందని ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. మండల పరిధిలోని మలకవేముల క్రాస్కు చెందిన తెలుగుదేశం కార్యకర్త గంగులప్ప రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగిందని, పార్టీ సభ్యత్వం తో పాటు బీమా సౌకర్యం పొందడం జరిగిందని, రోడ్డు ప్రమాదంలో అకాల మృతికి గురైన వారి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడానికి జీవిత భీమా ద్వారా లభించిన ఐదు లక్షల రూపాయలు బుధవారం అనంతపురం పార్టీ కార్యాలయంలో బాధితులకు అంద ఇవ్వడం జరిగిందన్నారు. ఇంటి పెద్దను కోల్పోయి దిక్కుతోచని స్థితిలో ఉన్న తమ పరిస్థితిని గుర్తించి పరిటాల శ్రీరామ్ చొరవతో జీవిత బీమా ద్వారా ఆర్థిక సాయం అందించడం పట్ల కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు మృతుని భార్య రాములమ్మ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, సీనియర్ నాయ కులు చిన్నగాని నరసింహ యాదవ్, మలక వేముల పంచాయతీ తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు పండి మల్లికార్జున తదిత రులు పాల్గొన్నారు.

## నెరవేరిన ఎగువతూపల్లి గ్రామస్తుల కల

### రహదారి భూమి పూజ చేసిన తాసిల్దార్ దేవేంద్ర నాయక్



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎగువతూపల్లి గ్రామానికి బుధవారం తాసిల్దార్ దేవేంద్ర నాయక్ ఎంపీడీవో పార్థసారథి సమక్షంలో భూమి పూజ చేశారు. పూర్వ కుల కాలం నుంచి గ్రామానికి రహదారి లేకపోవడంతో గ్రామస్తులందరూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారిని పలు మార్లు గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేయడంతో ఎమ్మెల్యే చొరవతో గ్రామానికి పట్టా భూముల యజమానులతో మాట్లాడి వారి చర్చించి అధికారులు నేడు భూమి పూజ చేయడం చాలా సంతోషమని గ్రామస్తులు వర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి ముబారక్, సర్పంచ్ చంద్రకళ, టిడిపి కన్వీనర్ చంద్ర శేఖర్ నాయుడు, గ్రామస్తులు శ్రీరాములు నాయుడు, భాస్కర్ రెడ్డి, మల్లిరెడ్డి, బాబు రెడ్డి, రామచంద్రారెడ్డి తదితరులు ఉన్నారు.

## తనకల్లు రైతు సేవా కేంద్రంలో విత్తన కాయలు పంపిణీ

### ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు



తనకల్లు మేజర్ న్యూస్ : మండల కేంద్రం లోని తనకల్లు-1 రైతు సేవ కేంద్రంలో రబీ పంటల కోసం సబ్సిడీ వేరుశనగ ను మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు.30 కేజీల బస్తా ధర రూ.1656 అని అధికారులు తెలిపారు.అవసరమైన రైతులు భూమి పాసు పుస్తకం, ఆధార్, బోరు బిల్లు జిరాక్స్ సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించవ లసినదిగా వ్యవసాయ అధికారిని భారతి సూచించారు. కార్యక్రమంలో విఏస్ ఏ ఆరుణమ్మ, రైతులు పాల్గొన్నారు. తదుపరి తనకల్లు, కొక్కంటి క్రాస్ ప్రాంతాల్లో ఏవో భారతి, ధర్మవరం ఏడిఏ లక్ష్మీ నాయక్ ఆధ్వర్యంలో ఎరువుల దుకాణాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. దుకాణాలలో ఎరువుల ధరల పట్టికను స్పష్టంగా ప్రదర్శం చాలన్నారు. అవసరమైన చోట స్టాప్ సేల్స్ నోటీసులు కూడా జారీ చేసినట్లు అధికారులు తెలిపారు.స్టాక్ రిజిస్టర్, డెబిట్ వివరాలు సరిగా నిర్వహించాలని సూచనలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ధర్మవరం ఏవో ముస్తఫా, దుకాణ యజమానులు, రైతులు పాల్గొన్నారు.

## దేవరచెరువు ఆక్రమించుకుంటే చర్యలు తప్పవు

### - తహసీల్దార్ దేవేందర్ నాయక్



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : నంబులపూలకుంట గ్రామ సర్వే నెం 580 విస్తీర్ణం 61 ఎకరాల్లో గల దేవరచెరువు ఆక్రమణకు గురి అవుతుందని వచ్చిన ఫిర్యాదులపై బుధవారం ఇరిగేషన్ ఏ ఈ, తహశీల్దారు, గ్రామ రెవెన్యూ అధి కారి, గ్రామ సర్వేయర్ చెరువు ఆక్రమాలపై క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎవరైనా చెరువు ఆక్రమణకు పాల్పడినట్లు సర్వే లో వెల్లడియినచో సదరు ఆక్రమణదారులు పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ, విఆర్వో నాగరాణి, సర్వేయర్లు పాల్గొన్నారు.

## లేపాక్షి ఆలయం అద్భుతం..!



హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్ : ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన శ్రీ దుర్గా పాపనాసీశ్వర వీరభద్ర స్వామి దేవాలయాన్ని ఏపీ ఫుడ్ కమిషన్ సభ్యురాలు గంచి మలాదేవి బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు లక్ష్మీ నరసింహ శర్మ, శ్రీనివాస్ కుమార్ ఆలయ అతిథి మర్యాదలతో ఆలయంలోకి స్వాగతం పలికారు. అనంతరం దేవాలయంలోని దుర్గా పాపనాసీశ్వర వీరభద్ర స్వాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ చరిత్రను తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ అతిధి మర్యాదలతో ఆమెను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అసిస్టెంట్ మేనేజర్ సాయి గణేష్, ఏ ఎస్ ఓ సింధు, తూనికలు కొలతల అధికారులు శివశంకర్, తాసిల్దార్ సౌజన్య లక్ష్మి, ఎంఈఓ నాగరాజు, కుళ్లాయప్ప, టీఎస్ డిటి మోహన్ నాయక్ వీఆర్వోలు రాజేష్ హరిత ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## కటారుపల్లిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని కటారుపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారి షాదాబ్ నిర్వహించారు. వేరుశనగ లో విత్తన శుద్ధి 1 కేజీ విత్తనానికి 2 ఎమ్మెల్ ట్యూబోకొనజల్ , 8 ర గ్రాములు ట్రైకోడర్మా విరిడీ , 2 ఎంఎల్ ఇమిడి క్లోప్రైడ్ వాడాలని తెలియ చేయడం జరిగింది. వేరుశనగ పంటలో వచ్చే పురుగులు, తెగుళ్ల పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు సూచించడం జరిగింది. జిప్సం 195/- రూపా యలు 50 కిలోల బ్యాగు అందుబాటులో ఉంది కాబట్టి రైతులందరూ కచ్చితం గా ఎకరాకు 04 బస్తాలు రబి వేరుశనగకు జిప్సం వాడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎంపీఈఓ యామిని, రైతులు పాల్గొన్నారు.

## భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహావిష్కరణకు తరలిరండి..

### ఎంపీపీ ఆదినారాయణ యాదవ్.



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ధర్మవరం పట్టణంలో గురువారం నిర్వహి స్తున్న భారత మాజీ ప్రధాని. భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి కూటమి నాయకులు, కార్యకర్తలు సానుభూతిపరులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ ఆదినారాయణ యాదవ్ కోరారు. అటల్ మోదీ సుపరిపాలన యాత్రలో భాగంగా అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి సందర్భంగా రాష్ట్ర వైద్య విద్యాశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో వాజ్పాయ్ విగ్రహావిష్కరణ, భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా గల ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువు తున్న 2087 మంది విద్యార్థులకు సత్య కుమార్ యాదవ్ సొంత నిధులతో సైకిళ్ల పంపిణీ చేపడుతు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్, కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్, పలువురు ఎంపీలు ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు.

## బాల్ బాయ్స్ కు షూస్ అందజేత

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : నగర శివారులోని ఆర్డిటి మైదానంలో గత నెల జరిగిన క్రికెట్ మ్యాచ్ లకు , ఇతర రాష్ట్రాల మ్యాచ్ లకు బాల్ బాయ్స్ గా వ్యవహరించిన క్రీడాకారులకు సెక్రటరీ యుగంధర్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం ఒక జత షూస్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సి సెంటర్ ప్లేయర్స్, పేరెంట్స్, కోచ్ లు ప్రవీణ్, మధు నాయక్,హినాయతుల్లా,జోషి గారు, పేరెంట్స్ తరపున వర్ల శంకర్,గిరి, చంద్ర శేఖర్,శేఖర్, రమేష్,బాషా, ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.



## ఇళ్ల వద్దనే చెత్త సేకరణ



అమడగూరు, మేజర్ న్యూస్ : అమడగూరు పంచాయతీలోని కొత్తపల్లి గ్రామంలో ఏ పుట్లవాండ్లపల్లి గ్రామంలో పారిశుద్ధ కార్మికులు బుధవారం నాడు గ్రామాల్లోని ఇళ్ల వద్దకు వెళ్లి వద్దకు చెత్తను సేకరించారు. వారు గ్రామ ప్రజలతో మాట్లాడుతూ మీ గృహాలలో ఉండే చెత్తాచెదారం వేస్ట్ చేయకుండా మా వద్ద ఉన్న గోనెసంచిలో ఉంచాలని హావీ ఎంతగానో ఉపయోగపడతాయని వాటిని నిల్వ ఉంచడానికి షెడ్లు నిర్మించారని పొడి చెత్త, తడి చెత్త అను వేరు వేరు ప్రాంతాలలో నిలువ చేస్తామని వాటిని ఎరువులకు ఉపయోగించే విధంగా ప్రభు త్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ చెత్తను వాహనాల ద్వారా తొలగిస్తామని మీరు ఎటువంటి పరిస్థితులను ఇబ్బంది పడకూడదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు డైమండ్ అంజి, శివ, గంగాద్రి, ఆదినారాయణ, అయ్యప్పస్వామి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## 20 ఘనంగా అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహం ఊరేగింపు



కదిరి టౌన్, మేజర్ న్యూస్: కదిరి పట్టణంలోని అయ్యప్పనగర్ లో ఉన్న శ్రీ అయ్యప్ప స్వామి ఉత్సవ విగ్రహాన్ని ఏనుగు విగ్రహం పై ఉంచి ఊరేగింపు నిర్వహించారు. అయ్యప్ప స్వామి గ్రామోత్సవం సందర్భంగా ఈ ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు అయ్యప్ప సేవా సమితి సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా అయ్యప్ప మాలదారులు పెద్ద ఎత్తున ఈ వేడుకలో పాల్గొనడం జరిగింది.

# 12న వాజ్ పేయి విగ్రహావిష్కరణ విజయవంతం చేయాలి

**కళ్యాణదుర్గం నియోజకవర్గంలో విస్తృత ప్రచారం చేస్తున్న రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు**



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలో ఈ నెల 12న జరిగే వాజ్ పేయి విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ప్రజలు జిల్లావ్యాప్తంగా తరలిరావాలని, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి పట్టణంలోని ఆర్ అండ్ బి వసతి గృహంలో మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, భారత అభివృద్ధి, నవ శకనానికి నాంది పలికిన మాజీ ప్రధానమంత్రి, భారతరత్న, అటల్ బీహార్ వాజపేయి, విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలిరావాలని రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ప్రధానిగా ఉన్నప్పుడు గ్రామీణ సడల్ యోజన, స్వర్ణ చతుర్భుజి, ప్రోపన్ అణు పరీక్ష, సర్వ శిక్ష అభియాన్, వంటి అనేక పథకాలు చేపట్టి మార్పుకు నాంది పలికారని కొనియాడారు. అదేవిధంగా విమానాశ్రయాలు ఓడరేవులు అభివృద్ధి చేసి భారత అభివృద్ధికి కృషి చేసిన మహోన్నతమైన వ్యక్తి విగ్రహావిష్కరణకు, జిల్లాలో పార్టీలకు అతీతంగా విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ప్రజలందరూ పాలుపంచుకోవాలని, జిల్లా ప్రజలకు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు. అనంతరం అనంతరం భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో వాల్ పోస్టులను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సునీల్, జిల్లా ఉపాధ్యక్షులు దేవరాజు, ఆదినారాయణ, మల్లారెడ్డి, చెక్క సుబ్రహ్మణ్యం, శివ శంకర్, జిల్లా కార్యదర్శి రామకృష్ణ, పాల బండ్ల ఆంజనేయులు, నరసింహమూర్తి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరం పట్టణంలో పట్టపగలు దొంగతనం

**రూ.1.10లక్షలు విలువ చేసే ల్యాప్ టాప్, సెల్ ఫోన్ దొంగతనం**

ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ పట్టణంలోని లింగశెట్టిపాళ్యం వీధిలో బుధవారం ఉదయం సాఫ్ట్ వేర్ ఉద్యోగి ఇంట్లో గుర్తు తెలియని దొంగలు రూ.1.10లక్షలు విలువ చేసే ల్యాప్టాప్, సెల్ఫోన్ను దొంగతనం చేశారు. బాధితురాలు సాఫ్ట్వేర్ ఉద్యోగి మౌలిక వన్ టౌన్ పోలీస్టేషన్లో ఫిర్యాదు చేశారు. బాధితురాలు మౌలిక తెలిపిన వివరాల మేరకు.. లింగశెట్టిపాళ్యం వీధిలో బుధవారం ఉదయం 8గంటల సమయంలో టేబుల్ పైన ల్యాప్టాప్, సెల్ఫోన్ పెట్టి వర్క్ చేసుకుంది. అనంతరం మిద్దెపై పని ఉండటంతో మిద్దెపైకి వెళ్లి వచ్చింది. ఆ సమయంలో ఇంట్లో తల్లి, తమ్ముడు లోపల గదిలో ఉండటంతో బయట రూమ్ లో టేబుల్ పైన ఉన్న కంపెనీ ల్యాప్టాప్, సెల్ఫోన్ ను గుర్తు తెలియని దొంగ వచ్చి దొంగతనం చేశాడు. ఇంటికున్న గేటు శబ్దం రావడంతో ఎవరో వచ్చారని ఇంట్లో కుటుంబ సభ్యులు బయటకు వెళ్లి చూడగా గేటు ఓపెన్ చేసి ఉండటంతోపాటు టేబుల్పై ఉన్న ల్యాప్టాప్, సెల్ఫోన్ కనిపించలేదు.

దీంతో దొంగతనం జరిగిందని తెలుసుకుని చుట్టుపక్కల ఎంత వెతికినా దొంగ అచూకి కనిపించలేదు. దీంతో బాధితురాలు మౌలిక వెంటనే వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఫిర్యాదు తీసుకుని కేసు నమోదు చేయడం జరిగిందని వన్ టౌన్ పోలీసులు తెలిపారు.

# పెద్ద ముష్టూర్‌లో పొలం పిలుస్తోంది కార్యక్రమం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : మండలంలోని పెద్ద ముష్టూరులో మండల వ్యవసాయ అధికారి రామకృష్ణుడు బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో రైతులకు వ్యవసాయ పథకాలపై అవగాహన కల్పించారు. రైతులతో కలిసి క్షేత్రస్థాయిలో కంది పంట పొలాలను పరిశీలించారు. పంట ప్రస్తుతం కోత దశలో ఉందని గుర్తు చేశారు. పప్పు సెనగ 40 రోజుల కాలవ్యవధిలో ఉన్నట్లు, పంటను శనగ పచ్చ పురుగు, రబ్బరు పురుగు, లద్దె పురుగు సోకే అవకాశం ఉందని వీటి నివారణకు ఐదు శాతం వేప గింజల కషాయం వాడాలని చెప్పారు. వేప గింజల కషాయం తయారీకి వేప గింజలు ఐదు కిలోలు నీరు 100 లీటర్లు 500 గ్రాములు ఇంకుడు కాయలు వినియోగించాలన్నారు. నీడలో బాగా ఎండిన పై పొట్టు తీసిన ఐదు కిలోల మంచి వేప గింజలు మెత్తగా రుబ్బి పిండి చేయాలని, తయారైన వేప పిండిని ఒక గుడ్డలో కట్టి పది లీటర్ల నీటిలో 12 గంటలు నానబెట్టాలని గుర్తు చేశారు. అనంతరం ఆ నీటిలో మూటను ముంచి పెట్టుకుని 15 నుంచి 20 నిమిషాల పాటు ద్రావణాన్ని పిండి, మధ్య మధ్యలో మూటను నీటిలో ముంచుతూ కషాయాన్ని సేకరించి ఈ ద్రావణాన్ని పల్చలిగుడ్డతో వడపోవాలని తెలిపారు. వడపోసిన ద్రావణానికి అరకిలో కుంకుడుకాయల రసాన్ని కలిపి వేప ద్రావణాన్ని వంద లీటర్ల నీటిలో కలిపి ఒక ఎకరం పొలంలో సాయంత్రం సమయంలో పంటపై పిచికారి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది రాధిక, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుడిని పరామర్శించిన ధర్మతేజ



**కళ్యాణదుర్గం టౌన్ మేజర్ న్యూస్:-** మండల పరిధిలో ని దురదకుంట గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు ధనికుల రామ్మూర్తి అనంతపురం నగరంలోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో మెడకు ఆపరేషన్ చేయించుకున్న విషయాన్ని గ్రామ టీడీపీ నాయకుల ద్వారా తెలుసుకుని దురదకుంట గ్రామ టీడీపీ నాయకులతో కలసి హాస్పిటల్ కు వెళ్లి రామ్మూర్తిని పరామర్శించి, ధైర్యంగా ఉండి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించిన టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ తో తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జన సేన నుండి వై ఎస్ ఆర్ సి పి లోకి చేరిక



**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్:-** రూరల్ మండలం గొల్లాపురం గ్రామానికి చెందిన జన సేన పార్టీ కార్యకర్తలు బుధవారం వైయస్సార్ సిపిలో చేరారు. ఈ సందర్భంగా వైయస్సార్ సిపి జిల్లా జనరల్ సెక్రెటరీ తిప్పే రుద్రయ్య, యువనేత రంగనాథ ఆధ్వర్యంలో వైసిపి కార్యాలయంలో సమన్వయ కర్త దీపిక సమక్షంలో జనసేన పార్టీకి చెందిన కె ఆర్ హరీష్, డి టి హరీష్, విజయ్ కుమార్ తదితరులు వైసీపీలో చేరారు, వైసీపీ సమన్వయకర్త దీపిక జన సేన నుండి వైసీపీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు, గత వైసిపి ప్రభుత్వ పాలనలో మాజీ ముఖ్యమంత్రి సీఎం జగన్మోహన్ రెడ్డి చేపట్టిన పరిపాలన ప్రజలకు ఎంతగానో ఉపయోగపడిందని దీన్ని దృష్టిలో పెట్టుకొని తిరిగి వైసిపి పరిపాలన అధికారం లోకి రావాలని ఆకాంక్షిస్తూ వైసీపీలోకి చేరడం జరిగిందని యువకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గొల్లపురం వైసిపి నాయకులు తిప్పే రుద్రయ్య, రంగనాథ్, చంద్రశేఖర్, మంజునాథ్, శ్రీనివాసులు, వేణు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## అటల్ -మోదీ సుపరిపాలనకు తరలి రండి

**.చిట్ర శివయ్య**



చెన్నై కొత్తపల్లి:(మేజర్ న్యూస్): అనంతపురం జిల్లా బిజెపి జిల్లా అధ్యక్షులైన కొనుగోండ్ల రాజేష్ ఆదేశాల మేరకు అటల్ -మోదీ సుపరిపాలనకు తరలి రావాలని ఎన్డీఏ భాగపక్షమైన బిజెపి రామగిరి మండల అధ్యక్షుడు అయినటువంటి చిట్ర శివయ్య బుధవారం రామగిరి మండలంలోని ఎన్డీఏ కూటమి సంబంధించిన టిడిపి మండల ప్రధాన కార్యదర్శి ముత్యాలు మరియు జనసేన మండల అధ్యక్షులు నారాయణను ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నూరు వసంతాలు పూర్తి చేసుకున్న అటల్ బీహార్ వాజ్పేయి శత జయంతి సందర్భంగా కాంస్య విగ్రహావిష్కరణ అనంతపురంలోని గుత్తి రోడ్డు నందు నిర్వహించడం జరుగుతున్నది. కావున ఈ కార్యక్రమానికి మండలంలోని ఎన్డీఏ కూటమి నాయకులను ఆహ్వానించడానికి బిజెపి మండలాధ్యక్షులైన శివయ్య ను సాధనంగా ఆహ్వానం పలికారు వారు కూడా ఈ కార్యక్రమానికి తప్పక హాజరవుతామని ఈ కార్యక్రమానికి ఎన్డీఏ భాగపక్ష లు అందరూ కలిసి మెలిసి వెళ్లి జయప్రదం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులైన చిట్ర శివయ్య, మాజీ మండల అధ్యక్షులు గాజుల శ్రీనాథ్, సీనియర్ నాయకులు కోడి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన పోలీసులు



కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ :- జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఉత్తర్వుల మేరకు బుధవారం ఉదయం మున్సిపాలిటీలోని కురాకులతోట గ్రామంలో కార్డెన్ సెర్చ్ ను నిర్వహించడం జరిగింది. అలాగే పాత నేరస్తుల ఇల్లు, అనుమానాస్పద వ్యక్తులు నివాసముండే ప్రదేశాలు తనిఖీచేసి, రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ హరినాథ్, రూరల్ స్టేషన్ సీఐ గణేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి రూ2 లక్షల విరాళం అందించిన గురుస్వాములు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల కేంద్రంలోని చెరువు కట్ట దగ్గర వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ అభివృద్ధి కొరకు రెండు లక్షల రూపాయలను చిక్కన్న నాగప్ప గురుస్వాములు ఆలయ కమిటీ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు నాగభూషణ మాట్లాడుతూ శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయము నందు అన్నదాన సత్రం కొరకు దాదాపు 15 చదరాలతో 25 లక్షలతో నూతన భవనాన్ని నిర్మాణం చేపట్టేందుకు నిర్ణయించామన్నారు. సహాయార్థం చిక్కన్న గురుస్వామి లక్ష రూపాయలు నాగప్ప గురుస్వామి లక్ష రూపాయలు అందించారన్నారు. దాతలు ముందుకు వచ్చి చేయూత అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అన్నదాన సమితి ప్రధాన కార్యదర్శి రాపా ప్రకాష్, సెక్రెటరీ సోమశేఖర్ రెడ్డి, ట్రెజరర్ సుధాకర్, సాయి చరణ్, మణికంఠ గోపాల్ స్వామి, లింగరాజు, మణికంఠ, వినయ్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్ వెనక ఓటర్ మ్యాపింగ్ సర్వే



కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ పట్టణంలోని బస్టాండ్ పరిసర ప్రాంతంలో రక్త సంబంధికుల ఓటర్ మ్యాపింగ్ సర్వే బుధవారం నిర్వహించారు. ఈ సర్వేను 129 బూత్ నంబర్ పరిధిలో ప్రోజని ఆధ్వర్యంలో చేపట్టారు. బస్టాండ్ ఏరియాలోని అన్ని వీధులను కవర్ చేస్తూ, ఇంటి ఇంటికీ వెళ్లి ఓటర్ల రక్తసంబంధ వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా సచివాలయానికి చెందిన బూత్ లెవెల్ సర్వే ఆఫీసర్ శర్మాస్వలి, 129 బూత్ కన్వీనర్ అబ్దుల్ రజాక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సర్వే ద్వారా కుటుంబాల మధ్య రక్త సంబంధాలను ఆధారంగా చేసుకుని ఓటర్ డేటాను అప్‌డేట్ చేయడం, భవిష్యత్ ఎన్నికల్లో సమగ్ర ఓటర్ జాబితా తయారీకి ఉపయోగపడేలా చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

## మేము ఉపాధ్యాయుల జీతాలు చేయ లేము

**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయుల జీతాలు సేవా పుస్తకాల నిర్వహణ మండల అభివృద్ధి కార్యాలయం నుండినే కొనసాగించాలని మండల ఉపాధ్యాయులు మండల అభివృద్ధి అధికారి పార్థసారథి కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ మాకు కార్యాలయంలో పని భారం ఎక్కువ ఉందని ఉపాధ్యాయుల జీతా లు చేయలేమని చెప్పడం అన్యాయమన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఉపాధ్యాయులకు సంబంధించిన పనులు మండల పరిషత్ కార్యాలయం నుంచి జరుగుతు న్నవని, ఇప్పుడు అర్ధాంతరంగా మేము ఈ పనులు చేయలేమనడం ఎంతవరకు సమంజసమన్నారు. ఒకవైపు ఉపాధ్యాయులకు సంబంధిం చిన జీత బత్యాలు, సేవా పుస్తకాలు తదితర పనులు ఉపాధ్యాయులచే నిర్వహించకూడదని ఉత్తర్వులు ఉన్న నేపథ్యంలో వీటిని మీ ఉపాధ్యాయులే చేసుకోవాలని తెలపడం ఏమిటి అని ప్రశ్నించారు. ఇప్పటికే పాఠశాలలో బోధనేతర పనులతో సతమతమవుతున్నామని, ఇప్పుడు మీ జీతాలు మీ సర్వీస్ పుస్తకాలు మీరే నిర్వహించుకోండి అనడాన్ని తీవ్రంగా



వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. తక్షణం స్పందించి మండల ఉపాధ్యాయులకు సంబంధించిన జీత భత్యాలు, సేవా పుస్తకాల నిర్వహణ యథావిధిగా జరిగేటట్లు చూడాలని లేనిపక్షంలో ఈ విషయాన్ని సీఈఓ, డిఈఓల దృష్టికి తీసుకెళ్లగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టియూ జిల్లా అధ్యక్షులు హరిప్రసాద్ రెడ్డి, ఎంఈఓ గోపాల్ నాయక్, రాష్ట్ర కౌన్సి లర్ జవహర్, జిల్లా కౌన్సిలర్ రామాంజనేయులు, రెడ్డప్ప, మురళి, గంగాధర్, కాసిం సాహెబ్, రామ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## బాబయ్యస్వామి దర్గాను సందర్శించిన మాజీ మంత్రి మాల గుండ్ల శంకర నారాయణ



పెనుకొండ, మేజర్ న్యూస్: పెనుకొండ పట్టణం లో బాబాయి స్వామి 753 వ ఉరుసు సంద ర్భంగా బాబయ్య స్వామి దర్గాను సందర్శించి, చాదర్ సమర్పిం చిన పెనుకొండ మాజీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మాలగుండ్ల శంకర నారాయణ సమర్పించారు. మొదటగా స్థానిక ప్రజా ప్రతినిధులు మాజీ మంత్రికి బాబయ్య దర్గా వారసులు (ముజావర్లు) సాదర స్వాగతం పలికారు.

## న్యాయవాదులు విధుల బహిష్కరణ.



మడకశిర, మేజర్ న్యూస్: హిందూపురంలోని న్యాయవాది అబ్దుల్ రహీం పై వన్ టౌన్ సీఐ దాడినీ మడకశిర న్యాయవాదులు తీవ్రంగా ఖండించారు. స్థానిక పట్టణంలో ఉన్న న్యాయవాదుల భవనం వద్ద బుధవారం మడకశిర న్యాయవాదులు తమ విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, న్యాయవాది అబ్దుల్ రహీం పై వన్ టౌన్ సీఐ చేసిన దాడి దారుణమన్నారు. ఇది హేయమైన చర్య అని వారు దుయ్యబట్టారు. హైకోర్టు తీర్పులు స్పష్టంగా ఉన్నప్పటికీ సివిల్ దావాలో పోలీసుల జోక్యం ఉండకూడదు అని హైకోర్టు పలుమార్లు స్పష్టం చేసిన పోలీసులు అందుకు భిన్నంగా సివిల్ దావాలో జోక్యం చేసుకోవడం హేమమైన చర్యగా వారు పేర్కొన్నారు. న్యాయవాదుల దీని ఖండించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం అధ్యక్షులు అశ్వత్తనారాయణ. న్యాయవాదులు హెచ్ఎస్ నారాయణ, గౌడ్ వైసీ గోవర్ధన్ రెడ్డి, రాధాకృష్ణ, ఉమేష్ చంద్ర, రఘునాథ శాస్త్రి, మురళీకృష్ణ, పి లోకేష్, రాజన్న,త్రిలోక్, హెచ్ ఎస్ కిష్టప్ప, శ్రీ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబా టులో ఉండి సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలి : మంత్రి సవితమ్మ

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి టిడిపి నాయకుల సైతం పరిష్కారానికి చొరవ చూపాలని రాష్ట్ర మంత్రి సవితమ్మ సూచించారు. ప్రతి మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సమాచారం అందు బాటులో ఉంటుంది. ప్రతి క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జి, గ్రామ కమిటీ కన్వీనర్ లు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల ఇన్ఫర్మేషన్ ఖచ్చితంగా తెలుసు కోవాలనీ, తద్వారా గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పిం చాలన్నారు.భావి తరాల భవిష్యత్తు కోసం , యువత కోసం, మహిళల సంక్షేమం, సాధికారత కోసం ఎన్డీఏ ప్రభుత్వం,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషిని ప్రజలకు అర్థ వంతంగా వివరించాలని పిలుపు నిచ్చారు.

## ఉచిత సివి ల్స్ స్క్రీనింగ్ కోచింగ్ పరీక్ష ఫలితాలు విడుదల చేసిన మంత్రి సవితమ్మ

**పెనుకొండ, మేజర్ న్యూస్ :** ఉచిత సివిల్స్ కోచింగ్ స్క్రీనింగ్ పరీక్ష ఫలితాలు విడుదల సందర్భంగా రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత జౌళి శాఖ మంత్రి ఎస్ సవితమ్మను అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో విడుదల చేశారు. మంత్రి చాంబర్లో కలిసిన రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి ఎస్. సత్యనారాయణ, అడిషనల్ డైరెక్టర్ చంద్రశేఖర్ రాజు, జేడీ తనూజా రాణి. ఉచిత సివిల్స్ కోచింగ్ నిర్వహణకు పలు సూచనలు చేశారు.

## వాహనాల తనిఖీ చేసిన సీఐ

**పెనుకొండ, మేజర్ న్యూస్:** ప్రమాదాల నివారణలో భాగంగా బుధవారం పెనుగొండ సీఐ, సోమందేపల్లి ఎస్సై, పోలీస్ సిబ్బంది వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై వాహన తనిఖీల్లో భాగంగా ద్విచక్ర వాహన దారులు లైసెన్స్, వాహన రికార్డులను పరిశీలించారు. రికార్డులు సక్రమంగా లేని వాహనదారులకు జరిమానాల విధించారు. మరోసారి పట్టుబడితే వాహనాన్ని సీజ్ చేస్తామని పేర్కొన్నారు.

## మహిళలు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలి : డిఎస్పి




**రాప్తాడు మేజర్ న్యూస్ :** మహిళలు చట్టాలపై అవగాహన పెంపొందించుకొని ధైర్యంగా సమస్యలను ఎదుర్కోవాలని డి.ఎస్.పి మహబూబ్ బాషా తెలిపారు . బుధవారం మండల పరిధిలోని ప్రసన్న పల్లి ,మైనారిటీ కాలనీ, నర్సింగ్ కాలేజీలో మహిళలకు చట్టాలపై అవగాహన కల్పించి కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎస్పీ మహబూబ్ బాషా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలపై అనేక రకాలుగా అఘాయిత్యాలు జరుగుతున్నాయని ముఖ్యంగా యుక్త వయసులో అమ్మాయిలు సోషల్ మీడియా ఆన్లైన్ లో ఎక్కువగా మోసపోతున్నారని అధైర్య పడకుండా మహిళలందరూ చట్టాలపై అవగాహన పెంపొందించు కొని ధైర్యంగా ఎదుర్కోవాలని ఆయన మహిళలకు సూచించారు మహిళల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఫోక్సో చట్టాన్ని ప్రవేశపెట్టిందని అంతేకాకుండా శక్తి టీం ను మహిళల కోసం ఏర్పాటు చేసిందన్నారు పోలీసుల సేవలు మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాలలో వ్యవసాయ అధికారుల తనిఖీలు



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశాల మేరకు నగరంలోని పలు ఎరువుల దుకాణాలపై గుత్తి డివిజన్ ఏడిఏ వెంకటరాముడు, అనంతపురం ఏఓ వెంకట్ కుమార్ బుధవారం తనిఖీలు నిర్వహించారు. ఈ ఈ తనిఖీలలో భాగంగా భాస్కర్ అగ్రి సొల్యూషన్స్ దుకాణంలో రూ. 3,74,324 నాగార్జున ఫర్టిలైజర్ కంపెనీలో ఫారం ఓ లైసెన్స్ లో పొందుపరచలేక పోవడంతో వాటి అమ్మకాలను నిలుపుదల చేసినట్లు వ్యవసాయ అధికారులు తెలిపారు. ప్రభుత్వ అనుమతులు లేని, నిబంధనలు అధిక్రమించి ఎరువులు, పురుగుల మందులను అధిక ధరలకు విక్రయిస్తే.. అలాంటి దుకాణాలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## విలేకరి శంకర్ మృతి ...

### ఆర్థిక సాయం అందించిన తోటి పాత్రికేయులు....



హిందూపురం టౌన్ మేజర్ న్యూస్: హిందూపురం పట్టణానికి చెందిన సీమ వార్త, ఈ వార్త పత్రికలో పనిచేస్తున్న శంకర్ ఆకస్మిక మృతి పట్ల తోటి పాత్రికేయులు దిగ్భ్రాంతి చెందారు. ఇంద్రానగర్ లో వారి స్వగృహం నందు శంకర్ మృతదేహానికి స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రామాంజనేయులు, పాత్రికేయులు గంగయ్య నాగరాజు, ఇస్మాయిల్ , చాంద్ బాషా, కళ్యాణ్ ఘన నివాళులర్పించి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం ధాన సంస్కారాలకు శంకర్ కుటుంబ సభ్యులకు రూ .8000 వేల స్థానిక ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చేతుల మీదుగా అందజేశారు.

## 12వ తేదీన సీనియర్ షూటింగ్ బాల్ జిల్లా జట్ల ఎంపిక



బుక్కపట్నం మేజర్ న్యూస్ : ఉమ్మడి అనంతపురం జిల్లాలో 44 వ రాష్ట్రస్థాయి సీనియర్ స్త్రీ మరియు పురుషుల విభాగంలో షూటింగ్ బాల్ ఎంపిక పోటీలను. డిసెంబర్ 12 వ తేదీన బుక్కపట్నం లోని శ్రీ సత్య సాయి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ సేకరెట్రీ. పూల ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు . జిల్లా స్థాయి లో ఎంపికైన క్రీడాకారులు డిసెంబర్ 19 నుండి 21 వ తేదీ వరకు కర్నూలు జిల్లా లో జరిగే 44 వ సీనియర్ షూటింగ్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలలో పాల్గొనే. క్రీడాకారులు తమ ఆధార్ కార్డుని తీసుకొని హాజరుకావాలన్నారు. ఇతర వివరాలకు 95730 65966 నెంబర్ కు సంప్రదించవలెను.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న 3 ట్రాక్టర్లు సీజ్



పెద్దవడుగూరు మేజర్ న్యూస్: పెద్ద వడుగురు పోలీసులు 3 ఇసుక ట్రాక్టర్ల ను సీజ్ చేసినట్లు ఎస్సై ఆం జనేయులు తెలిపారు మాకు రాబ డిన సమాచారం మేరకు కొం డూ రు నుండి వివిధ ప్రాంతాలకు ఇసు కను అక్రమంగా తరలిస్తూ వాటిని సొమ్ము చేసుకుంటున్నారని వాటిపై నిఘ ఉంచి నేను నా సిబ్బంది వెళ్లి 3 ట్రాక్ట ర్లను సీజ్ చేసి డ్రైవర్ల పై కేసునమోదు చేశామనిఎస్సై ఆంజనేయులు తెలిపారు

## పాఠశాలకు క్రీడా సామాగ్రి వితరణ

**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని నల్లమాడ జిల్లా పరిషత్



ఉన్నత పాఠశాలకు రెడ్డిపల్లి గ్రామానికి చెందిన గందోడి భాస్కర్ పుట్టినరోజు సందర్భంగా క్రీడా సామాగ్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయునికి భాస్కర్ రెడ్డికి అందజేశారు. ఉన్నత పాఠశాలకు బాల్ బ్యాడ్మింటన్ కిట్టును, క్రికెట్ కిట్టు ను అందజేశారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువులతో పాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. శాలువాతో ఉపాధ్యాయు ల సత్కరించారు.పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సచివాలయాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ ఎంపీడీవో



**నల్లమాడ, మేజర్ న్యూస్ :** మండలంలోని గ్రామ సచివా లయాల్లో విధులు నిర్వహించే సిబ్బంది సమయపాలన తప్పకుండా పాటించాలని మండల డిప్యూటీ ఎంపీడీవో హాజావలి బుధవారం మండలంలోని వేళ్ళ మధ్య ఎర్రవం కపల్లి గ్రామాల సచివాలయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా నే సచివాలయ సిబ్బందికి పలు సలహాలు సూ చనలు తెలియజేసినట్లు తెలిపారు. గ్రామాలలో ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పంచాయతీ అభివృద్ధికి నిధుల సమీకరణ తదితర అంశాల పట్ల అవగాహన కల్పించుకుని ముందుకు వెళ్లాలని తెలిపా రు.సచివాలయానికి వచ్చే సిబ్బంది తప్పనిసరిగా బయో మెట్రిక్ వేయాలని సూచించారు.బయోమెట్రిక్ వేయని ఇబ్బందిపై చర్యలు తప్పవన్నారు.

## జిల్లా కలెక్టర్ ఆదేశాలను ధిక్కరించిన తహశిల్దార్ పై చర్యలు తీసుకోరా?

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాప్తాడు మండలం మరూరు గ్రామంలోనీ ఎస్సీ కాలనీలోని సర్వే నంబర్ 1058 లో వంక పోరంబోకు స్థలంలో ఇళ్ల పట్టాలు ఇవ్వద్దని.. రాప్తాడు తహశిల్దార్ కు జిల్లా కలెక్టర్ ఫోన్లో ఆదేశించిన.. వారి ఆదేశాలను పాటించకుండా.. వంకపోరం బోకు భూమిని.. చదును చేయించడం ఉన్నతాధికారుల ఆదేశాలను ఏమాత్రం ఆ త హసిల్దార్ పాటిస్తున్నారో తెలుస్తుందని ఎమ్మార్పిఎస్ జిల్లా అధ్యక్షులు పూజారి చెన్నకేశవు లు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కొందరు రాజకీయ నాయకులు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని అడిగిన వెంటనే.. తహసిల్దార్ పట్టాలు ఇస్తామని అనడంతో వెంటనే అక్కడ ఉన్న వంకను కొందరు నాయకులు జెసిబి పెట్టి ట్రాక్టర్లతో మట్టిని తీసుకొచ్చి ఆ వంకను పూడ్చివేసారనీ, మరూరు ఎస్సీ కాలనీ ప్రజలు రాప్తాడు తహసిల్దార్ దగ్గరికి వెళ్లి ఎస్సీ కాలనీలో ఉన్న వంక ను ట్రాక్టర్లు తో మట్టి తెచ్చి పూడుస్తున్నారు.. కాపాడండి అడిగిన ఆ అధికారికి.. చలనం లేదని, నేను ఏ అధికారుల మాటలు విననని, రాజకీయ నాయకు లు అండ ఉందని అన్న రీతిలో వ్యవహరిస్తుందని, జిల్లా ఉన్నతాధికారులే స్పం దించి న్యాయం చేయాలని. చెన్నకేశవులు, ఎస్సీ కాలనీ ప్రజలు కోరుతున్నారు.

## ఎం జె పి ఏ పి పాఠశాల

# విద్యార్థుల పట్ల ఇంత నిర్లక్ష్యమా!!

**ఎక్స్పైర్ అయిన పాలు, చెడిపోయిన పల్లీలు...**
**పది రోజుల నుంచి అందించని చిక్కీలు...**
**జిల్లా అధికారుల పర్యవేక్షణ లోపం కనిపిస్తోంది....**
**ఫుడ్ కమిషన్ మెంబర్ గంజి మలాదేవి**



లేపాక్షి మేజర్ న్యూస్:- ఎం జె పి పాఠశాల లో విద్యార్థుల పట్ల నిర్లక్ష్యాన్ని వహిస్తున్న అధికారులపై ఫుడ్ కమిషన్ మెంబర్ ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆమె లేపాక్షి లో బుధవారం నాడు పర్యటించడం జరిగింది మొదట లేపాక్షి ఆలయాన్ని సందర్శించడం జరిగింది , ఆ తర్వాత మండల కేంద్రమైన లేపాక్షి లోని అంగన్వాడి సెంటర్ ను సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు,ఆక్కడ నుండి ఎం జె పి ఎ పి పాఠశాలను తనిఖీ చేయడం జరిగింది పాఠశాలలోని భోజనశాలను పరిశీలించారు విద్యార్థుల కు ఎక్స్పైర్ అయిన పాలు, చెడిపోయిన పల్లీలను చూసి ఆమె ప్రిన్సిపాల్ సుందర్ రాజును మందలించారు, అదేవిధంగా పాఠశాలలో మెనూ ప్రకారం భోజనం కూడా విద్యార్థులకు అందించడం లేదని అధికారులు మాటల్లో ఆమె తెలుసుకోవడం జరిగింది , ప్రతిరోజు సాంబార్ తప్ప ఏమి చేయడం లేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు, సాంబార్ తో పాటు కర్రీ, రసం కూడా ప్రతిరోజు విద్యార్థులకు అందించాలని ఎందుకు అందించడం లేదని కూడా వారిని ఆమె ప్రశ్నించారు , ఆ తర్వాత విద్యార్థులతో మాట్లాడిన ఆమెకు విద్యార్థులు మాట్లాడుతూ పది రోజుల నుంచి చిక్కిలు ఇవ్వడం లేదని తెలిపారు, దీంతోపాటు పాలు, మజ్జిగ, చికెన్ కూడా చివరిలో వచ్చిన వారికి అందడం లేదని విద్యార్థులు తెలిపారు , ఆ తర్వాత ఎన్ హెచ్ ఆర్ సి మెంబర్లు హరిలాల్, రంజిత్ కుమార్ ఆమెతో మాట్లాడుతున్న సమయంలో మరి కొంతమంది టీచర్లు కలగజేసుకొని మా పాఠశాలలో అన్ని బాగున్నాయని వాగ్వాదానికి దిగారు ఈ సందర్భంగా ఆమె టీచర్ల తో మాట్లాడుతూ అన్ని బాగుంటే ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా ఉన్నారని ఇది నిర్లక్ష్యమే కదా అని వారితో తెలిపారు , ప్రతిరోజు ఉండాల్సిన వండడం లేదని తెలిపారు, జిల్లా అధికారులు ఎప్పటికప్పుడు పరవేక్షిస్తుంటే ఎందుకు ఇంత నిర్లక్ష్యం జరుగుతుందని ఆమె వారిని ప్రశ్నించారు , పది రోజులకు ఒకసారి పర్యవేక్షించాలని జిల్లా అధికారులకు ఆమె సూచించారు , ఫుడ్ సేఫ్టీ అధికారులు కూడా పర్యవేక్షించాలన్నారు , తూనికలు కొలతలు అధికారులు కూడా పర్యవేక్షించాలన్నారు ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తే విద్యార్థులకు న్యాయం జరుగుతుందని తెలిపారు, రేపు పప్పు కు కావాల్సిన సామాగ్రి వంటశాలలో లేకపోవడంతో ఆమె ప్రశ్నించడం జరిగింది, మీరు ఈ విధంగా చెడిపోయిన పాలు , చెడిపోయిన పల్లీలు ఇస్తే విద్యార్థులకు ఏదైనా జరగకూడనిది జరిగితే మీ అందరితోపాటు ప్రభుత్వంపై కూడా నింద వేస్తారని అధికారుల హెచ్చరించారు, కందిపప్పు కూడా కోటింగ్ లేని కందిపప్పు ఇవ్వాలని కానీ కోటింగ్ ఉన్న కందిపప్పును వండుతున్నారని ఇలాంటి వాటిపై దృష్టి పెట్టి సప్లయర్ కు స్టాక్ ను తిరిగి పంపాలన్నారు, ఈ కార్యక్రమంలో సివిల్స్ సప్లయ్ అసిస్టెంట్ మేనేజర్ సాయి గణేష్, ఏఎస్ఓ సింధు, తూనికలు కొలతల అధికారి శివశంకర్, తహసిల్దార్ సౌజన్య లక్ష్మి, ఎంఈఓ లు నాగరాజు నాయక్, కుల్లయప్ప , సి ఎస్ డి టి మోహన్ నాయక్, వీఆర్వోలు రాజేష్ , సరితా లక్ష్మి , ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు .

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

## ప్రజల కోటి సంతకాలే

# కూటమి ప్రభుత్వానికి శిక్ష

**భాగస్వాములైన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు**
**వైఎస్ జగన్ హయాంలో విద్య, వైద్యానికి పెద్దపీట**
**ప్రైవేటీకరణపై కూటమి ప్రభుత్వం కళ్లు తెరవాలి**
**- మాజీ ఎంపీ తలారి రంగయ్య**



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి అపూర్వ స్పందన వచ్చిందని మాజీ ఎంపీ తలారి రంగయ్య అన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మాట్లాడుతూ ప్రజల సంతకాలే కూటమి ప్రభుత్వానికి శిక్షా అని అన్నారు. నియోజకవర్గ పరిధిలో ప్రారంభించిన కోటి సంతకాల సేకరణ విజయవంతం ప్రజలు చేశారన్నారు. బుధవారం అనంతపురం జిల్లా కార్యాలయానికి కోటి సంతకాల పత్రాలను పంపుతున్నామన్నారు. పార్టీ అధికారంలో లేకపోయినా ప్రజల పక్షాన ఉంటానని స్పష్టం చేశారు.వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చామన్నారు. కార్పొరేట్ స్థాయి విద్య, వైద్యాన్ని పేదలకు చేరువ చేశారని, ప్రభుత్వం ఆధ్వర్యంలోనే మెడికల్ కాలేజీలతో పాటు వాటికి అనుబంధంగా సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రుల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, కోవిడ్ వంటి పరిస్థితులు ఉన్నా 7 మెడికల్ కాలేజీలను పూర్తి చేసి వైసీపీ పాలనలోనే 5 కళాశాల్లో తరగతులు ప్రారంభించామన్నారు. ప్రభుత్వం ప్రైవేటీకరణ నిర్ణయాన్ని క్షణమే ఉపసంహరించుకోవాలని మాజీ ఎంపీ తలారి రంగాయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి మారుతమ్మ ఆంజనేయులు, కన్వినర్లు సుదీర్, హనుమంతరాయుడు, బిక్కి నాగలక్ష్మి, అడ్వొకేట్ హనుమంతరెడ్డి, పాలాక్షి, నాగలక్ష్మి, తిప్పేస్వామి, సెక్షా, బిక్కి హరి, రామిరెడ్డి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

## కొమరేపల్లి లాగిన్‌లో

## హ్యాక్ చేసి పొందిన 3981

# సర్టిఫికెట్లు చెల్లవు

**- డి ఎం హెచ్ ఓ**



**అగళి మేజర్ న్యూస్:** స్టేట్ డిప్యూటీ డైరెక్టర్ కార్యాలయం నుంచి సర్క్యులర్ వచ్చిందని కొమరేపల్లి లాగిన్ లో హ్యాక్ చేసి పొందిన 3981 జనన ధ్రువీకరణ పత్రాలను రద్దు చేయాలని అదేవిధంగా సైబర్ క్రైమ్ పోలీసులకు కూడా ఫిర్యాదు చేయాలని మాకు ఆదేశాలు అందాయని కావున ఆ సర్టిఫికెట్లను రద్దు చేయడం జరిగిందని డిఎంహెచ్ఓ పై రోజ్ బేగం తెలిపారు. బుధవారం అగళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి పైరో జ్ బేగం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ ఓ విలేకరులతో మాట్లాడుతూ కొమరేపల్లి పంచాయతీ లాగిన్ ను ఎవరు హ్యాక్ చేశారు ఎక్కడి నుంచి జరుగుతుందో విషయం ఇప్పటికీ తెలియదు అన్నారు. ఆ ఫేక్ బర్త్ సర్టిఫికెట్ లన్ని రద్దు చేయాలని ఉన్నతాధికారు ల నుంచి ఆదేశాలు అందాయని కావున 3981 సర్టిఫికెట్లను గుర్తించి రద్దు చేయడానికి నివేదికలు పంపా మని ఆమె తెలిపారు. ఇటీవల జిల్లా పంచాయతీ అధికారి సమత కొమరేపల్లి పంచాయతీకి సంబంధించి, పంచాయితీ కార్యదర్శులతో సమావేశమై విచారణ జరిపినట్లు ఆమె తెలిపారు. మాకు తెలీదని ఐదా రు మంది మారారని వాళ్ళందరూ అ లాగిన్ ను ఉపయోగించలేదని చెప్పారని విచారణలో వారు రిపోర్టును సబ్మిట్ చేయడం జరిగిందన్నారు. కొత్తగా విధుల్లోకి వచ్చిన పంచాయతీ సెక్రెటరీ మహేష్ కూడా నేను బర్త్ సర్టిఫికెట్లను రిజిస్టర్ చేయలేదని లాగిన్ ను వాడలేదని అయినను నాకు ఎలా ఓటీపీలు వస్తున్నాయని ఉన్నతాధికారులకు తెలుపడంతో హ్యాక్ అయిందని విషయం బయటపడింది అన్నారు. అయితే జిల్లా పంచాయతీ అధికారి సమత విచారణలో ఇక్కడ కొమరేపల్లిలో పనిచేసిన పంచాయతీ సెక్రటరీల ప్రమేయం లేదని తేలిందని గుర్తించడం జరిగిందన్నారు.

# టింబక్టు కలెక్టివ్ 'చెలిమి' కార్యక్రమంలో స్ప్రింక్లర్ల పంపిణీ

**సేంద్రీయ వ్యవసాయానికి ఊతం**



చెన్నేకొత్తపల్లి: (మేజర్ న్యూస్) టింబక్టు కలెక్టివ్ సంస్థ, తమ 'చెలిమి' కార్యక్రమం ద్వారా, బుధవారం చెన్నేకొత్తపల్లిలోని చింతవనం కార్యాలయంలో రైతులకు స్ప్రింక్లర్ల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. తక్కువ నీటితో వ్యవసాయం చేసే లక్ష్యంతో, మరియు సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ప్రధాన లక్ష్యాలు'చెలిమి' కార్యక్రమం గ్రామీణ పరిధిలో బలమైన ప్రజా సంఘాలను ఏర్పాటు చేయడంపై దృష్టి సారిస్తుంది. ఈ సంఘాల ద్వారా నీటి వనరుల మరమ్మత్తులు మరియు సేంద్రియ వ్యవసాయ నిర్వహణను సంస్థ ప్రోత్సహిస్తోంది. టింబక్టు కలెక్టివ్ వ్యవస్థాపకురాలు మేరి మాట్లాడుతూ, రైతులకు అందించిన ఈ పరికరాలను (ఇన్‌పుట్) ఉపయోగించుకుని, పంటలను సేంద్రీయంగా పండించాలని గట్టి మొత్తం 46 మంది రైతులకు స్ప్రింక్లర్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని టింబక్టు కలెక్టివ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సుకన్య, రాయలసీమ వాటర్ ప్రాజెక్ట్ మేనేజర్ పేరూరి శ్రీకాంత్, కో-ఆర్డినేటర్ కె. రవి, సేంద్రీయ వ్యవసాయ కోర్డినేటర్ సన్నప్పయ్య, మేనేజర్ గొంది మహేష్, ఎంటర్‌ప్రైజెస్ మేనేజర్ రమేష్ కుమార్, అడ్మిన్ మేనేజర్ దుహిత, మిలిత మేనేజర్ జయశ్రీ సమన్వయపరిచారు.కార్యకర్తలు శేట్టిపల్లెప్ప, ముత్యాలప్ప, గంగాధర్, సునదమ్మ, కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ మరియు రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# రైతు ఉత్పత్తి దారుల సంస్థల, బోర్డు ఆఫ్ డైరెక్టర్లకు డిజిటల్ గ్రీన్ ఆధ్వర్యంలో టెక్నాలజీ పైన శిక్షణ



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : కళ్యాణదుర్గం రీజియన్ లో వున్నా 08 ఎఫ్ పిఓలకు ఏఎఫ్ ఎకలాజీ ఫీల్డ్ ఆఫీస్ బెళుగుప్ప నందు టెక్నాలజి పైన శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమనికి డిజిటల్ గ్రీన్ నుంచి యశోద, ఎఫ్పిఒ మేనేజర్ రమేష్, మరియు ఎఫ్ పిఓ సీఈఓ, బి ఓ డి లు హాజరువడం జరిగింది. ముందుగా ఫార్మర్. చాట్ యాప్ రైతు లకు ఏ విధంగా ఉపయోగపడుతుంది, ఈ యాప్ లో మొత్తం వాటాదారుల వివరాలు ఏ విధంగా ఉంటాయి. మొత్తం ఎంత వాటాదనము వుంది. అదేవిధంగా ఎంత మంది వాటాదారులు ఎఫ్ పి ఓలో వస్తువులు కొంటున్నారు. ఎఫ్ పి ఓ లో స్టాక్ ఎంత వుంది. ఎఫ్ పి ఓ లో రైతులుకు కావాల్సిన వస్తువులు ఏవిధంగా ఆర్డర్ చేసుకోవచ్చు. వాటదారుల వారిగా సంవత్సరం లో ఎంత వ్యాపారం చేశారు అనే వివరాలు యాప్ లో ఉంటాయి అని చెప్పడం జరిగింది. తరువాత ఎఫ్ పి ఓ ల ఇన్పుట్ ఔట్పుట్ వ్యాపారాలకు సంబంధించి ప్లానింగ్ చేయడం జరిగింది. రైతు అంగడి అభిరుద్ది కావాలి అంటే ఇంకా ఏ వస్తువులు రైతు అంగడి లో పెట్టాలి, పంటలు కొనుగోలు/అమ్మకాలు ఏవిధంగా చేస్తే ఎఫ్ పి ఓ లాభదయకంగా ఉంటాయని క్వశ్చన్ ఇవ్వడం జరిగింది. బి ఓ డి లు అందరూ ఇన్ పుట్ ఔట్ పుట్ ప్లానింగ్ చేయడంలో ఉత్సహంగా పాల్గొనడం జరిగింది. బిఓడి లే, చార్ట్ లో రాసి ప్రెజెంటేషన్ చేయడం జరిగింది. దానికి యశోద, రమేష్ అడిషనల్ గా కొన్ని సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. శిక్షణ కార్యక్రమం గురించి ఫీడ్ బ్యాక్ ఇచ్చి ముగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఈఓ లు హరీష్, రామకృష్ణ, మంజన్న, మనోజ్, అనసూయ, శ్రీదేవి, అనూష, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# వాజ్‌పేయి విగ్రహ ఆవిష్కరణను జయప్రదం చేయండి..

**ముస్లిం మైనారిటీ మత గురువు సయ్యద్ ఉమర్ ఫరూక్.**



ధర్మవరం రూరల్ మేజర్ న్యూస్ బీజీ మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహ ఆవిష్కరణ ఈనెల 11వ తేదీ ఉన్నందున ఆ కార్యక్రమాన్ని నియోజకవర్గ మైనార్టీలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ముస్లిం మత గురువు హజ్రత్ సయ్యద్ ఉమర్ ఫారూక్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాలేజీ సర్కిల్లో ఈ కార్యక్రమం ఉంటుందని, విగ్రహ ఆవిష్కరణ తో పాటు బాలుర కాలేజ్ గ్రౌండ్‌లో ప్రజా సమావేశం,బహిరంగా సభకు ముస్లిం మైనార్టీ లు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులు, విద్యార్థినులకు సైకిళ్ల పంపిణీ కార్యక్రమాలు అత్యంత భారీ స్థాయిలో నిర్వహించబడనున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా గౌరవ మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ డా. మోహన్ యాదవ్, మన గౌరవ శాసన సభ్యులు , రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ వారితో పాటు కేంద్ర మంత్రులు,రాష్ట్ర మంత్రులు,ప్రజాప్రతినిధులు, ఎన్‌డిఏ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారని తెలిపారు. కావున పెద్ద సంఖ్యలో ముస్లిం మైనార్టీలు ఈ కార్యక్రమానికి హాజరు అయ్యి ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు,..

# అటల్ - మోడీ సుపరిపాలన యాత్ర విజయవంతం చేయాలి

**అటల్ బిహారీ వాజ్పేయి విగ్రహావిష్కరణకు పెద్ద ఎత్తున తరలిరండి**
**బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య**



ఉరవకొండ, మేజర్ న్యూస్ : దివంగత భారత ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి పరిపాలన స్ఫూర్తిని యువతలో నింపేలా ఈ నెల 11 నుంచి 25 వరకు నిర్వహిస్తున్న అటల్ - మోడీ సుపరిపాలన యాత్రలో కూటమిలోని మూడు పార్టీల నేతలు పాల్గొని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య పిలుపునిచ్చారు. బుధవారం నియోజకవర్గ పరిధిలోని బెలుగుప్ప మండలంలో బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు దగ్గుపాటి సౌభాగ్య పర్యటించారు. మండల బిజెపి నాయకులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. అనంతపురం గుత్తి రోడ్డులో జరిగే అటల్ బిహారి వాజ్పేయి విగ్రహవిష్కరణకు పెద్ద ఎత్తున హాజరుకావాలని తెలిపారు. బిజెపి నాయకులతో మండల వ్యాప్తంగా అటల్ - మోడీ సుపరిపాలన యాత్ర కార్యక్రమానికి సంబంధించి ఆహ్వాన పత్రికలు, స్టిక్కర్లు పంపిణీ చేశారు. మండల కేంద్రంలో కూటమి నాయకులతో కలిసి పోస్టర్లను ఆవిష్కరించి, వారికి సాధర ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు పూజారి మధు, దగ్గుపాటి శ్రీరాములు, బిజెపి సీనియర్ నాయకులు రామలింగయ్య, తెదేపా జిల్లా కార్యదర్శి బోయ మల్లికార్జున, జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు అభిరామ్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విరూపాపల్లిలో వైసీపీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎన్నిక



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని విరూపాపల్లి గ్రామంలో వైస్సార్ గ్రామ కమిటీ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విరుపాపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులుగా బోయ సోమశేఖర్, ఉపాధ్యక్షులుగా హరిజన తిప్పేస్వామి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే రైతు విభాగం అధ్యక్షులుగా శ్యామ్ సుందర్ రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షులుగా బోయ మహాలక్ష్మి, యువజన విభాగం అధ్యక్షులుగా ఓబులప్ప మరియు సోషల్ మీడియా విభాగం అధ్యక్షులుగా మంజునాథ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# మెట్టును కలిసిన జిల్లా అధికార ప్రతినిధి ప్రియాంక అనుదీప్



కళ్యాణదుర్గం రూరల్, మేజర్ న్యూస్ : వైసిపి సమన్వయకర్త రాయదుర్గం ఇంచార్జ్ మెట్టు గోవింద్ రెడ్డిని అనంతపురం జిల్లా అధికార ప్రతినిధి ప్రియాంక అనుదీప్ బుధవారం మెట్టు గోవింద్ రెడ్డి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి ప్రియాంక అనుదీప్ మాట్లాడుతూ కళ్యాణదుర్గం పట్టణంలోని కోటి సంతకాల కార్యక్రమంలో మాజీ ఎంపీ తలారి రంగయ్యతో పాటు పాల్గొనాలని, అదేవిధంగా రాయదుర్గం పట్టణంలోని మెట్టు గోవింద్ రెడ్డితో కలిసి కార్యక్రమంలో పాల్గొనడం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. అనంతరం రాయదుర్గం ఇంచార్జ్ మెట్టు గోవిందరెడ్డి నివాసంలో మాజీ ఏపీ ఐసీసీ చైర్మన్ కు ఘన సన్మానం చేశారు.

# బాల్య వివాహ నిర్మూలనకు 100రోజులు జాతీయ ప్రచార కార్యక్రమం



కంబదూరు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ స్కూల్ నందు ముక్త భారత్ బాల్య వివాహ నిర్మూలనకు100 రోజుల ప్రోగ్రాంలో సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ బాలికలకు బాల్య వివాహాల గురించి తెలియజేస్తూ ఆడపిల్ల చదువుకి అవనికి వెలుగు తెలియజేస్తూ ఆడపిల్ల చదువుకుంటే అన్నింటిలోనూ ముందుంటుందని, సాధ్యం కానిధి ఏది లేదు అంటూ, ఆడపిల్లల చదువుతో అన్ని రంగాలలోనూ ముందుకు వెళ్లడానికి అవకాశం ఉంటుందని సిడిపిఓ పద్మావతి తెలియజేశారు. బాల్య వివాహం జరుగుతుందని తెలిసిన వెంటనే 1098 చైల్డ్ హెల్ప్ లైన్, 100 పోలీస్ హెల్ప్ లైన్, 181 మరియు 112 తెలియజేయాలని అంగన్వాడీ కార్యకర్తలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ పద్మజ, జడ్పీహెచ్ఎస్ హై స్కూల్ హెడ్మాస్టర్ అమర్నాథ్, స్టాఫ్ పిఈటి లలిత, స్కూల్ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మానవ హక్కుల దినోత్సవం



ఉరవకొండ, మేజర్ న్యూస్ : భారత సమాజంలో పౌరసత్వం, స్వేచ్ఛ అర్హత, బాధ్యతతో మన హక్కును మనం వినియోగించుకోవాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆదినారాయణ తెలిపారు. బుధవారం స్థానిక డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ ఆదినారాయణ అధ్యక్షతన, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు సిరాజ్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ మానవ హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని గుర్తు చేశారు. రాజనీతి శాస్త్రం శాఖ అధ్యక్షులు ఎం సిరాజ్ అలీ ఖాన్ మాట్లాడుతూ ఐక్యరాజ్యసమితి సభ్య దేశాలలో ప్యారిస్ నగరంలో జరిగిన సమావేశంలో 1948 డిసెంబర్ 10న మానవ హక్కులను వెల్లడించారని గుర్తు చేశారు. అర్థశాస్త్రం అధ్యాపకులు డాక్టర్ అయ్యన్న మాట్లాడుతూ స్వేచ్ఛ, సమానత్వం, హక్కుల గురించి విద్యార్థిని విద్యార్థులకు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చరిత్ర అధ్యాపకులు రమేష్, అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రక్కనే పేడ దిబ్బలు... రావంటే రావా జబ్బులు



బొమ్మనహల్, మేజర్ న్యూస్ : బొమ్మనహాళ్ మండలం కలవల్లి, బల్లలగుడం, గోవిందవాడ, బండూరు, కందె పల్లి, గ్రామపంచాయతీ పరిధిలోని ఈ గ్రామాలు రోడ్డు ప్రక్కనే పేడదిబ్బల వేయడంతో పలువురు రోగాలకు గురవుతున్నారు. సింగల్ రోడ్ లోనే పేడ దిబ్బలు రోడ్డుకు రెండు వైపుల వేయడంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. దీంతో ఎదురుగా వస్తున్న వాహనాలు సైడ్ ఇవ్వడంలో రోడ్డు తక్కువగా ఉండడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. ఈ పేడ దిబ్బలు స్కూల్ పక్కనే ఉండడంతో విద్యార్థులు దుర్వాసనకు గురవుతున్నారు. ఇంటిలో ఉన్న చెత్త చెదర పేడ, పశువుల గంజు వేయడంతో దుర్వాసన కంపు కొడుతుంది. పంచాయతీ అధికారులు గ్రామాల వైపు కన్నెత్తి కూడా చూడకపోవడంతో ఇష్టానుసారంగా చెత్తాచెదరం పారవేస్తున్నారు. దీంతో చుట్టుపక్కల ఇళ్లలో నివసిస్తున్న వారు అనారోగ్యం పాలవుతున్నారు. ఈ గ్రామాలలో ఇళ్ల ప్రక్కనే, రోడ్డు ప్రక్కన రాత్రిపూట మహిళలు మరుగుదొడ్లకు వెళ్లి అక్కడే లెట్రిన్ చేయడంతో దుర్వాసనతో వెదజల్లుతున్నది. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# వెంకటాద్రిపల్లికి నూతన బస్ సర్వీస్



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ఉరవకొండ నుండి వెంకటాద్రి పల్లి, విరుపాపల్లి మీదుగా కళ్యాణదుర్గం నూతన ఆర్టీసీ బస్సు సర్వీసు ప్రారంభమైంది. గత ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఇచ్చిన మాట మేరకు బుధవారం రోజున ఉరవకొండ నుండి బెలుగుప్ప, వెంకటాద్రి పల్లి, సీర్పి, విరుపా పల్లి, చాపిరి మీదుగా కళ్యాణదుర్గం సర్వీసును ఉదయం ప్రారంభించారు. ఈ బస్సును వెంకటాద్రి పల్లి గ్రామంలో గ్రామ పెద్దలు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు అందరూ కలిసి గ్రామంలో పూజా కార్యక్రమం చేసి స్వాగతం పలికి ప్రారంభించారు.

## కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి

# అనంత స్పందన

**ప్రజల సంతకాలే కూటమి ప్రభుత్వానికి ఉరితాళ్లు**

**అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో 84,339 సంతకాలు**

**ఈనెల 15న అనంతపురంలో భారీ ర్యాలీ**

**వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టీకరణ**

**ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కళ్లు తెరవాలి**

**వైసీపీ అనంతపురం జిల్లా పరిశీలకులు నరేష్‌రెడ్డి**

**వైసీపీ జిల్లా కార్యాలయానికి సంతకాల ప్రతులు**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల ప్రజా ఉద్యమానికి అపూర్వ స్పందన వచ్చిందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ప్రజలు చేసిన సంతకాలే కూటమి ప్రభుత్వానికి ఉరితాళ్లు అని అభివర్ణించారు. అక్టోబర్ 10వ తేదీన అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రారంభించిన కోటి సంతకాల సేకరణ విజయవంతంగా ముగిసింది. బుధవారం అనంత వెంకటరామిరెడ్డి క్యాంప్ కార్యాలయం నుంచి సంతకాల ప్రతులను వైసీపీ జిల్లా కార్యాలయానికి తరలించారు. ముందుగా క్యాంప్ కార్యాలయం వద్ద సంతకాల ప్రతులను ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బాక్సుల్లో ఉంచారు. ఆ తర్వాత ప్రత్యేక వాహనంలో వాటిని ఉంచి బైక్ ర్యాలీగా వెళ్లి వైసీపీ జిల్లా కార్యాలయం వద్దకు చేర్చారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోయినా ప్రజల పక్షాన ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై 18 నెలల్లోనే అనేక పోరాటాలు చేసినట్లు గుర్తు చేశారు. రైతు సమస్యలు, విద్యార్థి సమస్యలపై ఆందోళనలు చేసి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చామన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సీఎంగా ఉన్న సమయంలో విద్య, వైద్య రంగాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చారని తెలిపారు. కోవిడ్ వంటి పరిస్థితులు ఉన్నా 7 మెడికల్ కాలేజీలను పూర్తి చేసి వైసీపీ పాలనలోనే 5 కళాశాల్లో తరగతులు ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. మిగిలిన 10 మెడికల్ కళాశాలల నిర్మాణాలను 30 శాతం నుంచి 70 శాతం పూర్తి చేశామన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కాలేజీల



ప్రైవేటీకరణకు పూనుకుందని తెలిపారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి సంతకాల సేకరణ చేశారని, దీనికి అనూహ్యమైన స్పందన వచ్చిందన్నారు. రాష్ట్రంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 60 వేల సంతకాలు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ప్రజల నుంచే కాకుండా గత ఎన్నికల్లో కూటమికి ఓటు వేసిన వాళ్లు కూడా సంతకాల సేకరణలో భాగస్వాములయ్యారని తెలిపారు. అనంతపురం అర్బన్ అసెంబ్లీ నియోజకవర్గంలో 84,339 సంతకాలు సేకరించామని, వాటన్నింటినీ డిజిటలైజ్ చేసినట్లు చెప్పారు. వైసీపీ కార్యకర్తలందరికీ ధన్యవాదాలు, అభినందనలు తెలియజేశారు. ప్రజా స్పందనను చూసి ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరచి ప్రైవేటీకరణ నిర్ణయాన్ని విరమించుకోవాలని తెలిపారు. నియోజకవర్గాల వారీగా వచ్చిన సంతకాల ప్రతులను జిల్లా కేంద్రంలోని వైసీపీ కార్యాలయం వద్దకు చేర్చి ఈనెల 15వ తేదీన అనంతపురంలో భారీ ర్యాలీ చేపట్టనున్నట్లు అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. ఆ తర్వాత వైసీపీ రాష్ట్ర కార్యాలయానికి ప్రత్యేక వాహనాల్లో వాటిని తరలిస్తామన్నారు. ఈనెల 17వ తేదీన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో గవర్నర్‌ను కలిసి సంతకాల ప్రతులను అందిస్తామని చెప్పారు. ప్రభుత్వం దిగివచ్చేలా ఈనెల 15వ తేదీన అనంతపురంలో ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. వైసీపీ అనంతపురం జిల్లా పరిశీలకులు నరేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన సంతకాల సేకరణకు అడుగడుగునా ఆంక్షలు విధించారన్నారు. వైసీపీ కార్యకర్తలను బెదిరించినా వెనకడుగు వేయలేదని తెలిపారు. ప్రజలు పెద్ద ఎత్తున సంతకాలు చేశారన్నారు. అనంతపురం అసెంబ్లీ నియోజకవర్గంలో టార్గెట్‌కు మించి సంతకాలు చేశారని, ప్రజల మద్దతుతోనే ఇదంతా సాధ్యమైందని తెలిపారు. ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని తక్షణం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం, వైసిపి రాష్ట్ర కార్యదర్శి బీసీ రమేష్ గౌడ్, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## టిడిపి నాయకులను పరామర్శించిన ఎమ్మెల్యే కందికుంట



**తనకల్లు, మేజర్ న్యూస్:** తనకల్లు గ్రామ పంచాయతీ అధ్యక్షుడు దేశాయి హరినాథ్ రెడ్డి, తనకల్లు మార్కెట్ యార్డ్ చైర్మన్ భర్త జయ కుమార్ నాయక్ రోడ్డు ప్రమాదం లో గాయపడి ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న వారి నివాసాలకు బుధవారం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ వెళ్ళి పరామర్శించి వారి ఆరోగ్య, యోగ క్షేమాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. అనంతరం పోమేనాయక్ తాండకు చెందిన టీడీపీ కార్యకర్త రమణ నాయక్ రోడ్డు ప్రమాదంలో ఇటీవల మరణించడంతో వారి నివాసానికి వెళ్లి చిత్ర పటానికి శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యంగా ఉండాలని అండగా ఉంటామని ఎమ్మెల్యే కందికుంట భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి, మాజీ కన్వీనర్ శంకర్ నాయుడు, పెద్ద కడపలవారి పల్లి సొసైటీ అధ్యక్షులు రాజారెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈశ్వర్రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షుడు బాగేపల్లి చలపతి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దండువారిపల్లి ఆనందరెడ్డి, గేమేనాయక్ తండా గ్రామ సర్పంచ్ భర్త, సొసైటీ డైరెక్టర్ ఉత్తన్న నాయక్, మాజీ సర్పంచ్ గోవిందు, తెలుగుదేశం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు సోంపాలెం నాగభూషణం, శ్రీధర్ రెడ్డి, శ్రీరాముల నాయక్ ఎస్టి సెల్ శంకర్ నాయక్, మహేష్ నాయక్, బాలాజీ నాయక్, హరినాయక్, జనార్ధన్ నాయక్, బాలినేని రవి, శ్రీనివాసులు కమ తంపల్లి నాగరాజు , శ్రీనివాసులు, రెడ్డిఖాన్ నాగరాజు వెంక టేశు గంగులప్ప తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వాటర్‌షెడ్ మహోత్సవం




**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** మండలంలోని స్థానిక పీహెచ్‌సీ కేంద్రం, మండెంవారిపల్లి గ్రామంలో వాటర్‌షెడ్ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి, పరిసరాలను శుభ్రపరచడం జరిగింది. ఈ సందర్భంగా ఏపిడీ కృష్ణ చైతన్య మాట్లాడుతూ, గత ఐదు సంవత్సరాల్లో రెండు కోట్ల 15 లక్షల రూపాయల నిధులతో వాటర్‌షెడ్ నిర్మాణ పనులు పూర్తి చేసి, వీటిని ప్రజలకు అంకితం చేస్తున్నట్లు చెప్పారు. అలాగే, వివిధ నూతన కార్యక్రమాలకు భూమి పూజ నిర్వహించబడిందని తెలిపారు. కార్యక్రమంలో పీఓ రవీంద్ర రెడ్డి, ఐ అండ్ సీబి భాస్కర్, టిఓ శ్రీనివాసులు, వాటర్ షెడ్ చైర్మన్ పాలగిరి భాష, టిడిపి క్లస్టర్ ఇంచార్జ్ దండే రవిశంకర్, డాక్టర్ ఆనంద వర్ధన్, ఫయాజ్, శ్రీనివాసులు, దండోరా రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.



## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం..

### హాజరైన వైఎస్సార్సీపీ నాయకులు.

**మడకశిర,మేజర్ న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్షురాలు మాజీ మంత్రి ఉషాశ్రీ చరణ్ ఆదేశాల మేరకు స్థానిక పట్టణంలో ఉన్న వైయస్సార్ సర్కిల్ వద్ద బుధవారం హిందూపురం పార్లమెంట్ పరిశీలకులు రమేష్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త ఈరలక్కప్ప ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నాయకులు నిరసన కార్యక్రమం, కోటి సంతకాల కార్యక్రమం లో భాగంగా గత రెండు నెలల నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉద్యమంలో భాగంగా నియోజకవర్గ ప్రజల నుండి సేకరించిన కరపత్రాలను బుధవారం మడకశిర నుండి జిల్లా కేంద్రానికి తరలించారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హలుకూరు కాంతరాజు,,రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు రాష్ట్ర కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి ,శ్రీ సత్యసాయి జిల్లా ప్రధాన కార్యదర్శి జి బి శివకుమార్ ,శ్రీ సత్య సాయి జిల్లా అధికార ప్రతినిధి ఆనంద్ రంగారెడ్డి ,జిల్లా ఎస్సీసెల్ విభాగం అధ్యక్షులు నరసింహా మూర్తి, ఎస్సీ సెల్ సెక్రెటరీ నారాయణ, మండల కన్వీనర్ లు రామిరెడ్డి, త్రిలోకనాథ్, ఎస్సీ సెల్ తాలూకా అధ్యక్షుడు ఉప్పరపల్లి శివన్న,మాజీ సర్పంచ్ పేలుబండ ప్రసాద్, ఉదుగురు ఆటో తిప్పయ్య, వీరాపురం సురేష్, చిట్నడుకు రాజేష్, మల్లికార్జున,మారుతి ప్రసాద్,రంగనాథ, చేతన్ గౌడ, పంచాయతీ కన్వీనర్లు, ఎంపీటీసీ, సర్పంచ్ లు, వార్డుమెంబెర్స్, వైయస్సార్సీపి కార్యకర్తలు,నాయకులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## సిపిఐ శత వార్షికోత్సవాలకు తరలిరండి

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జగదీష్ పిలుపు

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** వంద సంవత్సరాలు పూర్తి చేసుకుని కార్మిక , కర్షక, బడుగు బలహీన వర్గాల పక్షాన ఉద్యమాలు కొనసాగిస్తున్న భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శత వార్షికోత్సవాలు గురువారం అనంతపురం కేంద్రంలో నిర్వహిస్తున్న వేడుకలకు వామపక్ష భావజాలం కలిగిన ప్రతి ఒక్కరూ తరలి రావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నేడు నగరంలోనీ లలిత కళా పరిషత్ ప్రాంగణంలో జరిగే సిపిఐ భహిరంగ సభ , కమ్యూనిస్టు పార్టీ బలోపేతం కోసం సమాజ శ్రేయస్సు కొరకు శ్రమించిన వారిని స్మరించుకుంటూ ఆ అమరవీరుల కుటుంబాలను గౌరవంగా సన్మాన కార్యక్రమాన్ని అనంతపురం జిల్లా సిపిఐ ఆద్వర్యంలో చేపడుతున్న కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, జాతీయ కార్యదర్శి కె.రామకృష్ణ, రాష్ట్ర కార్యదర్శి జి.ఈశ్వరయ్య పాల్గొంటున్నారని జగదీష్ తెలిపారు. భారతకమ్యూనిస్టు పార్టీ స్వాతంత్ర్య పోరాటంలో అగ్ర భాగాన నిలిచి అనేక మంది ప్రాణ త్యాగాలు చేశారని స్వాతంత్ర్య అనంతరం కమ్యూనిస్టు పార్టీ అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. గ్రామ గ్రామాన పేదల పక్షాన పోరాటాల నిర్వహిస్తూ ప్రభుత్వాలకు ప్రజలకు అనుసంధానంగా కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు పని చేశారన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం మనుగడకోసం, స్వతంత్ర భారత దేశం కోసం అనేక మంది జైళ్ల కు వెళ్లారన్నారు. అనేక త్యాగాలు చేసిన మహనీయుల సన్మాన కార్యక్రమం లో సిపిఐ శ్రేణులు పాల్గొనాలని జగదీష్ కోరారు. ఈవిలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి, జిల్లా సహాయ కార్యదర్శి చిరుతల మల్లికార్జున, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామకృష్ణ, తలారి నారాయణస్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు సి.లింగమయ్య, శ్రీశైలం రాజేష్ గౌడ్,ఈ.కుళ్లాయిస్వామి, నగర సహాయ కార్యదర్శి వి.కృష్ణుడు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు హనుమంతు రాయుడు పాల్గొన్నారు.

## నియోజకవర్గ రోడ్లకు మహర్దశ.

### మండల కన్వీనర్ కళ్ళు మరినాగరాజు.



**మడకశిర, మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అదేవిధంగా విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో నియోజకవర్గంలో 11 కోట్ల 31 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు,బిటి రోడ్లు ఏర్పాటు చేస్తున్నామని, అందుకు సంబంధించి జీవో ప్రభుత్వం విడుదల చేయడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని మండల కన్వీనర్ కళ్ళు మరి నాగరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కల్లుమర్రి పంచాయతీ ఎల్లోటి గ్రామం కు వెళ్ళుటకు సుమారు 8 సంవత్సరాల నుంచి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ విషయంపై ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి దృష్టికి తీసుకు వెళ్లడంతో వారు ఈ విషయంపై వెంటనే స్పందించి ఎల్లోటి గ్రామం రోడ్డుకు 1.77 కోట్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజుకు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి కల్లుమర్రి పంచాయతీ ఎల్లోటి గ్రామ ప్రజలు తరపున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




# ఫ్లోరైడ్ రహితనీటినే తాగాలి

**నీరుశుద్ధి-ఆరోగ్యం వృద్ధిలో నాబార్డ్ కోఆర్డినేటర్ పిలుపు.**

**కుందుర్పి(మేజర్ న్యూస్) :** ప్రజలందరూ శుద్ధనీరు సేవించి ఆరోగ్యంగా ఉండాలని నాబార్డ్ వాటర్షెడ్ కోఆర్డినేటర్ రామయ్యశెట్టి పేర్కొన్నారు. మండలపరిధిలోని ఆపిలేపల్లి గ్రామపంచాయతీలో మందలపల్లి గ్రామంలో నాబార్డ్ వాటర్ షెడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్ ను నాబార్డు కోఆర్డినేటర్ రామయ్యశెట్టి బుధువారం సందర్శించారు. గ్రామసర్పంచ్ హసీనాబిఆథావులా ఆధ్వర్యంలో నీరుశుద్ధి- ఆరోగ్యంవృద్ధి అనేఅంశం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు ఈ కార్యక్రమంలోముఖ్యఅతిథి నాబార్డు కోఆర్డినేటర్ మాట్లాడుతూ రామయ్యశెట్టి ముఖ్యంగా గ్రామంలో ఫ్లోరైడ్ శాతం ఎక్కువఉండడం వలన అనేకరకాల జబ్బులు కీళ్ల, ఒళ్ళునొప్పు లుతో పాటు అనేక రకాల జబ్బులు రావడం జరుగుతుంది. అందుకె నాబార్డ్ వాటర్షెడ్ ప్రాజెక్టువారు ఏర్పాటుచేసిన ఆర్ ఓప్లాంట్ లో గ్రామప్రజలందరూ నీరు తాగి వారిఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. సమావేశానికి ముందు ప్రధాన విధులు గుండా ర్యాలీ నిర్వహించి మానవహారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు సునీత,స్కూల్ కమిటీ సభ్యులు,రైతులు,నాబార్డ్ వాటర్షెడ్ సిబ్బంది అనిల్ రెడ్డి, రామకృష్ణ,తిప్పేస్వామి, సీఆర్డీఏ ప్రాజెక్ట్ రామాంజనేయులు మరియు వాటర్షెడ్ కమిటీ చైర్మన్ తిప్పేస్వామి గ్రామప్రజలు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో వైద్యరంగం నిర్వీర్యం

**వైఎస్ జగన్ హయాంలో విద్య, వైద్యరంగానికి పెద్దపీట**

**జిల్లా కేంద్రానికి సంతకాల ప్రతుల తరలింపు**

**ర్యాలీని ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు అనంత, సమన్వయకర్త మెట్టు**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** కూటమి పాలనలో వైద్యరంగం నిర్వీర్యం అయిందని వైకాపా జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, నియోజకవర్గ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆరోపించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ విజయవంతంగా ముగిసిన సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం చేపట్టిన ర్యాలీకి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి, జిల్లా పరిశీలకులు నరేష్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు ఎల్ఎం మోహన్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా సమన్వయకర్త మెట్టు తో పాటు ముఖ్య అతిథులు మాట్లాడారు. 14ఏళ్లు ముఖ్యమంత్రి అని గొప్పలు చెప్పుకుంటున్న చంద్రబాబు తన హయాంలో ఒక్క మెడికల్ కళాశాలను రాష్ట్రానికి తీసుకురాలేదన్నారు. పేదింటి పిల్లలకు వైద్యవిద్య అందని ద్రాక్షలా మారకూడదని వైఎస్ జగన్ తన ఐదేళ్ల పాలనలో 17 మెడికల్ కళాశాలల ఏర్పాటు ద్వారా వైద్యరంగానికి పెద్దపీట వేశారన్నారు. తద్వారా ఆసుపత్రుల్లో పూర్తి స్థాయిలో వైద్యుల కొరతను తీర్చడం తో పాటు, నిరుపేదలకు నాణ్యమైన ప్రభుత్వ వైద్యం అందించాలని సదుద్దేశ్యంతో 7 కళాశాలలను నిర్మాణాలు పూర్తి చేయగా, మిగిలినవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. చంద్రబాబు అధికారంలోకి రాగానే మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడానికి జీఓ తెచ్చి, పేదింటి విద్యార్థుల వైద్యవిద్య కలను కాలరాశాడని ఆరోపించారు. దాన్ని వ్యతిరేకిస్తూ వైకాపా చేపట్టిన కోటి సంతకాల సేకరణకు రాష్ట్ర వ్యాప్తంగా అనూహ్య స్పందన లభించిందన్నారు. అందులో భాగంగా జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో 60 వేలకు పైగా సంతకాల సేకరణ జరిగిందన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలో 65వేల సంతకాల సేకరణ జరిగినట్లు తెలిపారు. ప్రజలు స్వచ్ఛందంగా తరలివచ్చి చేసిన సంతకాలే కూటమి ప్రభుత్వానికి ఉరితాళ్లుగా మారనున్నాయని వారు హెచ్చరించారు. సంతకాలు చేసిన ప్రతులు జిల్లా కేంద్రానికి పంపే క్రమంలో మెట్టు గోవిందరెడ్డి క్యాంపు కార్యాలయం నుండి వినాయకసర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. తదనంతరం ప్రతులను జిల్లా పార్టీ కార్యాలయానికి వాహనంలో తరలించారు. సంతకాల సేకరణకు సహకరించిన వైఎస్సార్సీపీ శ్రేణులకు మెట్టు గోవిందరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈసీ సభ్యులు గౌని ఉపేంద్ర రెడ్డి, పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీలు మెట్టు విశ్వనాథ్ రెడ్డి, కె.ఉషారాణి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మారెంపల్లి మారెన్న, చేనేత విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొరాళు శివ, మున్సిపల్ చేర్ పర్సన్ పొరాళు శిల్ప, పట్టణ, మండల కన్వీనర్లు మేకల శ్రీనివాసులు, రామాంజినేయులు, గౌని కాంతారెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, బ్రహ్మానందరెడ్డి తో పాటు సీనియర్ నాయకులు వీరభద్రారెడ్డి, అంపారెడ్డి, గెణిగెర నాగిరెడ్డి, శివారెడ్డి ,ఎంద్రకాయల వంద్రప్ప, వైస్ ఎంపీపీ అరుణ్ కుమార్, జడ్పీటీసీలు, కౌన్సిలర్లు , ఎంపీటీసీలు, సర్పంచ్ లు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# హిందూసమ్మేళనం విజయవంతం చేయండి

**భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి**

**కాపు ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** ఈనెల 13వ తేదీన రాయదుర్గం పట్టణంలో నిర్వహించే "హిందూ సమ్మేళనం" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమవిజయవంతం కోసం ఆయన ఆధ్వర్యంలో బుధవారం యువకులు పట్టణంలో ఉత్సాహంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ శాంతినగర్ నుండి వినాయక సర్కిల్ మీదుగా పాతబస్టాండ్, లక్ష్మీబజార్, కణేకల్లు రోడ్డు మీదుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ హిందూత్వం మతం కాదని, అది ఓ సనాతన ధర్మమన్నారు. కావున ప్రతి హిందువు హిందూ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అంబాజిరావు, బోర్వెల్ నాగిరెడ్డి, డాక్టర్ మల్లి, కౌన్సిలర్లు డిష్ గోవిందు, పెద్ద వన్నూరప్ప, షబ్బీర్ మరియు నాయకులు కల్యాం సురేష్ జకాతి కృష్ణ, ఏటూరి మహేష్. కనందుల కుమార్, శ్రీనివాసులు, వాల్మీకి పవన్ కుమార్ తో పాటు హిందూ సమాజ నాయకులు, పెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# స్క్రబ్ టైఫస్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : వైద్య అధికారులు సూచన

**గుమ్మగట్ట , మేజర్ న్యూస్:** పొదలు, గడ్డి ప్రాంతాల్లో ఉండే చిన్న పురుగు చిగ్గర్ మైట్ కాటు వల్ల వచ్చే ప్రమాదకర వ్యాధి స్క్రబ్ టైఫస్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఈ వ్యాధిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయానికి దారి తీసే అవకాశం ఉందని, అయితే సరైన సమయంలో గుర్తించి చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం కావచ్చని ఎమ్మార్వో రజక్ వలి ఎంపీడీవో జయరాం ఆర్ఐ రామాంజనేయులు ,గుమ్మగట్ట వైద్యాధికారి డా. రమేష్ , డా. సందేశ్, మలేరియా సబ్ యూనిట్ అధికారి నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. గుమ్మగట్ట మండలంలోని తాళ్ళకెర గ్రామంలో స్క్రబ్ టైఫస్ కేసు నమోదు కావడంతో అప్రమత్తమైన అధికారులు గ్రామంలో పర్యటించి నివారణ చర్యలు చేపట్టారు. గ్రామమంతా మలేథియాన్ కీటకనాశక మందుతో పిచికారీ నిర్వహించారు. వైద్యులు వివరించిన మేరకు, చిగ్గర్ మైట్ కాటు వేసిన చోట చాలా మందిలో నల్లని మచ్చ కనిపిస్తుందని, దీనిని ఎస్కార్ ఎస్చర్ అని పిలుస్తారని తెలిపారు. ఇదే స్క్రబ్ టైఫస్‌కు ముఖ్య లక్షణమని అన్నారు. అకస్మాత్తుగా ప్రారంభమయ్యే అధిక జ్వరం, తలనొప్పి, శరీర నొప్పులు, తీవ్రమైన అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయని, కొందరిలో చర్మంపై దద్దుర్లు, లింఫ్ గ్రంథుల వాపు ఉండవచ్చని చెప్పారు. సమయానికి చికిత్స తీసుకోకపోతే ఈ వ్యాధి ఊపిరితిత్తులు, మెదడు, కిడ్నీలపై ప్రభావం చూపి ప్రాణాపాయానికి దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అయితే ఇది బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్ కావడం వల్ల, ప్రారంభ దశలో గుర్తిస్తే యాంటీబయాటిక్స్ ద్వారా పూర్తిగా నయం చేయవచ్చని వైద్యులు స్పష్టం చేశారు. జ్వరం తగ్గిన తరువాత కూడా డాక్టర్ సూచించిన పూర్తి మందుల కోర్సును తప్పనిసరిగా పూర్తి చేయాలని తెలిపారు.నివారణ చర్యలుగా పొదలు, అడవి అంచులు లేదా గడ్డి ఎక్కువగా ఉండే ప్రాంతాలకు వెళ్లేటప్పుడు కాళ్లు, చేతులు పూర్తిగా కవర్ అయ్యే దుస్తులు ధరించాలని సూచించారు. ఇంటి చుట్టూ గడ్డి, పొదలు పెరగకుండా చూసుకోవాలని, బయట నుంచి వచ్చిన వెంటనే స్నానం చేసి బట్టలు మార్చుకోవడం మంచిదని తెలిపారు. అలాగే పురుగులు కుట్టకుండా ఉండేందుకు ఇన్సెక్ట్ రిపెల్లెంట్స్ వాడవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఏం ఎల్ హెచ్ పీ లు, ఏ ఎన్ ఎం , మలేరియా హెల్త్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.



# వెంకటరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె



**అమడగూరు, మేజర్ న్యూస్ :** మండలంలోని సోలకుంట్ల కు చెందిన ర్ వెంకటరెడ్డి తల్లి సుభద్రమ్మ ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి బుధవారం పరామర్శించి, సుభద్రమ్మ వైకుంఠ సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరితో పాటు మాజీ మంత్రి సోదరుడు పల్లె చంద్ర శేఖర్ రెడ్డి, కన్వీనర్ గోపాల్ రెడ్డి, తదితర కుటుంబ సభ్యులు బంధువులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజా ఆహ్వాన సమావేశం నిర్వహించిన టిడిపి మండల అధ్యక్షుడు సుంకిరెడి



**పెద్దవడుగూరు మేజర్ న్యూస్ :** పెద్దవడుగూరు టిడిపి మండల అధ్యక్షుడు సుంకిరెడ్డి ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ అనంతపురం జిల్లాలో అటల్ బిహారి వాజ్ పేయి విగ్ర ఆవిష్కరణ కార్యక్రమం కు జనసేకరణ ఆహ్వాన కొరకు ప్రజా ఆహ్వాన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయలసీమ బిజెకెఎమ్ జోనల్ ఇంచార్జ్ తెగదొడ్డి తిమ్మారెడ్డి హాజరు అయినా సందర్భంగా పలువురు రైతులు కలిసి వారి సమస్యల పరిష్కార కోసం కిసాన్ మోర్చా రాయలసీమ జోన్ ఇన్చార్జి సహాయం కోరడం జరిగింది.వారి సమస్యలు ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గం కోసం ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం తెగదొడ్డి తిమ్మారెడ్డి ని నాయకులు కార్యకర్తలు రైతులు కలిసి సన్మానించి అభినందనలు తెలియజేశారు.

# భూకబ్జాదారుల నుండి ప్రభుత్వ భూములను కాపాడండి



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** భూ కబ్జాదారుల నుండి ప్రభుత్వ భూ ములను కాపాడాలని సిపి ఐ నాయకులు కలెక్టర్లను కోరారు. గుంతకల్ పట్టణం స్థానిక డి.ఆర్.ఎం ఆఫీస్ దగ్గర జిల్లా కలెక్టర్ ఆనంద్ కు సిపిఐ నాయకులు బుధవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బి.గోవిం ద్ మాట్లాడుతూ.. గుంతకల్ పట్టణంలోని స్థానిక హనుమాన సర్కిల్ నందు కోట్ల రూపాయలు విలువచేసే భూములను సర్వే నెంబర్.424/బి, 412-2 లలో 54 సెంట్లు స్థలమును భూకబ్జాదారులు ప్రభుత్వ యొక్క భూమినను అక్రమంగా కంచెలు వేసి ఆక్రమించడం జరిగింది. కావున ప్రభుత్వ స్థలాలు కబ్జాలకు గురికాకుండా స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, నిధులతో సబ్ రిజిస్టర్ కా ర్యాలయం అదేవిధంగా జీఎస్టీ కార్యాలయంలో నిర్మిస్తే ప్రభుత్వానికి ఆదాయం ఉంటుంది ప్రభుత్వ ఆస్తులను కాపాడినట్లు ఉంటుంది కావున తమరు వెంటనే స్పందించి ఈ ప్రభుత్వ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వీరభద్ర స్వామి ఏఐటి యుసి జిల్లా నాయకులు బి.మహేష్ సిపిఐ పట్టణ ప్రధాన కార్యదర్శి ఎస్.గోపీ నాథ్ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి.గౌస్ తదితరులు పాల్గొన్నారు.




## ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలి..

### యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్య డిమాండ్

**డీఈవో కార్యాలయం ఎదుట యుటిఎఫ్ నిరసన**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులను టెట్ నుండి మినహాయించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గోవిందరాజులు, లింగమయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక డిఇఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. టెట్ తప్పనిసరి చేస్తూ 2025 సెప్టెంబర్ 1వ తేదీన సుప్రీం కోర్ట్ వెలువరించిన తీర్పు ప్రాస్పెక్టివ్ గా కాకుండా రిట్రాస్పెక్టివ్ గా వర్తించే విధంగా ఉన్నందున రాష్ట్రంలో దాదాపు లక్ష మంది ఉపాధ్యాయుల భవితవ్యం ప్రమాదంలో పడిందన్నారు. సమస్య పరిష్కారమయ్యే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శులు అర్జున్, ప్రమీలమ్మ, సుబ్బరాయుడు, ఆడిట్ కన్వీనర్ చంద్రమోహన్, శ్రీనివాసులు, మల్లికార్జున, రమేష్, సీనియర్ నాయకులు కోటేశ్వరప్ప, సాంసన్, తిమ్మప్ప, బాలసుబ్రమణ్యం, ఓబుళపతి, దస్తగిరి, నాగేంద్ర, ఆదిశేషులు తదితరులు పాల్గొన్నారు.

## అటల్, మోడీ, సుపరిపాలన యాత్ర పోస్టర్స్ విడుదల..



**కూడేరు మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ కూడేరు మండల కమిటీ అధ్యక్షులు నాగరాజు, ఇంచార్జ్ చావన్ రంజిత్ కుమార్ నాయక్,జనసేన మండల అధ్యక్షులు నగేష్ ఆధ్వర్యంలో అటల్,మోడీ సుపరిపరిపాలన యాత్ర ఎన్డీఏ కూటమి నాయకుల సారథ్యంలో, జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ సూచనల మేరకు కూ దేరు మండలం యందు గోడ పత్రికలో విడుదల చేయడం జరిగింది. అటల్ మోడీ సుపరిపాలన యాత్ర డిసెంబర్ 11వ తేదీ నుండి 25వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఎన్డీఏ కూటమి నాయకులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యేలు మంత్రులతో సహా కూటమి పార్టీల నాయకులు ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని. అలాగే అనంతపురం యందు మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీవాజ్పేయి శతజయంతిని పురస్కరించుకొని విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొనాలని, బిజెపి ఇంచార్జ్ జవాన్ రంజిత్ కుమార్ నాయక్ ఎన్డీఏ కూటమి నాయకులను కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు మండల అధ్యక్షులు నాగరాజు, జనసేన మండల అధ్యక్షులు నాగేష్, కోర్రకోడు గోపాల్, రామాంజనేయులు, సీనియర్ నాయకులు నారాయణపురం రామాంజనేయులు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు వెంకటేష్ నాయక్,దళిత మోర్చా నాయకులు శ్రీనివాసులు, బాలకృష్ణ, సోషల్ మీడియా ఇన్ఛార్జ్ ఎర్రి స్వామి, హనుమంత్ రెడ్డి, తదితరులు గోడపత్రులను విడుదల చేశారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ...

### వైసిపి ఆధ్వర్యంలో 50,000 సంతకాలు సేకరణ....



**హిందూపురం టౌన్ మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం చేపడుతున్న మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తలపెట్టిన “కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా హిందూపురం లో 50,000 సంతకాలు సేకరించి, ఆ ప్రతులను (200 బుక్కు లను) జిల్లా కేంద్రానికి జెండా ఊపి పంపిన హిందూపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ దీపికా వేణు రెడ్డి పార్లమెంట్ పరిశీలకులు రమేష్ రెడ్డి, అసెంబ్లీ పరిశీలకులు ఫయాజ్ భాషా రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి చౌళూరు మధుమతి రెడ్డి .ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, మండల కన్వీనర్లు, పార్టీ అనుబంధ విభాగం నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.







## విద్యారంగ పరిరక్షణకై ఉద్యమిద్దాం..

### ఘనంగా ప్రారంభమైన ఏ.ఐ.యస్.బి రాష్ట్ర మహాసభలు

**జిల్లా ప్రధాన కార్యదర్శి పృథ్వి ఆధ్వర్యంలో ఏకమైన విద్యార్థి లోకం..**

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్:** అఖిల భారత విద్యార్థి బ్లాక్ ఏ.ఐ.ఎస్. బి 3వ రాష్ట్ర మహాసభలు అనంతపురం నగర వేదికగా ఘనంగా ప్రారంభమయ్యాయి. బుధవారము ఆర్ట్స్ కళాశాల నుండి లలిత కళా పరిషత్ వరకు భారీ ర్యాలీ చేపట్టిన అనంతరం లలిత కళా పరిషత్ లో బహిరంగ సభ నిర్వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి ఆధ్వర్యంలో విద్యార్థి లోకం ఏకమైంది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. వి. సుందర రామ రాజు, అఖిల భారత విద్యార్థి బ్లాక్ జాతీయ కన్వీనర్ జాల జయవర్ధన్ , ఏ. ఐ. యస్. బి అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి పృద్వి మాట్లాడుతూ.. సమాజంలో విద్యార్థి సంఘాల పాత్ర చాలా కీలకమైనదని, విద్యారంగ సమస్యల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాల పట్ల విద్యార్థి సంఘాల పోరాటాలు స్ఫూర్తిదాయకమని వారు పేర్కొన్నారు. విద్యార్థి సంఘాలు విద్యా సంస్థలకు విద్యార్థులకు ప్రభుత్వాలకు మధ్య వారధిలా పనిచేస్తూ నిత్యము విద్యారంగ సమస్యల పట్ల సమస్యల పోరాటాలు నిర్వహించడం హర్షనీయమని వారు కొనియాడారు.నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయాలతో ముందుకు సాగుతున్న అఖిల భారత విద్యార్థి బ్లాక్ సోషలిజం శాంతి అభ్యుదయం అని నినాదాలతో ముందుకు సాగుతున్న అఖిల భారత విద్యార్థి బ్లాక్ దేశవ్యాప్తంగా విద్యారంగ సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం లేక వచ్చిన తర్వాత విద్యార్థులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని వారు ఆరోపించారు. ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అధికారం లోకి రాకముందు పాదయాత్రలో విద్యార్థులకు నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను అమలు పరచడంలో పూర్తిగా వైఫల్యం చెందారని ఆరోపించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం విద్యార్థులకు నిరుద్యోగులకు ఇచ్చినట్లు హామీలను అమలు చేయకపోతే రాష్ట్ర అసెంబ్లీని ముట్టడించి విద్యార్థుల హక్కులను సాధించుకుంటామని పృథ్వి స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏ ఐ ఎస్ బి రాష్ట్ర నాయకులు సగిలి రాజేంద్రప్రసాద్, పోతులయ్య, చంద్రశేఖర్ రెడ్డి, టియుసిసి రాష్ట్ర నాయకులు రామచంద్ర, విజయ్, అనిల్, మహేష్ అన్ని జిల్లాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## చిన్న సన్నకారు రైతులు అగ్రిమెంట్ సాదా బైనామా కొనుగోలు భూములు రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు చేసుకోండి



**పరిగి మేజర్ న్యూస్:** ప్రభుత్వం 2024 జూన్ 15 వరకు జరిగిన కొనుగోళ్లను పరిగణనలోకి తీసుకుంటుంది. ఈ పథకం కింద అర్హులైన రైతులు 2027 డిసెంబర్ 31 లోపు దరఖాస్తు చేసుకోవచ్చు. శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశాల మేరకు పరిగి మండలం లోని చిన్న సన్నకారు రైతులు భూమి లావాదేవీలను అగ్రిమెంట్ మీద సాధ బైనామ మీద కొనుగోలు చేసిన డాక్యుమెంట్ క్రమబద్ధీకరణ చేసుకోవడం కోసం ప్రభుత్వం అవకాశం కల్పించింది గురువారం నుండి గ్రామ రెవెన్యూ అధికారుల ద్వారా గ్రామసభలను నిర్వహించడం జరుగుతుంది గ్రామాలలో దండోరా మూలకంగా తెలియజేయడం జరుగుతుంది రైతులు మీసేవ గ్రామ సచివాలయం ద్వారా దాఖలు చేసుకోవాలీ అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలోని పట్టా భూములకు మాత్రమే ఇది వర్తిస్తాయి ప్రభుత్వ భూములు అసైన్మెంట్ భూములకు ఈ ఉత్తర్వులు వర్తించవని బుధవారం ఒక ప్రకటనలో తాసిల్దార్ హసీనా సుల్తానా తెలిపారు.

## భారతరత్న అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా బహుజన చైతన్యవేదిక నివాళులు

**హిందూపురం అర్బన్ మేజర్ న్యూస్:** బహుజన చైతన్యవేదిక, వ్యవస్థాపక అధ్యక్షుడు హైకోర్ట్ అడ్వకేట్ శివరామ కృష్ణ ఆధ్వర్యంలో, భారత రాజ్యాంగ స్వయంకర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా ముంబైలోని అంబేద్కర్ చైత్యభూమి వద్ద నివాళులు అర్పించింది. అనంతరం అంబేద్కర్ యొక్క అధికార నివాస రాజగృహాన్ని సందర్శించారు.




## మారుమూల గ్రామాల రహదారులకు మహర్దశ



**చినగాని నరసింహ యాదవ్**

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** దశాబ్దాలుగా సరైన రహదారి సౌకర్యం లేక మారుమూల గ్రామాల ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించిన రాష్ట్ర విద్యా వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్. ధర్మవరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ కృషితో సుమారు 6 కోట్ల యాభై లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న రహదారుల నిర్మాణం కారణంగా గ్రామీణ రహదారులకు మహర్దశ పట్టనున్నట్లు, ప్రజల సమస్యలు పరిష్కారం కానున్నట్లు తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చినగాని నరసింహ యాదవ్ తెలిపారు. మండలంలో అత్యంత వెనుకబడిన ప్రాంతాలుగా గుర్తింపు పొందిన గ్రామాలలో ప్రజల సౌకర్యార్థం నూతన రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు అనుమతులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా మల్లేపల్లి క్రాస్ నుండి మద్దన్నగారిపల్లి వరకు, మద్దన్నగారి పల్లి క్రాస్ లోని ఆంజనేయస్వామి గుడి నుండి ఒడ్డు కింద తండా వరకు, దేవర గుడిపల్లి నుంచి కోటిరెడ్డిపల్లి , పి. కొట్టాల వరకు, మలక వేముల క్రాస్ నుండి సానివారిపల్లి వీరేపల్లి పేటల మీదుగా దేవర గుడిపల్లి క్రాస్ వరకు సుమారు 6 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో నూతన రహదారులకు ప్రభుత్వం అను మతులు లభించడం జరిగిందన్నారు. ఈ రహదారుల నిర్మాణం కారణంగా మారు మూల గ్రామాల అనుసంధానం పెరుగుతుం దని, రాకపోకలకు సౌకర్యంగా ఉంటుందని, తద్వారా గ్రామాల ఆర్థిక పురోభివృద్ధి, ప్రభుత్వం అందించే విద్యా వైద్య వంటి సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయన్నారు. మారుమూల గ్రామాల ప్రాంతాలకు నూతన రహదారులను మంజూరు చేయడం తో సంబంధిత గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ఉరవకొండ నియోజకవర్గం లో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో బుధవారం నియోజకవర్గ పరిశీలకుడు కునుదుల రమేష్ రెడ్డి పాల్గొన్నారు. వైయస్ జగన్, బొత్స సత్యనారాయణ పిలుపు మేరకు ప్రజల హక్కుల కోసం ఈ ఉద్యమం జరుగుతోందని ఆయన తెలిపారు. ప్రజలు పెద్ద సంఖ్యలో స్పందించి సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సామానవ్యకర్త వై. విశ్వేశ్వర్ రెడ్డి, యువ నాయకులు ప్రణయ రెడ్డి, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## ' సీమ మీదుగానేడు హైదరాబాద్- తిరుపతి మధ్య ప్రత్యేక రైలు..

**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** ప్రయాణీకుల రద్దీని దృష్టిలో ఉంచుకొని రైల్వేశాఖ నేడు (గురువారం) రాయలసీమ జిల్లాల మీదుగా హైదరాబాద్-గుంతకల్లు-తిరుపతి మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి. హైదరాబాద్ నుండి తిరుపతి వెళ్ళే నంబర్ 07690 ప్రత్యేక రైలు గురువారం మధ్యాహ్నం నుండి 01:30 గంటలకు హైదరాబాద్ నుండి బయలుదేరి,శుక్రవారం ఉదయం 06:40 గంటలకు తిరుపతి చేరుకుంటుంది.మార్గమధ్యంలో ఈరైలు బేగంపేట్,లింగంపల్లి, వికారాబాద్,తాండూరు,సేడం,యాద్గిర్,క్రిష్ణా,రాయచూరు,మంత్రాలయం,ఆదోని,గుంతకల్లు, గుత్తి,తాడిపత్రి,ఎర్రగుంట్ల,కడప, రాజంపేట, రేణిగుంట స్టేషన్లలో నిలుస్తోంది.చచచ

## వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు విరాళం అందించిన క్లస్టర్ ఇంచార్జ్ ఎంపీటీసీ సభ్యుడు తలారి గంగాధర్



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని దొడగట్ట గ్రామంలో నూతనంగా నిర్మించబోతున్న వాల్మీకి మహర్షి విగ్రహానికి ఏర్పాటుకు తమ వంతు సహకారంగా తెదేపా నాయకుడు, క్లస్టర్ ఇంచార్జ్ ఎంపిటిసి సభ్యుడు తలారి గంగాధర్ రూ. 10116 విరాళం అందించారు.. విరాళాన్ని వాల్మీకి పెద్దలు నాగలాపురం నారాయణస్వామి, మాజీ సర్పంచ్ దొడగట్ట రామాంజనేయులు , వాల్మీకి పెద్దలు తదితరులు పాల్గొన్నారు..

## రేషన్ షాప్ పై తనిఖీ నిర్వహించిన తహసిల్దార్: శ్రీధర్



**గుడిబండ మేజర్ న్యూస్:-** గుడిబండ మండలం పలారం పరిధిలో రేషన్ షాప్ పై నెంబర్ : 7 పై ,తహసిల్దార్ శ్రీధర్ వీఆర్వో రామప్ప తనిఖీ నిర్వహించారు, స్థానిక పెద్దలు,రేషన్ షాప్ డీలర్ రైస్ స్టాక్ ఎంత, రైస్ ఎంత వినియోగించారు వివరాలను రేషన్ డీలర్ తహసిల్దార్ కు తెలియజేశారు.

## షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి బుధవారం పర్యటించారు. పట్టణాభివృద్ధిలో భాగంగా జేసీ నాగిరెడ్డి మున్సిపల్ కాంప్లెక్స్ వెనుక షాపింగ్ రూముల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన శిలాఫలకం ఆవిష్కరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణాభివృద్ధి లక్ష్యంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. ఇందులో భాగంగా రూ.75 లక్షల వ్యయంతో షాపింగ్ రూముల నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ, మున్సిపల్ వైస్ చైర్మన్లు, టిడిపి కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## రైల్వే డివిజన్ లో మరో రెండు సెక్షన్లలో అందుబాటులో ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థ...

' **గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో మరో రెండుసెక్షన్లలో ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థను బుధవారం నుంచి అందుబాటులోకి తెచ్చినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.రైళ్ళ రాకపోకలు,సమయ పాలనలకు అంతరాయం ఏర్పడకుండా, రైల్వేశాఖ ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థను దశలవారీగా విస్తరిస్తుంది. ఇందులో భాగంగా ముంబై-చెన్నై-ముంబై ప్రధాన రైలు మార్గంలోని గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో మంత్రాలయం-ఈరన్నగల్లు-కోసిగి సెక్షన్లలో బుధవారం నుంచి ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థను అందుబాటులోకి తెచ్చింది.చచచ

## రైల్వే సమస్యలపై డి ఆర్ ఎం గుప్తాతో చర్చిస్తున్న జిల్లా కలెక్టర్ ఆనంద్



**గుంతకల్లు రైల్వే, మేజర్ న్యూస్:** దేశ ఆర్థిక వ్యవస్థలో ప్రధాన పాత్ర పోషించే పండ్లు, కూరగాయలు వంటి ఉద్యానవన పంటలు అనంతపురం జిల్లాలో దిగుబడి అధికంగా ఉండటంతోపాటు, ఉద్యాన పంటలకు దేశంలో డిమాండ్ అధికంగా ఉన్నందున దేశంలోని ప్రధాన నగరాలైన న్యూడిల్లీ, ముంబై,చెన్నై,కలకత్త వంటి నగరాలకు ఎగుమతులు చేసేందుకు కిసాన్ ప్రత్యేక రైలుసర్వీసులను నడపాలని జిల్లాకలెక్టర్ ఓ.అనంద్, డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తాను కోరారు. జిల్లాలో నెలకొన్న రైతు,రైల్వే సమస్యల పరిష్కారానికి సంబంధించి జిల్లా కలెక్టర్ ఆనంద్, డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తాతో బుధవారం సుదీర్ఘంగా చర్చలు జరిపారు. స్థానిక డి ఆర్ ఎం కార్యాలయానికి విచ్చేసిన కలెక్టర్ ఆనంద్ కు డి ఆర్ ఎం గుప్తా సాదర స్వాగతం పలికారు.కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్, ఎం ఆర్ ఓ రమాదేవి, మున్సిపల్ కమిషనర్ నయిమ్ అహ్మద్, వన్ టౌన్ సిఐ బి.మనోహర్ తదితరులు పాల్గొన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, సిబ్బంది, తెదేపా, జనసేన,భాజాపా, వివిధ పార్టీలకు చెందిన నాయకులు తదితరులు పాల్గొన్నారు.లిలి భూకబ్జాలపై కలెక్టర్ కు సి పి ఐ ఫిర్యాదు: పట్టణంలోని హనుమాన్ సర్కిల్ ప్రాంతంలో సర్వే నంబర్ 424/బి,412/-2 ల లోని ఖాళీగా ఉన్న 54 సెంట్ల ప్రభుత్వ భూమి కబ్జాలకు గురికాకుండా తగు తీసుకోవాలి అని కోరుతూ సిపిఐ పట్టణ సమితి కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించింది. ఖాళీగా ఉన్న ఈభూమిలో జి ఎస్ టి కార్యాలయం, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మిస్తే ప్రభుత్వానికి ఆదాయం ఉంటుందన్నారు. కావున ఈవిషయమై ఎం ఎల్ ఏ,ఎంపీ నిధులతో పనులను పూర్తి చేయాలని సి పి ఐ కలెక్టర్ కు అందజేసిన వినతిపత్రంలో పేర్కొంది. కలెక్టర్ తో కలిసిన వారిలో సి పి ఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్రస్వామి, నియోజకవర్గం నాయకులు గోవిందు,పట్టణ కార్యదర్శి ఎస్.గోపినాధ్,సహాయ కార్యదర్శి ఎస్ ఎండీ గౌస్, రూరల్ కార్యదర్శి పి.రాము రాయల్, సహాయ కార్యదర్శి రామాంజనేయులు, మండల కార్యదర్శి ఈశ్వరరాయ్య,సి పి ఐ ప్రతినిధులున్నారు.

## కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం




**రాయదుర్గం రూరల్ మేజర్ న్యూస్:** స్థానిక కేటీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల ఎన్ఎస్ఎస్ , ఎన్సిసి మరియు రాజనీతి శాస్త్ర విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో ఈరోజు అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ కె లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, విశ్వ మానవ హక్కుల ప్రకటనలో ని ముఖ్యమైన ఆర్టికల్స్, మన రాజ్యాంగంలో పొందుపరచబడిన హక్కులు గురించి తెలుసుకొని హక్కుల ఉల్లంఘన జరక్కుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని తెలియజేశారు. ఇతరుల హక్కులకు భంగం కలిగించే విధంగా హక్కులు ఉపయోగించుకుంటానంటే అది సరైన విధానం కాదని అన్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు బాబు తదితరులు మాట్లాడుతూ విద్యార్థులు తమ హక్కుల గురించి తెలుసుకుంటూనే తమ కుటుంబాలను కూడా చైతన్యవంతం చేయాలని అన్నారు. నేనే రాజ్యం అనే నిరంకుశ చక్రవర్తుల మానవ హక్కుల ఉల్లంఘన చరిత్ర నేపథ్యం నుంచి మరియు తర్వాత కాలంలో జరిగిన మానవ ఉల్లంఘన నుంచి మానవ హక్కులను కాపాడే ఉన్నత ఆశయంతో ఐక్యరాజ్యసమితి విశ్వ మానవ హక్కుల ప్రకటన చేసిందన్నారు. ప్రభుత్వాలు ప్రజల హక్కులను కాపాడే బాధ్యతను నూటికి నూరు శాతం తీసుకోవాల్సి ఉందని, మానవ హక్కుల ఉల్లంఘన అనేది అభివృద్ధి నిరోధకమన్న సత్యాన్ని సభ్యసమాజం గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పరిషా ఫిర్దోస్, జి.బాబు, యమ్. లక్ష్మీనారాయణ, విజయ్ కుమార్, రఘు, హరికుమార్, ప్రశాంత్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డి నారాయణ, జి.కోదండరాములు సి. దొడ్డ నాగప్ప మరియు ఎన్సిసి క్యాడేట్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## అక్రమ బిల్లులకు సంతకం చేయాలని చైర్మన్ ను బెదిరిస్తున్నారు..

### పుట్టపర్తి వైకాపా సమన్వయకర్త శ్రీధర్ రెడ్డి..



**పుట్టపర్తి. మేజర్ న్యూస్:** - శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుకల సందర్భంగా భక్తుల సౌకర్యం కోసం ఏర్పాటుచేసిన తాత్కాలిక మరుగుదొడ్లకు సంబంధించి 80 లక్షల రూపాయలకు మున్సిపల్ తీర్మానం చేయాలని పుట్టపర్తి మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబులపతిని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి బెదిరిస్తున్నారని పుట్టపర్తి నియోజవర్గ వైకాపా సమన్వయకర్త దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం వైకాపా కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాబా శతజయంతి వేడుకల సందర్భంగా తమ ప్రభుత్వ పాలనలో ఏర్పాటు చేసిన తాత్కాలిక మరుగుదొడ్లకు సంబంధించి 80 లక్షల రూపాయలకు బిల్లులు పాస్ చేయాలని చైర్మన్ పై ఒత్తిడి చేస్తున్నారన్నారు. అద్దె ప్రాతిపదికన ఏర్పాటుచేసిన తాత్కాలిక మరుగుదొడ్లకు సంబంధించి చైర్మన్ తుంగ ఓబులపతిని బెదిరిస్తున్నారని, సంతకం చేయకపోతే నీ లాడ్జ్ ను పడగొడతామని బెదిరిస్తున్నారంటూ చైర్మన్ తన వద్ద వాపోయాడని శ్రీధర్ రెడ్డి తెలిపారు. బిల్లుకు సంబంధించి తీర్మానంలో సంతకం చేయకపోతే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని బెదిరిస్తున్నారని, నిజాయితీగా పనులు చేసిన వాటికి బిల్లులు పెట్టుకోవచ్చని ఆయన సూచించారు. సుప్రీంకోర్టు నిబంధనల మేరకు కుంటలు, నది పరివాహక ప్రాంతాలలో ఎలాంటి పార్కులు, నిర్మాణాలు చేయకూడదనే ఆదేశాలు ఉన్నప్పటికీ వాటిని ఉల్లంఘించి అధికారుల సహకారంతో నిర్మాణాలు జరిపారన్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు సుధాకర్ రాజు, జమున బాయి లు ఈ నిర్మాణాలను ఎందుకు అడ్డుకోలేకపోయారో అర్థం కాలేదన్నారు. పుట్టపర్తి పట్టణ పరిధిలో అర్బన్ క్లినిక్ నిర్మాణానికి తమ ప్రభుత్వంలో ప్రయత్నాలు చేయగా కొందరు పనులను అడ్డుకున్నారని, సుప్రీంకోర్టు నిబంధనల మేరకు ఆనాడు తామ పనులను నిలిపివేశామన్నారు. చెరువులు, నదీ పరివాహక ప్రాంతాలలో నిర్మాణాలు జరుపుతుంటే అధికారులు నిద్రపోతున్నారా అని ప్రశ్నించారు. గ్రీన్ఫీల్డ్ హైవే అధికారుల సహకారంతో కొన్ని పనులు చేయించుకుని వాటికి కూడా బిల్లులు చేయించుకోవడానికి ప్రతిపాదనలు పెట్టారన్నారు. బీహార్ రాష్ట్రంలో జరిగిన దానా కుంభకోణం కంటే తాత్కాలిక మరుగుదొడ్ల పేరుతో బిల్లులు చేసుకోవడానికి ప్రయత్నించడం పెద్ద కుంభకోణం అన్నారు. జయంతి సందర్భంగా జరిగిన పనులకు సంబంధించి మున్సిపల్ తీర్మానంలో సంతకం పెడితే 2029 తర్వాత వీటిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామన్నారు. మెడికల్ కళాశాలను ప్రైవేటుకు అప్పజెప్పే క్రమంలో భాగంగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ వైకాపా అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చేపట్టిన కోటి సంతకాలలో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గం నుంచి 60 వేల సంతకాల సేకరణ జరిపామన్నారు. జిల్లా సమన్వయకర్త ఉషాశ్రీ చరణ్ ఆధ్వర్యంలో 15వ తేదీ సంతకాల ప్రతులను విజయవాడకు పంపడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో పుట్టపర్తి నియోజకవర్గం లోని అన్ని మండలాల కన్వీనర్లు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.




## బిక్కినాగలక్ష్మి హరి లను సన్మానించిన..

మాజీ ఎంపీ మాజీ ఎంపీ రంగయ్యకు కృతజ్ఞతలు.. బిక్కి హరి దంపతులు కళ్యాణదుర్గం రూరల్ మేజర్ న్యూస్ ::: నూతన రాష్ట్ర మహిళా జాయింట్ సెక్రెటరీ బిక్కి నాగలక్ష్మి, హరి లను మాజీ ఎంపీ తలారి రంగయ్య వైసీపీ పార్టీ కార్యాలయంలో సన్మానించారు. అనంతరం రాష్ట్ర మహిళ జాయింట్ సెక్రెటరీ.. విక్కి నాగలక్ష్మి హరి మాట్లాడుతూ.. రాష్ట్రస్థాయిలో మహిళా విభాగం అవకాశం కల్పించిన మాజీ ఎంపీ తలారి రంగయ్యకు రుణపడి ఉంటామని, మాపై నమ్మకంతో అపూర్వమైన బాధ్యతను అప్పగించిన మాజీ ఎంపీమాజీ ఎంపీ, వైసీపీ నాయకులకు, పార్టీకి శక్తివంచనీయ లేకుండా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. అనంతరం మాజీ ఎంపీ తలారి రంగయ్యకు ఘన సన్మానం చేశారు.

# ప్రైవేట్ విద్య సంస్థలలో ఎస్సీ, ఎస్టి, బీసీ రిజర్వేషన్ల బిల్లు ప్రవేశపెట్టాలి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ప్రైవేటు విద్యాసంస్థలలో ఎస్సీ, ఎస్టి, బీసీ రిజర్వేషన్ల బిల్లును ప్రస్తుత పార్లమెంట్ సమావేశాలలోనే ప్రవేశపెట్టాలని ఆల్ ఇండియా ఎస్టిఎస్టి గెజిటెడ్ అధికారుల సంక్షేమ సంఘం వీఎం రవిశంకర్ బుధవారం ఢిల్లీలో ఎంపీలు మల్లు రవి, బీద మస్తాన్ రావు, వద్దిరాజు రవిచంద్ర, నాగరాజులను కలిసి వినతి పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా రవి శకర్ మాట్లాడుతూ ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో రాజ్యాంగ సవరణ ద్వారా రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 ( 5) అనుగుణంగా ప్రైవేట్ విద్య సంస్థలలో ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్ కల్పించే బిల్లును ప్రవేశపెట్టి, చట్టం చేయాలని కోరారు. ఈ అంశాన్ని గత ఆగస్టు నెలలో విద్యారంగం పైన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ రిపోర్టులో రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 ( 5) ఏదైతే ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు అన్ని విద్యాసంస్థల తో పాటు ప్రైవేట్ విద్యా సంస్థలు కూడా రిజర్వేషన్ అమలు చేయడానికి సిఫారసు చేసిందనీ గుర్తు చేశారు. పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తెలిపిన లెక్కల ప్రకారం ప్రైవేటు విద్యాసంస్థలలో విద్యాపరంగా, సామాజికంగా వెనుకబడిన ఎస్సీ కులానికి చెందిన వాళ్లు కేవలం 0.89 శాతం, షెడ్యూల్ తెగలకు కు చెందిన వాళ్లు 0. 53 శాతం, ఓబీసీ కులాలకు చెందిన వారు 11.16% మాత్రమే ప్రాతినిధ్యం వహిస్తున్నారని తేల్చిందని తెలిపారు. సంవత్సరంలో సుప్రీంకోర్టు కూడా దీనికి అనుకూలంగా తీర్పు ఇవ్వడం జరిగిందనీ, రాజ్యాంగ సవరణ జరిగి 11 సంవత్సరాలు గడిచిన ప్రభుత్వం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం విచారకరమని, పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వంపై తగిన ఒత్తిడి తీసుకొచ్చి బిల్లును ప్రవేశపెట్టాలని ఆయన ఎంపీలను కోరారు.

# ఏపీ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను క్రైస్తవులు సద్వినియోగం చేసుకోండి

## టీడీపీ క్రిస్టియన్ సెల్ రాష్ట్ర అధ్యక్షులు ఈటె స్వామి దాసు



**అనంతపురం సిటీ మేజర్ న్యూస్:** అనంతపురం జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ సొసైటీ సర్వసభ్య సమావేశం మరియు సపోజ్ క్రిస్మస్ సెలబ్రేషన్స్ ప్రభువుకు మహిమకరముగా జరిగింది... ఉదయం 10 గంటలకు అనంతపురం పట్టణంలోని సోమనాథనగర్ సిల్యోము ఏజీ చర్చ్ నందు ఘనంగా జరుగింది. ఈ కార్యక్రమానికి ఫెలోషిప్ హానరబుల్ ప్రెసిడెంట్ రెవ.యం. తిమోతి రావు పాల్గొని వాక్యసందేశం అందించారు. ఈటె స్వామిదాసు మాట్లాడుతూ స్వయం ఉపాధి సబ్సిడీ లోన్లు, విదేశీ విద్య, పాస్టర్లకు గౌరవ వేతనం, జెరూసలేం యాత్ర, పాస్టర్లకు మ్యారేజ్ లైసెన్స్ మూడు సంవత్సరాల ఉన్న కాల పరిమితిని 10 ఏళ్లకు పెంచి రెన్యువల్ చేసుకున్నందుకు అవకాశం కల్పించారని, చర్చి నిర్మాణాలకు నిధులు,బరియల్ కాంపౌండ్ వాల్ నిర్మించేందుకు నిధులుమంజూరు చేయడం జరిగిందన్నారు. భారత దేశం లో ఏ ముఖ్య మంత్రి ఇవ్వని సంక్షేమ పథకాలు ఒక్క ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు క్రైస్తవులకు ఇన్ని సంక్షేమ పథకాలను ఇస్తున్నందులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను క్రైస్తవ ప్రజల్లోకి తీసుకెళ్తామని పేర్కొన్నారు. ప్రెసిడెంట్ యెషయా , వైస్ ప్రెసిడెంట్ సి.అనిల్ కుమార్, సెక్రటరీ వరప్రసాద్ ,పాస్టర్ కురియన్ డానియల్, సలహాదారులు. రెవ నెహెమ్యా నాయక్ ,రెవ ఎస్.బి.సచార్ , రెవ. ప్రతాప్ కుమార్ , పాస్టర్ ఆడమ్ ,పాస్టర్ డేనియల్ కొండయ్య , పాస్టర్ డేవిడ్ రాజు , పాస్టర్ జీవరత్నం ,పాస్టర్ రాజశేఖర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా అనేక ప్రాంతాల నుంచి పాస్టర్స్ వారి కుటుంబాలతో సుమారుగా 300 మంది పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి వచ్చినటువంటి పాస్టర్స్ కు బహుమతులు ఇవ్వడం జరిగింది.

# సజావుగా మండల సర్వసభ్య సమావేశం



తలుపుల, మేజర్ న్యూస్:మండల కేంద్రంలోని జీవనజ్యోతి మండల సమాఖ్య నందు బుధ వారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీవో నసీమా ఆధ్వర్యంలో ఎంపీపీ మహమ్మద్ రఫీ నాయక్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖ అధికారులు తమ ప్రగతి నివేదిక ను సర్వసభ్య సమావేశంలో వెల్లడించారు. ఉపాధి ఏపీవో మాట్లాడుతూ నూతనంగా జాబ్ కార్డు కావాలనుకునేవారు ఆధార్ కార్డు రేషన్ కార్డుతో తమ కార్యాలయంలో సమర్పిస్తే జాబ్ కార్డు అందిస్తామన్నారు. రద్దయిన పాత ఆధార్ కార్డులో ఉన్న వారు కూడా తిరిగి రీఓపెన్ చేయించుకోవచ్చు అన్నారు. అలాగే రెవెన్యూ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ పొజిషన్ సర్టిఫికెట్లు రేషన్ కార్డులు తమ శాఖ నుంచి అందిస్తున్నామన్నారు. సెరికల్చర్ రమణ మాట్లాడుతూ రైతుకు టైపు వన్ షెడ్డు కింద మూడు లక్షల 37,500 టైప్ టు షెడ్డు 2 లక్షల 50 వేలు ఎస్సీ, ఎస్టీ వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వైద్యం.. ప్రజల హక్కు

## పెనుకొండలో భారీ సంఖ్యలో కార్లతో వైసిపి నాయకుల ర్యాలీ..

## వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉష శ్రీ చరణ్



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** వైసిపి అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపుతో మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా పెనుకొండ నియోజకవర్గంలో మాజీ మంత్రి, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, ఉషశ్రీ చరణ్ ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సంతకాలు చేసిన పత్రాలను పెనుకొండ మెడికల్ కాలేజీ నుంచి శ్రీ సత్య సాయి జిల్లా పార్టీ కార్యాలయానికి తరలించే కార్యక్ర మంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉషాశ్రీ చరణ్ మీడియాతో మాట్లాడుతూ పెనుకొండ నియోజకవర్గం లో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకి వ్యతి రేకంగా సేకరించిన సంతకాలను జిల్లా కేంద్రానికి పంపుతున్నట్లు పేర్కొన్నారు. పెనుకొండ నియోజకవర్గం నుండి సేకరించిన సంతకాలు జిల్లా ఆఫీస్ కి పంపుతున్నాం. ప్రజలు మెడికల్ కాలేజీలను కాపాడు కోవడానికి ముందుకు వచ్చారు. ప్రతి సంతకం డిజిటలైజ్ చేశాం. జగన్మోహన్ రెడ్డి తీసుకొచ్చిన మెడికల్ కాలేజ్ లను కమిషన్ కోసం టీడీపీ ప్రైవేటు కి ఇస్తుందని,15వ తేదీ జిల్లా కేంద్రం నుంచి కేంద్ర కార్యాలయానికి పంపుతామన్నారు. 17వ తేదీ జగన్ మోహన్ రెడ్డి గవర్నర్ ని కలుస్తారు. ఈ కోటి సంతకాలు చూసిన కూటమి ప్రభుత్వం బుద్ధి తెచ్చుకోవాలన్నారు. మెడికల్ కాలేజ్ లు ప్రైవేటీకరణ గురించి కూటమి ప్రభుత్వం వెనక్కి తగ్గాలి. ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేయాలనే సంకల్పంతో గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఒకేసారి 17 మెడికల్ కాలేజీ నిర్మాణానికి అడుగులు వేసింది. వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి ప్రభుత్వ హయాంలోనే వాటిలో 7 కాలేజీ ల నిర్మాణం పూర్తి కాగా,5 కాలేజీల్లో అడ్మిషన్లు కూడా ప్రారంభమయ్యాయి. మరో 10 కాలేజీల నిర్మాణం పనులు వివిధ దశాల్లో ఉన్నాయి. వైద్య విద్యను అభ్యసించాలనుకునే పేద విద్యార్థులకు తీరని అన్యాయం చేస్తూ, పిపిపి పేరుతో 10 కొత్త మెడికల్ కాలేజీలు ప్రైవేటు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ విధంగా రాష్ట్రానికి చాలా అన్యాయం చేయడమే కాకుండా వైద్య విద్య అభ్యసిం చాలన్న పేద విద్యార్థుల ఆశపై కూటమి ప్రభుత్వం నీళ్లజల్లతోందన్నారు. పెనుకొండలో అయితే దాదాపు 60 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో మెడికల్ కాలేజ్ ఉండగా ఎకరానికి 100 రూపాయలకే వాటిని ప్రవేట్ వ్యక్తులకు దారాదత్తం చేస్తుంటే, ఇక్కడున్న మంత్రి సవిత కమిషన్లకు కక్కుర్తి పడి, ప్రైవేట్ వ్యక్తులతో కలిసి మెడికల్ కాలేజీను అమ్మడానికి సిద్ధమైందన్నారు. ఈ ప్రభుత్వా నిర్వాకం వల్ల ఉచిత వైద్య సేవలు దూరమై పేద రోగులు, మెడికల్ సీట్లు కోల్పోయి విద్యార్థులు నష్టపోతున్నారని. మెడికల్ కాలేజీకి అనుబంధంగా ఏర్పడే నర్సింగ్ కాలేజీ ల వల్ల, పారా మెడికల్ తో పాటు, వైద్య పరమైన శిక్షణ సంస్థల వల్ల అక్కడ ఒక మెడికల్ హబ్ ఏర్పడుతుంది. గత ఏడాది 750 ఎంబిబిఎస్ సీట్లు సమకూర్చాలి ఉన్న, చంద్రబాబు ప్రభుత్వ కక్షపూరిత విధానాలతో, 700 సీట్లు కోల్పోయిన, 2025 – 26 లో 1750 సీట్లు.. అలా మొత్తం 2450 మెడికల్ సీట్లు మన పిల్లలు కోల్పోతున్నా రన్నారు. వీటన్నిటి నైపద్యంలో ప్రభుత్వం తక్షణమే నిర్ణయానికి వెనక్కి తీసుకోవాలని, నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీలు కూడా పూర్తి చేసి, అన్నిటిని ప్రభుత్వమే నిర్వహించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని ఉషశ్రీ చరణ్ గారు అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్న వారిలో ఉన్నారు.

# రైతాంగ సమస్యలపై తాసిల్దార్ కు వినతి



**సోమందేపల్లి, మేజర్ న్యూస్:** భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమందేపల్లి మండల సమితి ఆధ్వర్యంలో బుధవారం రైతులను ఆదుకోవాలని సోమందేపల్లి మండల ఉప తహసీల్దార్ రెడ్డి శేఖర్ కి సిపిఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. విషయం, పత్తి మొక్కజొన్న అరటి తదితర పంటలకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలతో పాటు రాష్ట్ర ప్రభుత్వం బోనస్ ప్రయిటించి కొనుగోలు చేయాలని భూమి లేని కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ పథకాన్ని వెంటనే అమలు చేయాలని , ఖరీఫ్ సీజన్లో 50 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యం కొనుగోలు చేస్తామని అందుకు గాను 6 కోట్లు 70 లక్షల కోన సంచులు అందుబాటులో ఉంచుతామని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తుంది కనీసం గోన సంచులను రైతాంగానికి అందించడంలో విఫలం అవుతుందన్నారు. తేమశాతం పేరుతో ధాన్యం రంగు మారిందని ధాన్యం కొనుగోలు చేయకుండా అనేక షరతులు పెడుతున్నారు. కనీసం పంటలను ఆరబెట్టుకోవడానికి తడవ కుండా కాపాడుకోవడానికి టార్పాలను ఇవ్వడం లేదు. పత్తి కొనుగోలు విషయంలో పీఎం మ్యాప్ సీఎం మ్యాప్ పేరుతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో రెండు లక్షల 50 హెక్టార్లు మొక్కజొన్న పంట రైతులు సాగు చేశారు 13 లక్షల టన్నుల దిగుబడి వస్తుందని అధికారులు అంచనా మద్ద తు ధర క్వింటాలుకు,2400, ఉన్నప్పటికీ వ్యాపారులు మార్కెట్లో,1600 నుంచి,1700, మధ్యలో కొనుగోలు చేస్తున్నారని మొక్కజొన్న, కొనుగోలు చేయడానికి ఇంతవరకు కేంద్రాలు ఏర్పాటు చేయలేదు ఖరీఫ్ ప్రారంభం నుండి పత్తి రైతులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారు. రాయలసీమ జిల్లాల్లో ముఖ్యంగా అనంతపురం జిల్లాలో కిలో అరటి పండ్లకు 50 పైసలు ధర కూడా రావడం లేదు వ్యాపారస్తులు సిండికేట్గా మారి రైతుల ఆదాయాన్ని గండి కొడుతున్నారు రాష్ట్ర ప్రభుత్వం జోక్యం లేకపోవడంతో దిక్కుతోచని పరిస్థితుల్లో అరటి రైతులు ఉన్నారు దేశ రైతాంగానికి నష్టం చేసే విధానాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయి. దీంతో రైతు కుటుంబాలు కుదేలు అవుతున్నాయి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బాలస్వామి, సిపిఐ మండల కార్యదర్శి రాజగోపాల్, సహాయ కార్యదర్శి అంజనమ్మ , సిపిఐ మండల సభ్యులు శ్రీకాంత్, చంద్రశేఖర్, మల్లేష్, సునీల్, రాజేష్, అనిల్, మహిళా సభ్యురాలు, నూర్జాన్, లక్ష్మీ నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

# పురంలో దొంగల ముఠా ఆట కట్టించిన పోలీసులు

## 5 గురు వ్యక్తులు అరెస్టు ద్విచక్ర వాహనాలు, నగలు స్వాధీనం సీ ఐ ఆంజనేయులు ను అభినందించిన ఎస్పీ



హిందూపురం మేజర్ న్యూస్ :- పురం చుట్టుపక్కల ప్రాంతాల్లో వరస దొంగతనాలు చేస్తున్న దొంగల మఠాను పోలీస్ శాఖ ప్రత్యేక నిగా పెట్టి ఆ ముఠా ఆట కట్టించింది. ఈ సందర్భంగా స్థానిక రూరల్ పోలీస్ స్టేషన్ లో బుధవారం శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, డి.ఎస్.పి మహేష్, విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి ఈ కేసు కు సంబంధించిన వివరాలు తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా హిందూపూర్ సబ్ డివిజనల్ పోలీస్ సంస్థ ఆదేశాల మేరకు ఇంటి దొంగతనాల పై ప్రత్యేక బృందం నెలకొల్పి సుమారు రూ.40 లక్షల విలువ చేసే 309.13 గ్రాముల బంగారు, 3020 గ్రాముల వెండి ఆభరణాలు, మూడు మోటర్ సైకిళ్ళు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. ఈ కేసులో 5 మంది ముఠా సభ్యులను అరెస్ట్ చేసి విచారణలో వారి నేరాన్ని ఒప్పుకొన్నారని అధికారులు వెల్లడించారు. అరెస్టు చేసిన నిందితులు బండికాళ్ళ రత్నరాజ ,ఎస్.ఎన్. బాబు ప్రసాద్ ,జి. గంగరాజు ,ఉప్పర సురేష్ ,సిద్దిక్ సాబ్ వీరు గుంటూరు, హిందూపురం, కర్ణాటక రాష్ట్రాల ప్రాంతాల నుంచి ఉన్నారు. వీరిపై వివిధ కేసులపై ఫిర్యాదులు ఉన్నాయి. పోలీసుల వివరాలు ప్రకారం, 2023 నుంచి హిందూపూర్ సబ్ డివిజన్ పరిధిలో అనేక ఇంటి దొంగతనాలపై నిఘా కొనసాగిస్తూ గుర్తించిన నిందితులను అరెస్ట్ చేశారు. ఎస్ పి ఎస్. సతీష్ కుమార్ పర్యవేక్షణలో, సబ్ డివిజనల్ పోలీస్ అధికారి కె.వి. మహేష్ నేతృత్వంలో దేశీయ, అంతర్రాష్ట్ర దొంగతనాలపై నిఘా ఉంచి అరెస్టు చేసారు. ప్రజలకు పోలీసులు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు ద్వారా నేరస్థులను త్వరగా గుర్తించవచ్చని, ప్రజలు అప్రమత్తంగా ఉండి, సీసీ కెమెరాలు సజావుగా అమర్చుకోవాలని ప్రజలకు కోరారు. ఇది సమాజంలో సురక్షిత వాతావరణాన్ని పెంపొందించడంలో కీలకమని తెలిపారు. ఇందులో కీలక పాత్ర పోషించిన హిందూపూర్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారులుగా కేం.వి. మహేష్, ఇన్స్పెక్టర్ చంద్ర అంజినేయులు, సబ్ ఇన్స్పెక్టర్ ముని ప్రతాప్, టౌన్ ఇన్స్పెక్టర్ రాజ గోపాల్ నాయుడు, ఇతర సిబ్బందికి అభినందనలు తెలిపారు. హిందూపూర్ లో నేరాల వ్యాప్తిని తగ్గించే దిశగా నిరంతరంగా మా ప్రయత్నం ఉంటుందని పోలీసులు వెల్లడించారు.



## ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ను సద్వినియోగం చేసుకోండి..

### గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ టి రమేష్

**మడకశిర రూరల్ న్యూస్:** సత్యసాయి జిల్లా మడకశిర మండల పరిధిలోగల నీలకంఠాపురంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు రీజినల్ మేనేజర్, రమేష్, పర్యటించడం జరిగినది.ఇందులో భాగంగా 2021వ సంవత్సరంలో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి యోజన పథకం కింద గోవిందాపురం గ్రామానికి చెందిన వెంకటేష్,బీమా యోజన క్రింద 436 రూపాయల ప్రీమియం చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకున్నాడు.13.10.2025.న వెంకటేష్ సహజ మరణం చెందడంతో ఆయన ప్రీమియం కు సంబంధించిన ప్రమాద బీమా ను నామినీగా ఉన్న తన భార్య అంబికకు రీజినల్ మేనేజర్ టి,రమేష్ చేతులమీదుగా రెండు లక్షల రూపాయల చెక్కును అందివ్వడం జరిగినది.అనంతరం మేనేజర్ రమేష్ మాట్లాడుతూ..భారత ప్రభుత్వ సామాజిక భద్రతా పథకం క్రింద18 సంవత్సరముల నుండి 50 సంవత్సరముల మధ్య వయసు గల ప్రతి ఒక్కరూ తప్పకుండా పీఎం జేజే బివై,రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు.ఈ ప్రీమియం ద్వారా కుటుంబాన్ని పోషించే వ్యక్తి అనుకోని విధంగా దూరమైనప్పుడు ఇంటిల్లిపాది ఆర్థికంగా ఇబ్బందులు పడాల్సి వస్తుంది.అలాంటి సమయంలో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన ఆర్థిక ఇబ్బందుల నుండి కాపాడుతుందని అంతేకాకుండా సామాన్యులకు సైతం అందుబాటులో ఉండేలాగా తక్కువ ప్రీమియంతో ఈ పథకాన్ని తీసుకొచ్చిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ తో పాటు మేనేజర్,పి,భరత్,శ్రావణ్ కుమార్,ఫీల్డ్ ఆఫీసర్ సురేష్,బ్యాంకు సిబ్బంది బ్యాంకు ఖాతాదారులు,తదితరులు పాల్గొన్నారు.

## పేపర్ అవార్డుకు ఎంపికైన డాక్టర్ కళ్యాణి రాధా.. డాక్టర్ ఓం ప్రకాష్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకులు డాక్టర్ కె. కళ్యాణి రాధ, హెచ్ ఓ డి మెకానికల్ విభాగం డాక్టర్ బి. ఓం ప్రకాష్ సంయుక్తంగా ఇంటర్నేషనల్ కాన్ఫ రెన్స్ ఆన్ అప్లైడ్ ఫిజిక్స్ ఇంజినీరింగ్ ఇన్నోవేషన్ అండ్ సస్ టైనబుల్ టెక్నాలజీస్ 2025 లో ఎఫెక్ట్ అఫ్ ఎక్సహాస్ట్ గ్యాస్ రి సర్క్యులేషన్ ఆన్ ది పర్ఫార్మన్స్ అండ్ ఏమిషన్ క్యారెక్టరెస్టిక్స్ అఫ్ డీజిల్ ఇంజిన్ ఫ్యూయల్డ్ విత్ మొరింగా ఒలేఫర ఆయిల్ డీజిల్ బ్లెండ్ అనే అంశంపై పరిశోధన చేసినందుకు గాను పరిశోధన పత్రాన్ని వారికి సమర్పించారు. ఇందులో భాగంగా డాక్టర్ కే. కళ్యాణి రాధా, డాక్టర్ బి. ఓం ప్రకాష్ కి ఉత్తమ పేపర్ అవార్డు కు ఎంపిక చేయబడి అవార్డు ను అందుకున్నారు. ఉపకులపతి ఆచార్య హెచ్ సుదర్శన్ రావు, డాక్టర్ కే. కళ్యాణి రాధా, డాక్టర్ ఓం ప్రకాష్ సాధించిన విజయాలను అభినందిస్తూ డిపార్ట్ మెంట్ లో చేపడుతున్న నూతన, పరిశోధన అంశాలకు సంబంధించి అబినంధించారు. మీరు మరింత విద్యా ప్రమాణాలకు సంబంధించి జేఎన్టీయూఏ పురోభివృద్ధి లో తోడ్పడాలని ఆకాక్షించారు. ఈ అవార్డు వచ్చినందుకు గాను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన్ రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య, ఉపకులపతి ఓ ఎస్ డి ఆచార్య ఎన్. దేవన్న, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి. చెన్నారెడ్డి, కళాశాల అధ్యాపకులు, భోధన, భోధనేతర సిబ్బంది వారిని అభినందించారు.

## ఆప్టా ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఏపీ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (ఆప్టా) ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ఆన్లైన్ సమస్యలపై సంఘ నాయకులు తెలియజేశారు. అదేవిధంగా ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకొని వచ్చి ఉపాధ్యాయులకు న్యాయం జరిగే విధంగా కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఆప్టా జిల్లా అధ్యక్షుడు సి గోపాల్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కె వెంకటరత్నం అనంతపురం రూరల్ మండలం బాధ్యులు పి కుళ్ళాయప్ప సి. సత్యమయ్య పాల్గొన్నారు.

# హలో యువత మేలుకో..

**చెడు వ్యసనాల నుండి నిన్ను నువ్వు కాపాడుకో**
**పోస్టర్లను విడుదల చేసిన జిల్లా ఎస్ పి జగదీష్**
**యువతలో పెరుగుతున్న వ్యసనాలపై విస్తృత అవగాహన.**
**ఏఐవైఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం ప్రారంభం**



**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్.** రాష్ట్రవ్యాప్తంగా యువతలో వేగంగా పెరుగుతున్న మాదక ద్రవ్యాల వినియోగం, గుట్కా,గంజాయి,మద్యం వంటి చెడు వ్యసనాల ప్రభావాన్ని అరికట్టేందుకు ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఒక సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించింది. "హలో యువత మేలుకో , చెడు వ్యసనాల నుండి నిన్ను నువ్వు కాపాడుకో" పేరుతో రూపొందించిన వాల్‌పోస్టర్‌ను అనంతపురం జిల్లా పోలీసు అధికారి జగదీష్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...."ప్రతి రోజూ నమోదు అయ్యే కేసుల్లో పెద్ద సంఖ్య యువతలో వ్యసనాలకు సంబంధించినవే డ్రగ్స్, గుట్కా, మద్యం వంటి ఉపద్రవాలు ఆరోగ్యాన్ని మాత్రమే కాదు,విద్యను, ఉపాధిని, భవిష్యత్తును, కుటుంబ శాంతిని పూర్తిగా నాశనం చేస్తున్నాయన్నారు. యువతను వ్యసనాల బారిన పడదీయడానికి ప్రయత్నించే మాఫియాలు, అక్రమ వ్యాపారులపై సామాజిక జాగ్రత్త తప్పనిసరి అని పేర్కొన్నారు. కుటుంబం,పాఠశాల,పోలీసులు,సమాజం కలిసి పనిచేస్తేనే వ్యసనాలకు అడ్డుకట్ట వేయగలం" అని తెలిపారు. యువజన సంఘాలు ముందుకు వచ్చి సామాజిక బాధ్యతతో కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జి. సంతోష్ కుమార్ మాట్లాడుతూ..."రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కాలేజీ, ప్రతి గ్రామం, ప్రతి నగరంలో యువజన,విద్యార్థి వర్గాలలో విస్తృత ప్రచారం ప్రారంభిస్తున్నామన్నారు. వాల్‌పోస్టర్లు, అవగాహన సమావేశాలు, ర్యాలీలు, కళాజాథాలు, సెమినార్ల ద్వారా 'వ్యసనాలన్నీ వినాశనాలకు ప్రారంభం' అనే సందేశాన్ని ప్రతి యువకునికి చేరుస్తాం" అని తెలిపారు. ముఖ్యంగా వ్యసనాల వ్యాపారానికి రాజకీయ సంరక్షణ ఉండకూడదన్నారు. సమాజం జాగ్రత్తగా నిలబడితేనే యువతకు ఆరోగ్యకరమైన భవిష్యత్తు నిర్మాణం సాధ్యం అవుతుందన్నారు. వ్యసనం వ్యక్తిగత సమస్య కాదు అని కుటుంబం, సమాజం, రాష్ట్రాన్ని ప్రభావితం చేసే సామూహిక ప్రమాదం అన్నారు . అందుకే ఆటలు, క్రీడలు, పుస్తకాలు, కళలు, సేవా కార్యక్రమాలు వంటి సానుకూల దారుల్లో యువతను నడిపించేందుకు మా ఉద్యమం కొనసాగుతుంది" అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నగర అధ్యక్షులు మరియు కార్యదర్శులు ఎం. ఆనంద్, ఎస్. శ్రీనివాస్, సహాయ కార్యదర్శి ఏ. సురేంద్ర, నాయకులు బండారు తేజ, తదితరులు పాల్గొన్నారు.

## కష్టపడి చదివితే విజయం మీ సొంతం

### ఉపాధ్యాయుడిగా మారి పాటలు బోధించిన జిల్లా కలెక్టర్



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** కష్టపడి చదివితే విజయం మీ సొంతం అవుతుందని, సమయాన్ని వృధా చేయకుండా చదువుకోవాలని కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. గుంతకల్లు పట్టణంలోని డా.సరోజినీ నాయుడు పురపాలక ఉన్నత పాఠశాల ను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేసి, విద్యార్థులతో భోజనం బాగుందా, రోజు ఏం మెనూ పెడుతున్నారు, భోజనం నాణ్యతగా ఉందా అని ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు. తదనంతరం పదవ తరగతి విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయుడిగా మారి పాఠాలు బోధించారు. అనంతరం పాత్రికేయులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. వజ్రకరూరు మండలంలో విలేజ్ హెల్త్ క్లినిక్ లను తనిఖీ చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి 149 విలేజ్ హెల్త్ క్లినిక్లను మంజూరు చేయడం జరిగిందని, వాటిని రెండు మూడు నెలలలోపు పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రాబోయే పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని రాష్ట్రస్థాయిలో ప్రణాళిక తయారు చేయడం జరిగిందని, క్షేత్రస్థాయిలో ప్రణాళిక ఏ విధంగా అమలు అవుతుందో చూసేందుకు గుంతకల్లు పట్టణంలోని డా.సరోజినీ నాయుడు పురపాలక ఉన్నత పాఠశాల (బాలికల)ను తనిఖీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డిఎల్డిఓ విజయలక్ష్మి, తహసీల్దార్ రమాదేవి, ఎంఈఓ2 సుబ్బరాయుడు, స్థానిక ప్రజాప్రతినిధులు, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

**కసాపురం ఆలయ దర్శనం :** జిల్లా కలెక్టర్ ఆనంద్ మండలంలోని కసాపురం ఆంజనేయస్వామి నీ దర్శించుకున్నారు. ఆలయ ఈవో విజయబాబు, ఏఈఓ వెంకటేశ్వర్లు, ఆలయ అధికారులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. దేవాలయంలో జరుగుతున్నటువంటి అభివృద్ధి పనుల గురించి కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## హిందూ సమ్మేళనం పోస్టర్ విడుదల- పోస్టర్లను ఆవిష్కరించిన మంత్రి సత్య కుమార్ యాదవ్

**శ్రీసత్యసాయిజిల్లాప్రతినిధి మేజర్ న్యూస్:** ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో బుధవారం ప్రత్యేకంగా నిర్వహించిన కార్యక్రమంలో, ఈ నెల 21వ తేదీన ధర్మవరం కాలేజీ గ్రౌండ్‌లో జరగనున్న హిందూ సమ్మేళనం పోస్టర్ ను రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆవిష్కరించారు. విశ్వ హిందూ పరిషత్ ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచర్ల వేణుగోపాల్ మాట్లాడుతూ,.... హిందువులను సంఘటితం చేసి, సమాజంలో సమరసతను పెంపొందించేందుకు, స్వదేశీ భావనను బలపరచేందుకు, కుటుంబ విలువలు మరియు పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించేందుకు, అలాగే పౌరుడిగా ప్రతి ఒక్కరి బాధ్యతను గుర్తుచేసేందుకు ఈ హిందూ సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. 'నా నుండి నా ఇంటి నుండి మార్పు ప్రారంభమైతే, సమాజం మరియు దేశం మొత్తం మార్పు దిశగా పయనిస్తుంది. మన పవిత్ర మాతృభూమిని తిరిగి విశ్వగురు స్థాయికి తీసుకెళ్లేందుకు ఈ సమ్మేళనం దోహదపడుతుంది' అని ఆయన పేర్కొన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ ధర్మవరంలో జరగనున్న ఈ హిందూ సమ్మేళనం సమాజ ఐక్యతకు, హిందూ ధర్మం విలువల పరిరక్షణకు, భవిష్యత్తు తరాలకు స్ఫూర్తినిచ్చే వేదికగా నిలుస్తుందని అభినందించారు. కులవర్ణాలకు అతీతంగా పిల్లలు, యువత, మహిళలు, కుటుంబ సభ్యులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.





## ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం

### ముఖ్యఅతిథిగా కదిరి ఆర్డిఓ శ్రీ వెంకట శర్మ

**తలుపుల, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య పరీక్షల నిమిత్తం కొరకు వచ్చిన గర్భిణీ స్త్రీలకు బుధవారం రూరల్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన (పౌష్టికాహారం) ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కదిరి ఆర్డిఓ వీవీఎస్ శర్మ వెంకట శర్మ పాల్గొనడం జరిగింది. ఆర్డిఓ వి వి ఎస్ శర్మ మాట్లాడుతూ అన్ని దానాల్లో కన్నా అన్నదానం చాలా గొప్పదని అందులో కూడా గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించడం ఒక బృహత్తర కార్యం తెలియ పరిచారు. అలాగే గర్భిణీ స్త్రీలు మంచి పౌష్టికాహారం తీసుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని తెలియపరిచారు . ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న ఫ్రెండ్స్ ట్రస్ట్ ఫౌండర్ మన్సూర్ కి అభినందనలు తెలిపారు. ఆ తర్వాత ఫ్రెండ్స్ ట్రస్ట్ ఫౌండర్ మన్సూర్ గారు ఆర్డీవో కి సన్మానం చేసి బుద్ధుని చిత్రపటానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఫ్రెండ్స్ ట్రస్టు ద్వారా ఆర్డిఓకి ధన్యవాదాలు కూడా తెలియజేశారు. గర్భిణీ స్త్రీలకు,ఆశా కార్యకర్తలకు, వైద్య సిబ్బందికి, దివ్యాంగులకు మొత్తం 210 మందికి భోజన సదుపాయం కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అశ్రిత, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్రిమెంట్, సాదాబైనిమా మీద కొనుగోలు
# క్రమబద్ధీకరణ పై గ్రామ సభలు



**అమరాపురం మేజర్ న్యూస్ డిసెంబర్ 10:** మండల పరిధిలో ఉన్నటువంటి తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ లక్ష్మీనరసింహ చిన్న సన్న కారు భూ సమస్యలపై కొనుగోలు క్రమబద్ధీకరణ పై గ్రామ సభలో నిర్వహించుటకు ప్రకటన విడుదల చేశారు. జిల్లా కలెక్టర్ మరియు సంయుక్త కలెక్టర్ ఆదేశాల మేరకు ఈ ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా మండలంలోని చిన్న సన్న కారు రైతులకు అగ్రిమెంట్ల మీద, సాదా బై నామ మీద కొనుగోలు చేసిన భూములు డాక్యుమెంట్లను క్రమబద్ధకరణ చేసుకోవచ్చని తాసిల్దార్ లక్ష్మీనరసింహం తెలిపారు. చిన్న రైతులైతే 2.50 ఎకరాలు తారీ ఐదు ఎకరాలు మెట్ట కలిగి ఉండాలన్నారు. సన్న కారు రైతులైతే 1.25 ఎకరాలు తరి 2.50 మిట్ట భూమి కలిగి ఉండాలని పైన తెలిపిన రైతులు వారి యొక్క భూమిలో సాగు చేసుకుంటూ రిజిస్ట్రేషన్ కానీ అగ్రిమెంట్ పత్రాలు ద్వారా 15-6-2024 వ తేదీ లోపు భూమిని కొనుగోలు చేసి ఉండాలని ఆయన పేర్కొన్నారు. చివరి తేదీ 31-12-2025 వ తేదీ వరకు పొడిగింపు ఉంటుందన్నారు. మీ సేవలో దారకాస్తు చేసుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతంలో పట్టా భూములు మాత్రమే వర్తిస్తాయని ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని మండల పరిధిలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## కుక్కల నుంచి ఇబ్బందులు
# తొలగించాలనే కుక్కలు పట్టివేత



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** కుక్కల నుంచి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలనే కుక్కల పట్టివేత కార్యక్రమం చేసినట్లు మున్సిపల్ చైర్ పర్సన్ భవాని తెలిపారు. గుంతకల్ కమిషనర్ నయూమ్ అహ్మద్, అసిస్టెంట్ కమిషనర్ లక్ష్మీ ఆధ్వర్యంలో గుంతకల్ పట్టణంలోని కుక్కల పట్టివేతను మునిసిపల్ అధికారులు, సిబ్బంది బుధవారం నుంచి ప్రారంభించారు. 30 వ వార్డు ఆచరమ్మ కొట్టాల ఏరియా నందు స్నేహ ఏజెన్సీస్ వారి ఆధ్వర్యంలో కుక్కలు పట్టడం ప్రారంభించడం జరిగినదని, పట్టణంలో అన్ని వార్డులలో కుక్కలు పట్టడం జరుగుతుందని కమిషనర్ తెలియజేశారు. గత కొన్ని నెలల నుంచి కుక్కల బెడద ఎక్కువగా ఉందని అనేకసార్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. దాంతో పై అధికారులతో మాట్లాడి కుక్కలు పట్టివేత కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. ఇదిలాగే కొనసాగుతుందని వివరించారు.

## ఆర్ట్స్ కళాశాలలో ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పద్మశ్రీ అధ్యక్షతన, మహిళ సాధికారత విభాగ సమన్వయకర్త డాక్టర్ బృంద ఆధ్వర్యంలో మహిళా సాధికారత విభాగం వారు ప్రపంచ మానవ హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పద్మశ్రీ మాట్లాడుతూ.. మహిళల హక్కులను లింగ, వర్ణ విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ సద్వినియోగ పరచుకోవాలని, నేటి యువతకు హక్కులపై ప్రత్యేక అవగాహన కల్పించాలని, స్వేచ్ఛ, వేతనం కోసం నేటికీ మహిళలు పోరాటం కొనసాగిస్తున్నారని తెలిపారు. డాక్టర్ బృంద మహిళల హక్కులు సాధికారతకు, పేదరిక నిర్మూలనకు, ఆరోగ్యకర సమాజ శ్రేయస్సుకు హితకరమైనవని తెలిపి మహిళా అధ్యాపకులందరి చేత ప్రతిజ్ఞ చేయించారు.

## అంగన్వాడీ కేంద్రానికి కుర్చీలు వితరణ



**గుంతకల్ అర్బన్, మేజర్ న్యూస్ :** అంగన్వాడీ కేంద్రానికి రెండు కుర్చీలను వితరణ చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు టిడిపి నాయకుడు. గుంతకల్ పట్టణంలోనే ఒకటవ సెక్టర్ కి చెందిన అంగన్వాడి కేంద్రానికి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి గణేష్ కుర్చీలను వితరణ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు అనేక పౌష్టికాహారం వస్తుందని దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ పద్మావతి, అంగన్వాడి కార్యకర్త వీరేశ్వరమ్మ, ఆయా విజయలక్ష్మి పాల్గొన్నారు.

## క్యాన్సర్ తో పోరాడుతున్న
# బాలునికి అండగా నారా లోకేష్

### ఎమ్మెల్యే దగ్గుపాటి చొరవతో రూ.12లక్షలు ఎల్.ఓ.సీ ద్వారా సాయం

### ఎమ్మెల్యే, మంత్రి లోకేష్ కి ధన్యవాదాలు తెలిపిన బాలుని కుటుంబం



**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి:** 12ఏళ్ల వయసులోనే ప్రాణాంతకమైన బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్న బాలునికి ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ అండగా నిలిచారు. అనంతపురం నగరంలోని వేణుగోపాల్ నగర్ కు చెందిన 12 ఏళ్ల చిన్నికృష్ణ ఉదయ్ పవన్ కుమార్ బ్లడ్ క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. బెంగుళూరులోని శ్రీ శంకర క్యాన్సర్ ఫౌండేషన్ ద్వారా బాలుడికి చికిత్స అందిస్తున్నారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి అంతంతమాత్రం కావడంతో బోన్ మారో ట్రాన్స్ ప్లాంటేషన్, కీమో థెరపీ కోసం లక్షల్లో ఖర్చవుతుందని వైద్యులు తెలిపారు. తమకు సాయం అందించాలంటూ గత నెలలో మంత్రి నారా లోకేష్ ని అనంతపురం జిల్లా పర్యటనకు వచ్చిన సమయంలో కుటుంబసభ్యులు కలిశారు. బాలుని గురించి తెలుసుకోవాలని మంత్రి లోకేష్ ఎమ్మెల్యే దగ్గుపాటి కి సూచించారు. వెంటనే ఎమ్మెల్యే చొరవ తీసుకుని బాలుని ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. బాలునికి ఎలాగైనా సాయం అందించాలన్న ఉద్దేశ్యంతో రూ.12లక్షలు సాయం అందించేందుకు ప్రయత్నాలు చేశారు. విషయాన్ని మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన కూడా మానవత్వంతో స్పందించారు. సీఎంఆర్ఎఫ్ పరిధిలో చికిత్సలకు ముందే ఎల్.ఓ.సి ద్వారా రూ.12 లక్షలు సాయం అందజేశారు. దీనిపై చిన్నారి తల్లిదండ్రులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో పాటు మంత్రి నారా లోకేష్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. తమ బిడ్డ కోసం ఇంత సాయం చేస్తున్న మిమ్మల్ని ఎప్పటికీ మరువలేమన్నారు. బాలుడు క్యాన్సర్ నుంచి త్వరగా కోలుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు.

## ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుండి
# మినహాయింపు ఇవ్వాలి
### - యుటిఎఫ్ డిమాండ్




**మడకశిర, మేజర్ న్యూస్:** ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సుప్రీంకోర్టులో వెంటనే రివ్యూ పిటిషన్ వేయాలని అదేవిధంగా పార్లమెంటులో ఆర్ టి ఈ యాక్ట్ ను అమెండ్మెంట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ కళ్యాణ్ చక్రవర్తికి నాయకులు వినతిపత్రం ద్వారా విన్నవించారు. యూ.టి.ఎఫ్ మడకశిర డివిజన్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు వి.ఎన్. మాలింగప్ప, ప్రధాన కార్యదర్శి జోగప్ప, గుడిబండ మండల అధ్యక్షులు మూడ్ల గిరియప్ప ఆధ్వర్యంలో స్థానిక పట్టణంలోఉన్న అమరాపురం బస్టాండ్ నుంచి బుధవారం ర్యాలీగా బయలుదేరి మడకశిర తహసిల్దార్ కార్యాలయము వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శ్రీ సత్యసాయి జిల్లా గౌరవాధ్యక్షులు కే. భూతన్న ,జిల్లా కార్యదర్శి డి. నరసింహప్ప హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 2010 కి ముందు నియామకమైన ఇన్ సర్వీస్ టీచర్ల అందరికీ టెట్ నుంచి బేషరతుగా మినహాయించాలన్నారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా సింగిల్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలన్నారు. జూన్ లో బదిలీ అయినటువంటి ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, ముఖ్యంగా ప్రభుత్వం చేపడుతున్నటువంటి పదవ తరగతి వందరోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పబ్లిక్ హాలిడేస్ లను, మరియు పండుగ రోజులను మినహాయించాలని కోరుతు మడకశిర తహసిల్దార్ కళ్యాణ్ చక్రవర్తికి వినతిపత్రం ద్వారా విన్నవించారు. ప్రభుత్వం ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో ఈ నెల 18వ తేదీన అన్ని జిల్లా కేంద్రాల్లో పెద్ద ఎత్తున జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం ఎదురుగా ధర్నా చేయడం జరుగుతుందని ప్రభుత్వాన్ని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యూటీఎఫ్ గౌరవాధ్యక్షులు కే. భూతన్న, జిల్లా కార్యదర్శి డి. నరసింహప్ప, వి.ఎన్. మాలింగప్ప, వై జోగప్ప, టీ మూడ్లగిరియప్ప, ఈ. నరసింహమూర్తి, సి.పి. రవీంద్ర, హెచ్ సుదర్శన్, సూర్య ప్రకాష్, కదురన్న, నాగరాజా చారి, శివా నాయక్, రిజ్వానుల్లా, హనుమంతరాయ్, రంగయ్య, ఉగ్ర నరసింహ, అశోక్, లక్ష్మీనారాయణ, జి .ఆర్. రంగనాథ్, దేవరాజ్, మహంతేష్ , నరసింహ రాజు, నంజప్ప ,ఎన్.రామంజప్ప, నాగేష్ ,నవీన్, వెంకట రామానాయక్, సురేష్, రవికుమార్, వెంకటేష్ పాల్గొన్నారు.

## ఏసీబీ ఇన్ ఫార్మర్ పేరుతో వ్యవసాయ శాఖ
# ఏడిఏకు బెదిరింపు ఫోన్ కాల్స్
### - ఫోన్ కాల్స్ చేసిన యువకుడి పై టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన ఏడిఏ

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** ఏసిబి ఇన్ ఫార్మర్ పేరుతో వ్యవసాయ శాఖ అనంతపురం డివిజన్ ఏడిఏ జిఎం అల్తాఫ్ అలీ ఖాన్ కు గత మూడు రోజులుగా బెదిరింపు ఫోన్ కాల్స్ చేస్తూ.. విధులకు ఆటంకం కలిగిస్తూ.. అడిగినంత డబ్బు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న.. గార్లదిన్నె మండలం కోటంక గ్రామానికి చెందిన సురేష్ అనే యువకుడు పై అనంతపురం ఏడిఏ జిఎం అల్తాఫ్ అలీఖాన్ బుధవారం నగరంలోని టూ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. గార్లదిన్నె మండలం కోటంక గ్రామంకు చెందిన సురేష్ 2021 లో సంవత్సరం లో ఓ పురుగు మందుల ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తూ...రైతుల పొలాలకు వెళ్తూ డబ్బు లు వసూలు చేసుకుని..ఆ డబ్బులు డీలర్లకు చెల్లించకుండా.. వచ్చిన డబ్బుతో మద్యం తాగుతూ జల్సాలకు.. బెదిరింపులకు పాల్పడుతుండడంతో, ఉద్యోగం కోల్పోయాడని , గార్లదిన్నె పోలీస్ స్టేషన్లో కేసు కూడా నమోదయింది. అయినప్పటికీ సురేష్ మరలా గత శనివారం తన ఫోన్ నుంచి అనంతపురం ఏడిఏకు వాట్స్ ఆప్ కాల్ చేసి తను ఏసిబి ఇన్ఫార్మర్ అని, వాట్స్ ఆప్ కు ఏసీబీ అధికారి హమీద్ ఖాన్ ఫోటో ను డీపి గా పెట్టుకొని, అనంతపురం ఎన్ ఆర్ ఫర్టిలైజర్స్ దుకాణంలో పట్టుకొన్న మూడు ఆటోలకు డబ్బు లు తీసుకుని వదిలేశావని, ఏడి ఏను ప్రశ్నిస్తూ, నాకు అధిక మొత్తంలో డబ్బు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. ఏడిఏ స్పందిస్తూ ఈ ఆటోలకు సంబంధించి కేసు అనంతపురం కోర్టు లో నడుస్తుందని ఏడిఏ చెప్పిన వినకుండా .. డబ్బు ఇవ్వకపోతే ఏసీబీ అధికారికి చెప్తానని బెదిరింపులకు .. పాల్పడుతూ విధులకు ఆటంకం కలిగిస్తుండడంతో... ఏడిఏ జిఎం అల్తాఫ్ అలీ ఖాన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

## కోటి సంతకాల ప్రజా ఉద్యమం కార్యక్రమం
## ర్యాలీ లో పాల్గొన్న ఎంఎస్ఎస్ సాధిక్



**అనంతపురం, మేజర్ న్యూస్, డిసెంబర్ 10:** నగరం లో వైఎస్ఆర్ సీపీ ఆధ్వర్యం లో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం కార్యక్రమం లో వైఎస్ఆర్సీపీ పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాధిక్ పాల్గొన్నారు. రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, అనంతపురం జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యం లో ఉద్యమ కోటి సంతకాల సేకరణ ప్రతులను భారీ ర్యాలీ తో జిల్లా పార్టీ కార్యాలయానికి చేర్చారు. రానున్న కాలంలో ఈ కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ ర్యాలీలో వైఎస్ఆర్సిపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ ఎంఎస్ఎస్ సాదిక్ వలి, రుద్రంపేట వైఎస్ఆర్సిపి నాయకులు అవేట రామ్మూర్తి, వెంకటేష్, పరందామా, నారాయణరెడ్డి, ఎంఎస్ఎస్ షాషావలి తదితరులు పాల్గొన్నారు

## డిప్యూటీ సీఎం నిర్వహించిన మాటా మంతి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న మండల అధికారులు



**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర డిప్యూటీ సీఎం, పంచాయతీరాజ్ మంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కి సంబంధించిన వీడియో " మాట మంతి" కార్యక్రమానికి ఎంపీడీవో దాసా నాయక్, డిప్యూటీ ఎంపీడీవో హనుమేష్, పరిపాలన అధికారి బలరాం రావు, పంచాయత్ రాజ్ కార్యదర్శులు వేణుగోపాల్ రెడ్డి, రాజు, నాగరాజు, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.